RNI No. APTEL/2008/23088

# తెలంగాణ పత్రిక

TELANGANA PATRIKA TELUGU DAILY

తెలుగు దిన పత్రిక

నిజం మా విజన్

Epaper.Telanganapatrika.in

తెలంగాణ తల్లి

తెలంగాణ పత్రిక

TELANGANA PATRIKA TELUGU DAILY

నిజం మా విజన్

18వ వసంతంలోకి

ఎడిటర్ : బూర్ల వెంకన్న కరీంనగర్ సంపుటి :17 సంచిక :305 సోమవారం, మార్చి 02, 2026, పేజీలు -20 వెల :5/-

## గల్ఫ్ దేశాల్లోని తెలుగు వారికి సీఎం రేవంత్ రెడ్డి కీలక సూచన



**తెలంగాణ పత్రిక ప్రతినిధి :** ఇరాన్‌తో పాటు గల్ఫ్ ప్రాంతాల్లో మారుతున్న పరిస్థితుల దృష్ట్యా అక్కడ నివసిస్తున్న తెలుగు ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచించారు. విదేశాల్లో ఉన్న తెలుగు వారి క్షేమ సమాచారాన్ని ఎప్పటికప్పుడు తెలుసు కోవాలని, అవసరమైతే వారికి తగిన సహాయ సహకారాలు అందించాలని అధికారులను ఆదేశించారు. గల్ఫ్ ప్రాంతంలోని తెలుగు అసోసియేషన్లతో నిరంతరం సంప్రదింపులు జరపాలని అధికారులకు సూచించారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ 'ఇరాన్‌తో పాటు గల్ఫ్ ప్రాంతాల్లో యుద్ధం కొనసాగుతున్న నేపథ్యంలో ఆయా దేశాల్లో ఉన్న తెలుగు వారు.. భారత రాయబార కార్యాలయాలు జారీ చేసే సూచనలు, హెచ్చరికలను ఎప్పటికప్పుడు పాటించాలి. అత్య వసర పరిస్థితులు ఎదురైతే తెలుగు ప్రజలను సురక్షితంగా రప్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఎప్పటికప్పుడు కేంద్ర ప్రభుత్వంతో సమన్వయం చేసుకుంటుంది.

## ఖమేనీ హత్య హేయమైన చర్య ప్రియాంక గాంధీ

### ఇరాన్ సుప్రీం లీడర్ ఖమేనీ హత్యను తీవ్రంగా ఖండించిన ప్రియాంక గాంధీ



**తెలంగాణ పత్రిక ప్రతినిధి :** వయనాడ్ కాంగ్రెస్ ఎంపీ ప్రియాంక గాంధీ ఇరాన్ సుప్రీం లీడర్ అయతుల్లా అలీ ఖమేనీ హత్యను తీవ్రంగా ఖండించారు. అమెరికా, ఇజ్రాయెల్ సంయుక్త దాడుల్లో ఖమేనీ మరణించడం, అనంతరం పశ్చిమ ఆసియాలో నెలకొన్న ఉద్రిక్త పరిస్థితుల పై ఆమె ఆదివారం ఎక్స్ వేదికగా స్పందించారు. ప్రపంచానికి ఇప్పుడు కావాల్సింది యుద్ధం కాదని, శాంతి అని ఆమె స్పష్టం చేశారు. "కన్నుకు కన్ను సిద్ధాంతం ప్రపంచాన్ని గుడ్డిది చేస్తుంది" అన్న మహాత్మా గాంధీ మాటలను ప్రియాంక ఈ సందర్భంగా గుర్తు చేశారు. ప్రజాస్వామ్య దేశాలకు నాయకత్వం వహిస్తున్నామని చెప్పుకునేవారు, - మిగతా2లో

## ట్రంప్‌ను చంపేందుకు ఇరాన్ కుట్ర అమెరికా సంచలన ఆరోపణ

### ఇరాన్ సుప్రీం లీడర్ ఖమేనీ మృతితో తీవ్ర ఉద్రిక్తతలు



**తెలంగాణ పత్రిక ప్రతినిధి :** ఇరాన్ అత్యున్నత నాయకుడు అయతొల్లా అలీ ఖమేనీ మరణంతో పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు భగ్గుమన్నాయి. ఈ పరిణామం పై అమెరికా, ఇరాన్ పరస్పరం తీవ్ర ఆరోపణలు చేసుకుంటున్నాయి. తమ - మిగతా2లో

## తెలంగాణలో రాహుల్ గాంధీ పర్యటన పూర్తి షెడ్యూల్ ఇదే

**తెలంగాణ పత్రిక ప్రతినిధి :**



తెలంగాణ కాంగ్రెస్‌లో నూతనోత్సాహం నింపేందుకు ఏఐసీసీ అగ్రనేత, లోక్‌సభలో ప్రతిపక్షనేత రాహుల్ గాంధీ రాష్ట్రానికి రానున్నారు. వికారాబాద్‌లో జరిగే డీసీసీ అధ్యక్షుల శిక్షణ తరగతులకు ఆయన ముఖ్య అతిథిగా హాజరవుతారు. ఉదయం 9:20 గంటలకు ఢిల్లీ నుంచి ప్రత్యేక విమానంలో శంషాబాద్ ఎయిర్‌పోర్ట్‌కి చేరుకుంటారు. ఉదయం 10:20 గంటలకు శంషాబాద్ నుంచి హెలికాప్టర్ ద్వారా వికారాబాద్‌కు - మిగతా2లో

## ఆ 5 గ్రామాలను తెలంగాణకు ఇచ్చేయండి: చంద్రబాబుకు సీపీఐ నారాయణ విజ్ఞప్తి

### ఈ ప్రతిపాదనకు చంద్రబాబు మానవత్వంతో అంగీకరించాలి

**తెలంగాణ పత్రిక ప్రతినిధి :**



భద్రాచలం సమీపంలో ఆంధ్రప్రదేశ్‌లో విలీనమైన ఐదు గ్రామ పంచాయతీలను తిరిగి తెలంగాణకు అప్పగించాలనే ప్రతిపాదనకు సీపీఐ జాతీయ కంట్రోల్ కమిషన్ ఛైర్మన్ కె. నారాయణ మద్దతు తెలిపారు. ఈ విషయంపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మానవతా దృక్పథంతో ఆలోచించి, సానుకూలంగా స్పందించాలని ఆయన కోరారు. తూర్పు గోదావరి - మిగతా2లో

## కొత్త పెళ్లికూతురు రష్మికకు స్పెషల్ గిఫ్ట్ ఇచ్చిన సీఎం రేవంత్ రెడ్డి అర్ధాంగి

### ఆ గిఫ్ట్‌ను స్పెషల్ అకేషన్‌లోనే ధరిస్తానని రష్మిక ప్రామిస్



**తెలంగాణ పత్రిక ప్రతినిధి :** కొత్త పెళ్లికూతురు రష్మిక మందన్న తాజాగా తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఇటీవల టాలీవుడ్ హీరో విజయ్ దేవరకొండతో ఏడడుగులు వేసిన రష్మిక, సీఎం రేవంత్ రెడ్డి నివాసానికి వెళ్లారు. అక్కడ సీఎం కుటుంబ సభ్యులతో ఆమె కాసేపు ఆప్యాయంగా గడిపారు. తమ వివాహ రిసెప్షన్‌కు రావాల్సిందిగా ఆహ్వానించారు. ఈ విషయాన్ని రష్మిక స్వయంగా సోషల్ మీడియా వేదికగా వెల్లడిస్తూ తన ఆనందాన్ని పంచుకున్నారు. సీఎం రేవంత్ రెడ్డితో పాటు - మిగతా2లో



## రాజకీయాల్లో భాష మారాలి వెంకయ్య నాయుడు కీలక వ్యాఖ్యలు

**తెలంగాణ పత్రిక ప్రతినిధి :** దేశవ్యాప్తంగా అటల్ బిహారీ వాజ్‌పేయి శతజయంతి ఉత్సవాలు జరగటం సంతోషకరమని భారత మాజీ ఉప రాష్ట్ర పతి వెంకయ్య నాయుడు వ్యాఖ్యానించారు. 'అటల్‌జీకి అక్షర నిరాజనం' కవితా సంకలనం పుస్తకం ఆవిష్కరించడం సంతోషంగా ఉందని పేర్కొన్నారు. తనకు పితృసమానులైన వాజ్‌పేయికి నివాళులర్పించడం తన బాధ్యత అని తెలిపారు. ఖమ్మం జిల్లాలో వెంకయ్య నాయుడు పర్యటించి, పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు. వాజ్‌పేయి - మిగతా2లో

## చేయి కలిపిన ఎయిర్ టెల్, గూగుల్ ఎందుకంటే


### గూగుల్‌తో జతకట్టిన టెలికాం దిగ్గజం ఎయిర్‌టెల్




**తెలంగాణ పత్రిక ప్రతినిధి :** ఁదేశీయ టెలికాం దిగ్గజం ఎయిర్‌టెల్, టెక్ దిగ్గజం గూగుల్ తాజాగా కీలక ఒప్పందా న్ని ప్రకటించాయి. దేశంలోని కోట్ల మంది మొబైల్ వినియోగదారులకు మరింత సురక్షితమైన,ఆకర్షణీయమైన మెసేజింగ్ అనుభవాన్ని అందించేందుకు ఈ రెండు సంస్థలు చేతులు కలిపాయి. ఎయిర్‌టెల్ నెట్‌వర్క్ ఇంటెలిజెన్స్‌ను, - మిగతా2లో

## బాలికలకు వరం హెచ్‌పీవీ వ్యాక్సిన్

### జిల్లాలో 14, 15 సంవత్సరాల బాలికలకు వ్యాక్సినేషన్




**తెలంగాణ పత్రిక ప్రతినిధి :** గర్భాశయ ముఖద్వార క్యాన్సర్‌తోపాటు మరికొన్ని రకాల క్యాన్సర్‌లను నివారించేందుకు తయారు చేసిన హెచ్‌పీవీ వ్యాక్సిన్ అందుబాటులోకి వచ్చింది. ఆడపిల్లలకు వరంగా భావించే ఈ వ్యాక్సిన్ ఇచ్చే కార్యక్రమాన్ని దేశ ప్రధాని నరేంద్రమోదీ రాజస్థాన్‌లోని ఆజ్మీర్‌లో శనివారం ప్రారంభించారు. - మిగతా2లో

## రాష్ట్ర రాజకీయాల్లో టైగర్ జోన్.. నల్గొండ జిల్లా ఎమ్మెల్యే కోమటిరెడ్డి



**తెలంగాణ పత్రిక ప్రతినిధి :** దేశంలో ఏ రాష్ట్రం చేపట్టని విధంగా తెలంగాణలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఇంటిగ్రేటెడ్ స్కూళ్ల పథకాన్ని తీసుకొచ్చిందని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి తెలిపారు. ఈ స్కూళ్లు పూర్తయితే.. దేశంలోని ప్రతి రాష్ట్రం తెలంగాణ వైపు చూస్తోందని విశ్వాసం వ్యక్తం చేశారు. ఆదివారం నల్గొండలో ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి - మిగతా2లో



## పోలీస్ కమిషనర్ పై ఎమ్మెల్యే సంచలన ఆరోపణలు

**తెలంగాణ పత్రిక ప్రతినిధి :** కరీంనగర్ పోలీస్ కమిషనర్ (సీపీ) గౌస్ ఆలంపై బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి సంచలన ఆరోపణలు చేశారు. ఆదివారం హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి విలేకర్లతో మాట్లాడుతూ.. సీపీ గౌస్ ఆలం అధికార దుర్వినియోగానికి పాల్పడుతున్నారని ఆరోపించారు. ప్రభుత్వ వాహనాన్ని ప్రైవేట్ వ్యక్తుల - మిగతా2లో

## ఖమేనీ హత్య హేయమైన చర్య: ప్రియాంక గాంధీ

-మొదటిపేజీ తరువాయి

ఒక సార్వభౌమ దేశాధినేతను ఇలా లక్ష్యంగా చేసుకుని హత్య చేయడం, వేలాది మంది అమాయకుల ప్రాణాలు తీయడం అత్యంత హేయమైన చర్య అని ఆమె మండిపడ్డారు. దీనికి వారు ఏ కారణం చెప్పినా సమర్థనీయం కాదన్నారు. అనేక దేశాలు ఇప్పుడు ఈ ఘర్షణలోకి లాగబడటం విషాదకరమని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. ఇదే సమయంలో ప్రధాని నరేంద్ర మోదీపై కూడా ఆమె పరోక్ష విమర్శలు చేశారు. ఇజ్రాయెల్ ప్రధాని, అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ముందు సాగిలపడిన మన ప్రధాని మోదీ, కనీసం ఇప్పుడైనా యుద్ధ ప్రభావిత దేశాల్లో చిక్కుకున్న భారతీయులను సురక్షితంగా వెనక్కి తీసుకురావడానికి కృషి చేస్తారని ఆశిస్తున్నట్లు ప్రియాంక పేర్కొన్నారు. మరోవైపు, ఖమేనీ హత్య తర్వాత పశ్చిమ ఆసియాలో యుద్ధ మేఘాలు కమ్ముకున్నాయి. ఇరాన్ ప్రతీకార దాడులతో బహ్రెయిన్, కువైట్, దుబాయ్, దోహా, రియాద్ నగరాల్లో పేలుళ్లు వినిపించాయి. యూఏఈ తన గగనతలాన్ని మూసివేయడంతో, అనేక మంది భారతీయులు విమానాశ్రయాల్లో చిక్కుకుపోయారు. వారిని సురక్షితంగా స్వదేశానికి రప్పించాలని భారత్ అడ్వైజరీలు జారీ చేసింది.

## ట్రంప్‌ను చంపేందుకు ఇరాన్ కుట్ర.. అమెరికా సంచలన ఆరోపణ

-మొదటిపేజీ తరువాయి

తమ నాయకుడి మరణానికి ప్రతీకారం తీర్చుకుంటామని ఇరాన్ శపథం చేయగా, ఇరాన్ దుశ్చర్యల వల్లే ఈ పరిస్థితి తలెత్తిందని అమెరికా వాదిస్తోంది. శనివారం ఐక్యరాజ్యసమితి భద్రతా మండలి అత్యవసర సమావేశంలో అమెరికా రాయబారి మైక్ వాల్ట్జ్ ఇరాన్‌పై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌ను హత్య చేసేందుకు ఇరాన్ గతంలోనే కుట్ర చేసిందని సంచలన ఆరోపణ చేశారు. "గత 47 ఏళ్లుగా ఇరాన్ ప్రపంచవ్యాప్తంగా రక్తపాతానికి కారణమవుతోంది. తన అనుచర వర్గాల ద్వారా మా స్థావరాలపై దాడులు చేస్తోంది. అందుకే అంతర్జాతీయ చట్టాలకు లోబడే ఇజ్రాయెల్‌తో కలిసి ఈ సైనిక చర్య చేపట్టాం" అని ఆయన స్పష్టం చేశారు. ఖమేనీ మరణంతో ఇరాన్ ప్రజలు సంబరాలు చేసుకుంటున్నారని వ్యాఖ్యానించారు. మరోవైపు, తమ సుప్రీం లీడర్ మరణాన్ని ఇరాన్ ప్రభుత్వం అధికారికంగా ధ్రువీకరించింది. ఇది అమెరికా చేసిన 'పెద్ద నేరం' అని, దీనికి తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించింది. ఖమేనీ మృతికి సంతాప సూచికగా దేశవ్యాప్తంగా 40 రోజుల సంతాప దినాలు ప్రకటించింది. ఇరాన్‌తో శాంతి చర్చలకు చేసిన ప్రయత్నాలు విఫలమవడం వల్లే ఈ సైనిక చర్య అనివార్యమైందని మైక్ వాల్ట్జ్ సమర్థించుకున్నారు. ఈ నేపథ్యంలో ఐక్యరాజ్యసమితి సెక్రటరీ జనరల్ ఆంటోనియో గుటెర్రస్ స్పందిస్తూ ఇరు దేశాలు సంయమనం పాటించాలని, శాంతిని కాపాడాలని విజ్ఞప్తి చేశారు.

## ఆ 5 గ్రామాలను తెలంగాణకు ఇచ్చేయండి: చంద్రబాబుకు సీపీఐ నారాయణ విజ్ఞప్తి

-మొదటిపేజీ తరువాయి

తూర్పుగోదావరి జిల్లా రాజమహేంద్రవరంలోని పార్టీ కార్యాలయంలో నారాయణ విలేకరులతో మాట్లాడారు. ఇటీవల తెలంగాణ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సీఎం చంద్రబాబును కలిసి ఐదు గ్రామాలను తెలంగాణకు ఇవ్వాలని కోరారని, ఈ ప్రతిపాదన సమంజసంగా ఉందని నారాయణ అన్నారు. "భద్రాద్రి చుట్టుపక్కల ఉన్న ఐదు గ్రామ పంచాయతీలను తెలంగాణకు ఇవ్వడం ద్వారా మంచి పని చేసినట్టు అవుతుంది. ఈ ప్రతిపాదన న్యాయంగా ఉందని భావిస్తున్నాం" అని ఆయన పేర్కొన్నారు. భద్రాచలం దేవాలయం చాలా పెద్దదని, కానీ ఆలయంలోని చెత్తను పడేయడానికి కూడా స్థలం లేని దుస్థితి ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. స్వామివారి విహార యాత్రకు కూడా వీలు లేకుండా పోయిందని అన్నారు. రాష్ట్ర విభజన సమయంలో పోలవరం ప్రాజెక్టు నిర్మాణం కోసం తెలంగాణలోని ఏడు మండలాలను ఆంధ్రప్రదేశ్‌లో కలిపిన విషయాన్ని ఆయన గుర్తుచేశారు. ఇప్పుడు ఈ ఐదు గ్రామాల విషయంలో పట్టుదలకు పోకుండా, సమస్యను సామరస్యంగా పరిష్కరించుకోవాలని నారాయణ సూచించారు.

## కొత్త పెళ్లికూతురు రష్మికకు స్పెషల్ గిఫ్ట్ ఇచ్చిన సీఎం రేవంత్ రెడ్డి అర్ధాంగి

-మొదటిపేజీ తరువాయి

సీఎం రేవంత్ రెడ్డితో పాటు ఆయన అర్ధాంగి గీత, ఆయన కుమార్తె నైమిషలను కలవడం చాలా సంతోషంగా ఉందని రష్మిక పేర్కొన్నారు. వారితో గడిపిన సమయం, జరిపిన సంభాషణలు చాలా మధురంగా సాగాయని తెలిపారు. ఈ కలయికలో సీఎం అర్ధాంగి గీత, రష్మికకు ఒక ప్రత్యేక బహుమతిని అందజేశారు. ఆ గిఫ్ట్ పట్ల మురిసిపోయిన రష్మిక, ఆమెకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. "గీత గారు ఇచ్చిన బహుమతి చాలా అందంగా ఉంది. దీన్ని నేను కచ్చితంగా ఏదైనా అత్యంత ప్రత్యేకమైన సందర్భంలో ధరిస్తాను" అని రష్మిక పేర్కొన్నారు. రేవంత్ రెడ్డి కుటుంబంతో రష్మిక దిగిన ఫొటోలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. విజయ్ దేవరకొండను పెళ్లాడిన తర్వాత రష్మిక సీఎం కుటుంబాన్ని కలవడం ప్రాధాన్యత సంతరించుకుంది.

## రాష్ట్ర రాజకీయాల్లో టైగర్ జోన్.. నల్గొండ జిల్లా: ఎమ్మెల్యే కోమటిరెడ్డి

-మొదటిపేజీ తరువాయి

దేశంలో ఏ రాష్ట్రం చేపట్టని విధంగా తెలంగాణలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఇంటిగ్రేటెడ్ స్కూళ్ల పథకాన్ని తీసుకొచ్చిందని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి తెలిపారు. ఈ స్కూళ్లు పూర్తయితే.. దేశంలోని ప్రతి రాష్ట్రం తెలంగాణ వైపు చూస్తోందని విశ్వాసం వ్యక్తం చేశారు. ఆదివారం నల్గొండలో ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి విలేకర్లతో మాట్లాడుతూ.. గత ప్రభుత్వం ప్రాజెక్టుల పేరుతో రూ. లక్షల కోట్లు అప్పులు చేసిందని విమర్శించారు. అవి సీమాంధ్ర కాంట్రాక్టర్లకు లాభమయ్యాయని మండి పడ్డారు. హైదరాబాద్ మహానగరానికి కూతవేటు దూరంలో ఉన్న మునుగోడు నియోజకవర్గంలో అభివృద్ధి లేదని ఆవేదన వ్యక్తం చేశారు. నల్గొండ జిల్లాలో అత్యంత వెనుకబడిన ప్రాంతం మునుగోడు నియోజకవర్గమని గుర్తు చేశారు. ఈ నియోజకవర్గానికి ఎంతో చేయాల్సి ఉందన్నారు. మొట్టమొదటి అడుగు ఈ ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణమేనని తెలిపారు. నల్గొండ జిల్లా అంటే రాష్ట్ర రాజకీయాల్లో టైగర్ జోన్ అని అభివర్ణించారు. నల్లగొండ జిల్లా రాష్ట్ర రాజకీయాలను శాసించే జిల్లాతోపాటు పోరాటాల ఖిల్లా అని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి స్పష్టం చేశారు.

# తెలంగాణలో రాహుల్ గాంధీ పర్యటన.. పూర్తి షెడ్యూల్ ఇదే..

-మొదటిపేజీ తరువాయి

ఉదయం 10:30 గంటలకు వికారాబాద్ చేరుకుని, అక్కడి హరిత హోటల్‌లో జరిగే శిక్షణ తరగతులకు హాజరవుతారు. ఉదయం 10:30 నుంచి సాయంత్రం 4:30 వరకు రోజంతా డీసీసీ అధ్యక్షులు, పార్టీ కీలక నేతలతో సమావేశమై దిశానిర్దేశం చేస్తారు. సాయంత్రం 5:00 గంటలకు తిరిగి శంషాబాద్ చేరుకుని, అక్కడి నుంచి ఢిల్లీకి ప్రయాణమవుతారు. రాహుల్ గాంధీ పర్యటనలో కేవలం శిక్షణ తరగతులకే పరిమితం కాకుండా, రాష్ట్ర రాజకీయాల్లో అత్యంత ప్రాధాన్యత కలిగిన కొన్ని అంశాలపై కూడా దృష్టి సారించనున్నారు. తెలంగాణ నుంచి ఖాళీ అవుతున్న రాజ్యసభ స్థానాలకు సంబంధించి అభ్యర్థుల ఎంపికపై రాహుల్ గాంధీ ఓ నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది. సామాజిక సమీకరణాలు, పార్టీ విధేయత ప్రాతిపదికన పేర్లను ఖరారు చేసే ఛాన్స్ ఉంది. రాహుల్ గాంధీ పర్యటనలో మరో ఆసక్తికర అంశం ఏమిటంటే.. మావోయిస్ట్ మాజీ అగ్రనేతలను కలవనున్నారు. ప్రజా సమస్యలు, క్షేత్రస్థాయి పరిస్థితులపై వారితో చర్చించే అవకాశం ఉందని తెలుస్తోంది.

**వికారాబాద్‌లో భారీ ఏర్పాట్లు..**

రాహుల్ గాంధీ పర్యటన దృష్ట్యా వికారాబాద్ హరిత హోటల్ పరిసరాల్లో పోలీసులు భారీ భద్రతను ఏర్పాటు చేశారు. పార్టీ నేతలు ఆయనకు ఘనస్వాగతం పలికేందుకు సిద్ధమయ్యారు. డీసీసీ అధ్యక్షులకు పార్టీ బలోపేతం, భవిష్యత్ కార్యాచరణపై రాహుల్ గాంధీ పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా అవగాహన కల్పిస్తారని సమాచారం. రాహుల్ గాంధీ పర్యటనతో తెలంగాణ కాంగ్రెస్ కేడర్‌లో కొత్త ఉత్సాహం రానుంది. ముఖ్యంగా రాజ్యసభ అభ్యర్థుల ఎంపికపై నెలకొన్న ఉత్కంఠకు రేపటితో తెరపడనుంది.

# రాజకీయాల్లో భాష మారాలి.. వెంకయ్య నాయుడు కీలక వ్యాఖ్యలు

-మొదటిపేజీ తరువాయి

వాజ్‌పేయి నాయకత్వంలో అఖిల భారత జనతా పార్టీకి అధ్యక్షుడిగా పని చేసే మహాభాగ్యం తనకు దక్కిందని చెప్పుకొచ్చారు. ప్రజా హృదయ సామ్రాట్‌గా అటల్‌జీని పిలుచుకుంటారని వివరించారు. వాజ్‌పేయి ఎందరో నాయకులను తయారు చేశారని వెంకయ్య నాయుడు వ్యాఖ్యానించారు. నేటి యువత ఆయన జీవితాన్ని అధ్యయనం చేయాలని సూచించారు. యువత వాజ్‌పేయి లాంటి నాయకులుగా ఎదగాలని దిశానిర్దేశం చేశారు. వ్యక్తిగత విమర్శలు చేయడం, అభ్యంతరకరంగా మాట్లాడటం నేడు గొప్పతనంగా భావిస్తున్నారని.. అలా మాట్లాడటం గొప్పతనం కాదనే విషయాన్ని యువత తెలుసుకోవాలని మార్గనిర్దేశం చేశారు. తాను పదవి విరమణ చేశానే కానీ పెదవి విరమణ చేయలేదని ఒక మిత్రుడికి చెప్పానని తెలిపారు. పత్రికల్లో, టీవీల్లో తాను పెద్దగా కనిపించడం లేదని ఆ మిత్రుడు అమెరికాలో అడిగారని ప్రస్తావించారు. పత్రికల్లో, టీవీల్లో అనుచితంగా మాట్లాడే వాళ్లని చూపిస్తున్నారని.. వ్యక్తిగత విమర్శలు చేసే వాళ్లని చూపిస్తున్నారని.. ఆ విధంగా మాట్లాడటం తనకు రాదని.. అలాంటి విమర్శలు తనకు చేతకాదని ఆ మిత్రుడికి చెప్పానని గుర్తుచేశారు. వాజ్‌పేయి వంటి మహానేత జీవితాలు ఆదర్శంగా తీసుకొని నేటి యువత ఆదర్శవంతమైన రాజకీయ నాయకులుగా ఎదగాలని దిశానిర్దేశం చేశారు.

**యువత రాజకీయాల్లోకి రాలేకపోతున్నారు..**

నేటి రాజకీయ నాయకుల ప్రవర్తన, వాళ్ల మాటలు చూసి యువత రాజకీయాల్లోకి రావాలంటేనే ఆలోచిస్తున్నారని, ఉత్సాహంగా ముందుకు రాలేకపోతున్నారని వెంకయ్య నాయుడు వ్యాఖ్యానించారు. విలువలతో కూడిన రాజకీయం ప్రమాణాలు సిద్ధాంతాలతో కూడిన రాజకీయం మళ్లీ రావాలని ఆకాంక్షించారు. నేడు సిద్ధాంతాలు లేవని.. అంతా రాద్ధాంతమేనని తెలిపారు. పదవుల కోసం పార్టీలు మారే రాజకీయాలు మంచిది కాదని హితవు పలికారు. పదవుల కోసం ఏ ఎండకు ఆ గొడుగు పట్టినట్లుగా నేతలు పార్టీలు మారుతున్నారని విమర్శించారు. ఇది సరైన పద్ధతి కాదని సూచించారు. ఒకప్పుడు కశ్మీర్‌కి వెళ్లాలంటే అక్కడి ప్రభుత్వం అనుమతి తీసుకుని వెళ్లాలని, శ్యాం ప్రసాద్ ముఖర్జీ అందుకు ఒప్పుకోలేదని ప్రస్తావించారు. తన దేశంలోకి వెళ్లటానికి తనకు అనుమతి ఎందుకంటూ ఆయన కశ్మీర్‌లో ప్రవేశించారని గుర్తుచేశారు. అక్కడ శ్యాంప్రసాద్ ముఖర్జీని అరెస్ట్ చేశారని పేర్కొన్నారు. అలాంటి రాజకీయ నేతలు మనందరికీ ఆదర్శం కావాలని సూచించారు. ఈ దేశం కోసం ప్రాణాలు ఫణంగా పెట్టి పోరాడిన ఎందరో మహనీయులు యువతకు ఆదర్శం కావాలని వెంకయ్య నాయుడు దిశానిర్దేశం చేశారు.

# చేయి కలిపిన ఎయిర్ టెల్, గూగుల్ ఎందుకంటే...

-మొదటిపేజీ తరువాయి

ఎయిర్‌టెల్ నెట్‌వర్క్ ఇంటెలిజెన్స్‌ను, గూగుల్ రిచ్ కమ్యూనికేషన్ సర్వీసెస్ (ఆర్సీఎస్) ప్లాట్‌ఫామ్‌తో అనుసంధానించడం ద్వారా డిజిటల్ మోసాలకు చెక్ పెట్టనున్నారు. ఈ భాగస్వామ్యం ద్వారా ఆండ్రాయిడ్ యూజర్లు 'గూగుల్ మెసేజెస్' యాప్ ద్వారానే మెరుగైన ఆర్సీఎస్ సేవలను పొందే వీలుంది. ఇందులో హై-క్వాలిటీ ఫొటోలు, వీడియోలను షేర్ చేసుకోవడంతో పాటు, మెసేజ్ రియాక్షన్స్ వంటి అధునాతన ఫీచర్లు లభిస్తాయి. అయితే వినోదంతో పాటు భద్రతకే ఈ ఒప్పందంలో పెద్దపీట వేశారు. స్పామ్ మెసేజ్‌లు, సైబర్ మోసాలను అరికట్టడానికి బలమైన రక్షణ వ్యవస్థను ఏర్పాటు చేస్తున్నారు. ఎయిర్‌టెల్, గూగుల్ సంయుక్తంగా ఏఐ (ఏఐ) ఆధారిత స్పామ్ ఫిల్టర్లను ఉపయోగిస్తాయి. ఇవి హానికరమైన లింక్‌లను, అనుమానిత మెసేజ్‌లను ఆటోమేటిక్‌గా గుర్తిస్తాయి. అలాగే వ్యాపార సంస్థల నుంచి వచ్చే మెసేజ్‌ల విశ్వసనీయతను టెలికాం ఐడెంటిటీ ద్వారా ధ్రువీకరిస్తారు. వినియోగదారులు ఎంచుకున్న 'డూ నాట్ డిస్టర్బ్' (డీఎన్డీ) నిబంధనలను కచ్చితంగా అమలు చేస్తూ, అనవసరమైన స్పామ్ మెసేజ్‌లను నిరోధిస్తారు. ఈ సందర్భంగా భారతీ ఎయిర్‌టెల్ ఎగ్జిక్యూటివ్ వైస్ ఛైర్మన్ గోపాల్ విఠల్ మాట్లాడుతూ.. తమకు కస్టమర్ల భద్రతే అత్యంత ముఖ్యమని తెలిపారు. స్పామ్, ఆర్థిక మోసాల నుంచి వినియోగదారులను రక్షించేందుకు డేటా, ఇంటెలిజెంట్ నెట్‌వర్క్‌లను సమర్థంగా వాడుతున్నామన్నారు. ఇతర కమ్యూనికేషన్ యాప్స్ కూడా ఈ దిశగా కలిసి రావాలని ఆయన పిలుపునిచ్చారు. భారతీయ యూజర్లు ఇకపై మరింత నమ్మకంతో డిజిటల్ సేవలను వాడుకోవచ్చని గూగుల్ ఆండ్రాయిడ్ ఎకోసిస్టమ్ ప్రెసిడెంట్ సమీర్ సమత్ పేర్కొన్నారు. టెలికాం స్థాయి భద్రతా ప్రమాణాలను ఆధునిక మెసేజింగ్ సేవలకు విస్తరించడమే తమ లక్ష్యమని ఇరు సంస్థలు స్పష్టం చేశాయి.

# బాలికలకు వరం.. హెచ్‌పీవీ వ్యాక్సిన్

-మొదటిపేజీ తరువాయి

దేశవ్యాప్తంగా ఉన్న 14, 15 సంవత్సరాల బాలికలకు ఈ వ్యాక్సిన్‌ను అందించి వారు భవిష్యత్తులో క్యాన్సర్ బారిన పడకుండా చూడాలని కేంద్ర ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని అమలు చేస్తున్నది. జిల్లావ్యాప్తంగా 14, 15 సంవత్సరాల వయస్సు ఉన్న బాలికలు 9,935 మంది ఉన్నారని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ గుర్తించింది. వీరందరికి త్వరలోనే వైద్యుల పర్యవేక్షణలో హెచ్‌పీవి (హ్యూమన్ పాపిలోమా వైరస్) వ్యాక్సినేషన్ చేసే కార్యక్రమానికి శ్రీకారం చుట్టనున్నారు. 6 వేల నుంచి 12 వేల రూపాయల వరకు ధర ఉన్న ఈ వ్యాక్సిన్‌ను ప్రభుత్వం పూర్తి ఉచితంగా ఇస్తున్నది.

**మూడు డోసులు**

వైద్యుల పర్యవేక్షణలో మూడు డోసుల వ్యాక్సిన్‌ను ఇచ్చేందుకు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాచరణ సిద్ధం చేస్తున్నది. మొదటి డోసు వ్యాక్సిన్ తీసుకున్న తర్వాత నెలరోజులకు రెండో డోసు, ఆ తర్వాత ఆరు నెలలకు మూడోది బూస్టర్ డోసును ఇస్తారు. గర్భాశయ క్యాన్సర్ నివారణకు హెచ్‌పీవీ వ్యాక్సినేషన్‌ను ప్రపంచ ఆరోగ్య సంస్థ సిఫారసు చేసింది. ప్రపంచవ్యాప్తంగా గర్భాశయ క్యాన్సర్ల నివారణకు ఈ వ్యాక్సిన్‌ను ఉపయోగిస్తున్నారు. ప్రపంచంలో భారత్ క్యాన్సర్ బాధితుల సంఖ్యాపరంగా మూడో స్థానంలో ఉంది. ప్రపంచవ్యాప్తంగా యేటా 2 కోట్ల మంది క్యాన్సర్ బారినపడుతుండగా 15 లక్షల మంది భారతీయులే ఉన్నట్లుగా గుర్తించారు. దేశంలో క్యాన్సర్ వ్యాధిని నివారించే కార్యక్రమంలో భాగంగా మహిళలకు గర్భాశయ క్యాన్సర్‌లు, ఇతర మరికొన్ని క్యాన్సర్లు రాకుండా చూసేందుకు హెచ్‌పీవీ టీకా సత్ఫలితాలనిస్తుందని ఇప్పటి వరకు వెల్లడైన ఫలితాలు నిర్ధారించాయి. ఈ వ్యాక్సిన్‌ను బాలికలకు ఉచితంగా ఇవ్వాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది. త్వరలోనే జిల్లాలో ఈ వ్యాక్సినేషన్ ప్రారంభం కానున్నది.

# పోలీస్ కమిషనర్ పై ఎమ్మెల్యే సంచలన ఆరోపణలు

-మొదటిపేజీ తరువాయి

ఈ ఇన్నోవాకు ఇద్దరు కానిస్టేబుల్స్‌ను నియమించారని.. కరీంనగర్ వన్ టౌన్‌లో పని చేస్తున్న కానిస్టేబుల్ అశోక్ , ఏఆర్ కానిస్టేబుల్ అనిల్ డ్రైవర్లగా ఉన్నారని తెలిపారు. ఐఆర్ఎస్ అధికారి వికాస్ అగర్వాల్ కరీంనగర్ సీపీ గౌస్ ఆలంకు మిత్రుడని ఈ సందర్భంగా ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి చెప్పారు. వికాస్ తండ్రి హైదరాబాద్ అమీర్‌పేటలో నివాసం ఉంటున్నారని పేర్కొన్నారు. వికాస్ తండ్రి కోసం ఈ ప్రభుత్వ వాహనాన్ని వినియోగిస్తున్నారని వివరించారు. ఈ వాహనాన్ని సుభేదాలో పార్క్ చేస్తున్నారని.. గత 8 నెలల నుంచి పార్క్ చేస్తుంటే అధికారులు చూసీచూడనట్లుగా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. ప్రైవేట్ సివిలియన్ కోసం ప్రభుత్వ వాహనాన్ని వాడడంపై డీజీపీ సమాధానం చెప్పాలంటూ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి డిమాండ్ చేశారు. ఇక కరీంనగర్ సీపీ గౌస్ ఆలం సోదరుడు సైతం ప్రభుత్వ వాహనాన్ని వాడుతున్నారని ఆరోపించారు. ఈ ఇన్నోవా వాహనం నెంబర్ టీజీ 09 ఆర్ఏ 5601 అని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. ఈ కారు రోజూ చలిమేడ వెళ్లి.. కరీంనగర్ సీపీ బ్రదర్‌ను కాలేజ్‌లో డ్రాప్ చేస్తున్నారని తెలిపారు. సీపీ గౌస్ ఆలం సతీమణికి కరీంనగర్‌లో అవుట్ సోర్సింగ్ ఉద్యోగం ఎలా వచ్చిందో అందరికి తెలుసునన్నారు. ఆమె కోసం ఇద్దరు మహిళ కానిస్టేబుళ్లు డ్యూటీ చేస్తున్నారని విమర్శించారు. ఇల్లీగల్ పనులు చేస్తున్న కరీంనగర్ సీపీ గౌస్ ఆలంపై వెంటనే చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి డిమాండ్ చేశారు. కరీంనగర్ జిల్లాలో సీపీ గౌస్ ఆలం పెద్ద ఎత్తున నగదు వసూలు చేస్తున్నారని.. ఆ ఆధారాలు అన్ని త్వరలోనే బయట పెడుతానని స్పష్టం చేశారు. కరీంనగర్ జిల్లాలో ప్రజా పంపిణీ వ్యవస్థ (పీడీఎస్)కు చెందిన బియ్యం సరఫరాలో అక్రమాలు జరుగుతున్నాయని విమర్శించారు. ఈ అక్రమాలకు పాల్పడే వారి వద్ద నుంచి కరీంనగర్ సీపీ నగదు వసూలు చేస్తున్నారన్నారు. ఈ నగదు వసూల్ చేయించేందుకు ఏసీపీ విజయ్ కుమార్, సీఐ సృజన్ రెడ్డిని సీపీ నియమించారని ఆరోపించారు. కరీంనగర్ జిల్లాలో 337 మంది హోంగార్డులను బదిలీ చేశారని ఈ సందర్భంగా ఎమ్మెల్యే గుర్తు చేశారు. హోంగార్డులను బదిలీ చేసేందుకు సీపీ గౌస్ ఆలం రూ. కోటి తీసుకున్నారన్నారు. పెద్దపల్లిలో హోంగార్డ్స్‌ను బదిలీ చేసేందుకు సీపీ సిద్ధమైతే మంత్రి శ్రీధర్ బాబు జోక్యంతో అవి ఆగిపోయాయని గుర్తు చేశారు. జనవరి 8వ తేదీన ఎస్ఎన్ ఫ్రైడ్ మాల్‌కు నిరభ్యంతర నివేదిక (చీూజ) ఇచ్చేందుకు ఆ మాల్ యజమాని వద్ద నుంచి రూ. 25 లక్షలు సీపీ గౌస్ ఆలం వసూల్ చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మాజీ మంత్రికి, మాజీ ఎమ్మెల్యేకు ఒక్క గన్ మెన్ కూడా లేరని.. కానీ కరీంనగర్ సీపీకి మాత్రం ఎస్కార్ట్ వాహనాలతో పాటు 2 + 2 గన్‌మెన్స్ పెట్టుకున్నారని వివరించారు. ఈ సీపీ నివాసంలో 20 మంది కానిస్టేబుల్స్ పని చేస్తున్నారని చెప్పారు.

# నిరుపేదలకు ఆపన్న హస్తం

**వేములపల్లి మార్చి1 తెలంగాణ పత్రిక:**

నిరుపేదలు పస్తులు ఉండకూడదనే ఉద్దేశంతో ఆమనగల్లు గ్రామానికి చెందిన తాళ్ల వెంకటేశ్వర్లు టీవిటీ ఫౌండేషన్ కు శ్రీకారం చుట్టారు.ఎందరో అభాగ్యులకు అండగా నిలిచారు.గ్రామంలో నిరుపేదలు చనిపోతే దాహన సంస్కారాలు కోసం 5000 వేల రూపాయలు అందించి బాసటగా నిలుస్తున్నారు. కరోనా విపత్కర పరిస్థితుల్లో నిరుపేదలకు కూరగాయలు, ఆర్థిక సహాయాన్ని అందించి ప్రజల మన్ననలను పొందారు.అలాగే గ్రామ కోరికల మేరకు అమ్మ నాన్న జ్ఞాపకార్థం చదువుల నిలయం 25 లక్షల వ్యయంతో గ్రంథాలయాన్ని నిర్మించారు.ఆదివారం ఉదయం గ్రామంలో నిరుపేదలకు టివిటి ఫౌండేషన్ ఆధ్వర్యంలో సరుకులను పంపిణీ చేశారు.అలాగే మద్దెబోయిన రామకృష్ణ జ్ఞాపకార్థంగా గ్రామంలో చదువుకునే పిల్లలకు ట్యూషన్ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. పిల్లలకు నోటు పుస్తకాలు పలకలు, పెన్నులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. నిరుపేదలకు సహాయం చేయడం ఎంతో ఆనందం కలుగుతుందని అన్నారు. సేవ చేసే గుణం కొందరికే దక్కుతుందన్నారు. తల్లిదండ్రులను గౌరవించాలని పిల్లలకు సూచించారు.గ్రామంలో ట్యూషన్ కార్యక్రమాన్ని విద్యార్థులు



వినియోగించుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ వల్లంపట్ల ఝాన్సీ ప్రవీణ్, వార్డు సభ్యులు ముండ్ల గంగయ్య, ముండ్ల కళ్యాణ్, చింతకాయల వీరేందర్, కోల సైదులు, మేక మాణిక్యం, కోటయ్య, నరసయ్య, రమేష్, టివిటి ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు.

# రెపటి నుండి సమీకృత కలెక్టరేట్ కార్యాలయంలో యధావిధిగా ప్రజావాణి

**– మెదక్ జిల్లా కలెక్టర్ ప్రతిమాసింగ్**

**మెదక్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) 01మార్చి**



మున్సిపల్ ఎన్నికలు పలితాలు, మహాశివరాత్రి ఎడుపాయల జాతర వల్లా ప్రతి సోమవారము సమీకృత కలెక్టరేట్ కార్యాలయంలో జరిగే ప్రజావాణి కార్యక్రమన్ గత కలెక్టర్ రాహుల్ రాజ్ అధేశాల మెరకు తాత్కలితముగ ఎల్ప్ డెస్క్ ద్వార ప్రజా సమస్యలు స్వీకరించారు. నూతనంగా బదలి పై వచ్చిన జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ మార్చి 02 తేదీ సోమవారం నుండి సమీకృత కలెక్టరేట్ కార్యాలయంలో యధావిధిగా ప్రజావాణి కొనసాగుతుందని ప్రజలు సద్వి నియోగం చేసుకోవాలని ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజావాణి పై కలెక్టర్ ప్రతిమా సింగ్ మాట్లాడుతూ ప్రజసమస్యల పరిష్కార దిశగా ప్రజావాణి నిర్వహిస్తున్నట్లు జిల్లా అధికారులందరూ సమయపాలనతో తప్పనిసరిగా ప్రజావాణికి హాజరుకావాలని ఈ సందర్భంగా కలెక్టర్ వెల్లడించారు.

# అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇళ్లు

**– పేదోడి కలను సాకారం చేస్తున్నా ప్రజా ప్రభుత్వం. మంత్రి సీతక్క.**

**ఏటూరునాగారం, మార్చి 01 తెలంగాణ పత్రిక ములుగు జిల్లా స్టాపర్:**

అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు, ప్రజా ప్రభుత్వం పేదవారికి కలలను సాకారం చేస్తుందని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క అన్నారు. ఆదివారం ఏటూరు నాగారం మండలం కేంద్రంలోని ఎస్ ఎల్ ఎన్ గార్డెన్ ఫంక్షన్ లో మంత్రి దనసరి అనసూయ సీతక్క , జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., తో కలిసి ఏటూరు నాగారం మండలం కొండాయి గ్రామానికి చెందిన 90 మంది లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలను, ఏటూరు నాగారం మండలనికి చెందిన 38 మంది లబ్ధిదారులకు చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేయడం జరుగుతుందని పేదవాడి కలను సకారం చేయడానికి ప్రజా ప్రభుత్వం కృషి చేస్తుందని, మంజూరు చేసిన ఇండ్లను లబ్ధిదారులు త్వరితగతిన నిర్మాణం పనులు పూర్తి చేసుకోవాలని తెలిపారు. కొండాయి గ్రామంలో పార్టీలకు అతీతంగా 90 మందికి ఇండ్లను మంజూరు చేయడం జరిగిందని, 16 కోట్ల రూపాయల నిధులతో పటిష్టంగా అత్యంత నాణ్యత ప్రమాణాలతో వంతెన నిర్మాణ పనులు కొనసాగుతున్నాయని పేర్కొన్నారు. మహిళా సంఘం లో సభ్యురాలుగా ఉంటే ఇంటి నిర్మాణానికి తక్షణమే లక్ష రూపాయల రుణాన్ని అందించడం జరుగుతుందని అన్నారు. కొండాయి గ్రామం జంపన్న వాగు పరివాహక ప్రాంతంలో ఉన్నందున మంజూరు అయిన ఇండ్లను సురక్షిత ప్రాంతంలో నిర్మించుకోవాలని లబ్ధిదారులకు మంత్రి సూచించారు. ప్రభుత్వం ములుగు ప్రాంతాన్ని గతంలో ఎన్నడూ లేనటువంటి విధంగా సంక్షేమ



పథకాలకు అభివృద్ధికి పెద్దపీట వేస్తుందని ఈ అభివృద్ధిలో అందరూ భాగస్వాములు కావాలని కోరారు. అనంతరం ఏటూరు నాగారం మండలానికి చెందిన 38 మంది లబ్ధిదారులకు మంత్రి సీతక్క జిల్లా కలెక్టర్ తో కలిసి కల్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేశారు. బాల్య వివాహాల నిర్మూలనకు అందరూ కృషి చేయాలని ఎవరైనా బాల్యవివాహాలు చేయడానికి, చేసుకోవడానికి సిద్ధపడిన జైలు శిక్షతో పాటు కఠిన చర్యలు తప్పవని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు, గ్రంథాలయ సంస్థ చైర్మన్ భానోత్ రవిచందర్, మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణి,డి పి ఓ వెంకయ్య, హౌసింగ్ పీడీ ఎస్.సూర్యనారాయణ, ఎంపీడీవో శ్రీనివాస్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# మల్లూరు దేవాలయాన్ని అద్భుతంగా అభివృద్ధి చేస్తాం

**– రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి.**

**ఏటూరునాగారం, మార్చి 01 తెలంగాణ పత్రిక ములుగు జిల్లా స్టాపర్:**

మల్లూరు దేవాలయాన్ని అద్భుతంగా అభివృద్ధి చేస్తాం అని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు. ఆదివారం మంగపేట మండలం మల్లూరు శ్రీ హేమాచల లక్ష్మీ నరసింహస్వామి దేవాలయానికి చేరుకున్న రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి, రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క, మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు పోరిక బలరాం నాయక్, భద్రాచలం శాసన సభ్యులు తెల్లం వెంకట్రావు, పినపాక శాసన సభ సభ్యులు పాయం వెంకటేశ్వర్లు గార్లకు ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో, డోలు వాయిద్యాల నడుమ ఘనంగా స్వాగతం పలికారు. మంత్రి శ్రీనివాస రెడ్డి, మంత్రి సీతక్క, ఎంపి బలరాం నాయక్, పినపాక, భద్రాచలం, శాసన సభ సభ్యులు పాయం వెంకటేశ్వర్లు, తెల్లం వెంకట్రావు లతో కలిసి దర్శించుకొని స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పించారు. అనంతరం స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ పూజారులు మంత్రులకు, శాసన సభ సభ్యులకు ఆలయ విశిష్టతను కులకషంగా వివరించి ఆశీర్వచనాలు, తీర్థప్రసాదాలు అందించారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి మీడియా తో మాట్లాడుతూ మల్లూరు గుట్టలో స్వయంభుగా వెలసిన హేమాచల లక్ష్మీనరసింహ స్వామి ఆలయాన్ని దర్శించుకోవడం చాలా సంతోషంగా ఉందని తెలిపారు. మల్లూరు లక్ష్మీ నరసింహ స్వామి ఆలయానికి విశిష్ట ప్రాముఖ్యత కలిగి ఉందని దశాబ్దాల కాలం నుంచి వివిధ ప్రాంతాలకు చెందిన భక్తులు స్వామి వారి దర్శనం కోసం రావటం జరుగుతుందని భక్తులు కోరిన కోర్కెలు తీరుస్తారనే పూర్తి విశ్వాసం తో



భక్తులు వస్తుంటారని అన్నారు. ములుగు ప్రాంతంలో ప్రసిద్ధి చెందిన పర్యాటక కేంద్రాలు నెలవై ఉన్నాయని రాష్ట్ర ముఖ్యమంత్రి , ప్రజా ప్రభుత్వం ఆలోచనలకు అనుగుణంగా మేడారం జాతరను అద్భుతంగా 200 సంవత్సరాల వరకు చెక్కుచెదరకుండా ఉండే విధంగా అభివృద్ధి చేసుకొని, మహా జాతరను గత నెల చివరిలో విజయవంతం చేసుకోవడం జరిగిందని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆలోచనలకు అనుగుణంగా గోదావరి పరివాహక ప్రాంతాల్లోని దేవాలయాలను బాసర నుంచి భద్రాచలం వరకు టెంపుల్ టూరిజం ప్రాంతంగా అభివృద్ధి చేయాలని రాష్ట్ర ప్రభుత్వం సంకల్పించిందని వాటికి సంబంధించిన పనులు కూడా త్వరలోనే ప్రారంభించడం జరుగుతుందని స్పష్టం చేశారు. స్థానిక మంత్రి సీతక్క కోరిక మేరకు దేవాలయాన్ని అద్భుతంగా రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధి చేసి చూపిస్తుందని, అన్ని మతాల భక్తుల మనోభావాలను, అభిప్రాయాలకు అనుగుణంగా ప్రభుత్వం పనిచేస్తుంది వెల్లడించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ దివాకర టి ఎస్, ఎస్ పి సుధీర్ రామనాథ్ కేకన్, అదనపు కలెక్టర్ రెవిన్యూ సి హెచ్ మహేందర్ జి, మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణి, ఈ ఓ మహేష్, ఆలయ ట్రస్ట్ బోర్డ్ చైర్మెన్ సురేశ్, ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పుట్టినరోజు వేడుకలో పాల్గొన్న ఎమ్మెల్యే జారె



**తెలంగాణ పత్రిక దమ్మపేట మార్చి 1**

దమ్మపేట మండలం రాచూరుపల్లి గ్రామపంచాయతీ ఉపసర్పంచ్ సోయం మల్లికార్జునరావు – నాగమణి దంపతుల కుమార్తె ధాత్రిశాన్విత మొదటి పుట్టినరోజు వేడుకలు జగ్గారం పంచాయతీ టీయంగుంపు గ్రామంలో జరుగుతుండగా ఆ వేడుకలో సర్పంచ్ వంకా జానకీరాముడు , ఉప సర్పంచ్ వాడే రామ్మూర్తి , స్థానిక కాంగ్రెస్ నాయకులు సోయం వసంతరావు , సోయం వెంకటేశ్వరావు , ఎస్ఐ సాయికిషోర్ రెడ్డి తదితరులతో కలసి చిన్నారిని ఆశీర్వదించిన ఎమ్మెల్యే జారె ఆదినారాయణ

## ఆర్థిక సాయం అందజేత బాన్సువాడ బిజెపి నాయకులు కోనేరు శశాంక్ ఆధ్వర్యంలో



**కోటగిరి తెలంగాణ పత్రిక మార్చి1.**

కోటగిరి మండలంలోని ఏత్తోండ గ్రామానికి చెందిన బీజేపీ కార్యకర్త రాగిచెట్టు శివకుమార్ కూతురు ఆరు సంవత్సరాల పాప అనారోగ్యతో ఇటీవల మరణించిదని స్థానిక బీజేపీ నాయకుల సమాచారం తెలపడంతో బాన్సువాడ బిజెపి నాయకులు ఎన్నారై కోనేరు శశాంక్ వెంటనే స్పందించి ఆ కుటుంబానికి 5,000 రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. ఆ కుటుంబానికి అండగా ఉంటానని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో ఏత్తోండ క్యాంప్ ఉపసర్పంచ్ కోనేరు తరుణ్ సాయితేజ బీజేపీ సీనియర్ నాయకులు దండు దశరథ్, విలాస్,ఉమాకాంత్ పటేల్, శంకూర్ శంకర్, జల్లయ్య శ్యాంసుందర్ గ్రామ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్థిక సాయం అందజేత



**చండూరు తెలంగాణ పత్రిక మార్చ్ 1**

చండూరు మున్సిపల్ 1 వార్డుకు చెందిన కొలుగూరి వెంకటేశ్ అనారోగ్యం తో మరణించినారు ఈ సందర్భంగా 1 వ వార్డు కౌన్సిలర్ శ్రీమతి తేలుకుంట్ల రాజకుమారి చంద్రశేఖర్, వారి పార్థివ దేహాన్ని సందర్శించి నివాళులు అర్పించారు కుటుంబ సభ్యుల ను ఓదార్చి అన్ని విధాలుగా అండ దండలు అందిస్తానని, తక్షణ సహాయం కోసం 15000.అందించారు. ఈ కార్యక్రమం లో 1 వార్డు సభ్యులు యువజన సంఘం నేతలు తదితరులు పాల్గొన్నారు పాల్గొన్నారు.

## వైస్ చైర్మన్ జావిద్ ను ఘనంగా సన్మానించిన ఆటో డ్రైవర్లు



**హుజరాబాద్ మార్చి 01 (తెలంగాణ పత్రిక)**

జమ్మికుంట మున్సిపల్ వైస్ చైర్మన్ ముంతాజ్ అలీ ( జావిద్ )ను ఆదివారం రోజున కొత్తపల్లి మడిపల్లి చౌరస్తా ఆటో యూనియన్ సభ్యులు తన నివాసంలో కలిసి పూలమాలలు శాలువాలతో ఘనంగా సన్మానం చేశారు. ఈ సందర్భంగా వైస్ చైర్మన్ జావిద్, మాట్లాడుతూ స్త్రీలకు ఫ్రీ బస్సు పథకం అమలు అయిన రోజు నుండి ఆటో డ్రైవర్ల పరిస్థితి దీనంగా మారిందని కడు బీదరికంలో ఉండే ఆటో డ్రైవర్లు రెక్కాడితే గాని కడుపు నిండని పరిస్థితుల్లో ఉన్నారని ప్రభుత్వపరంగా ఆటో డ్రైవర్లను ఆదుకోవాలని. అర్హులైన ఆటో డ్రైవర్లకు ఇందిరమ్మ ఇల్లు డబల్ బెడ్ రూమ్లు సౌకర్యం కల్పించాలని. తమ వంతు సహాయ సహకారాలు ఎల్లవేళలా ఆటో డ్రైవర్ల పై ఉంటుందని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో ఆటో యూనియన్ ప్రెసిడెంట్ పి.శ్రీనివాస్, వైస్ ప్రెసిడెంట్ కే.శ్రీనాథ్, క్యాషియర్ కుమార్, మాజీ ప్రెసిడెంట్ ఎండి. హబీబ్ పాషా, రామారావు, మల్లేష్, రమేష్, డి. శ్రీనివాస్ సురేష్, మామిడి రాజేందర్, తదితరులు ఆటో డ్రైవర్లు పాల్గొన్నారు.

## జెడ్పి డిప్యూటీ సీఈఓకు పదవీ విరమణ సన్మానం



కామారెడ్డి ,మార్చి 1,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

నిజామాబాద్ జిల్లా పరిషత్ డిప్యూటీ సిఈఓగా పనిచేసిన కే రాజ్ వీర్ నకు ఆదివారం దోమకొండ సర్పంచ్ ఐరేణి నర్సయ్య, మాజీ జెడ్పిటిసి తీగల తిరుమల్ గౌడ్ పదవీ విరమణ సన్మానం చేశారు. డిచ్ పల్లి ఎంపీడీవోగా విధులు నిర్వహించి, గత నాలుగు రోజుల క్రితం జిల్లా పరిషత్ డిప్యూటీ సీఈఓగా పదోన్నతి పొందారు. వీడీవోగా ఉద్యోగంలో చేరి, అంచెలంచెలుగా జెడ్పిడిప్యూటీ సీఈఓ వరకు సేవలందించారని వారన్నారు. ప్రభుత్వ పథకాలు అమలు, ప్రజా సేవలో ఆయన చేసిన కృషిని కొనియాడారు. గ్రామం నుండి జిల్లా స్థాయి అధికారిగా ఎదగడం గ్రామానికే గర్వకారణం అని అన్నారు. కార్యక్రమంలో నాయకులు మర్రి శేఖర్, నేతుల సుధాకర్, అబ్రబోయిన రాజేందర్, పిన్నెం రామచంద్రం, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## కొలనుపాక శ్రీ సోమేశ్వర ఆలయంలో ప్రత్యేక పూజలు చేసిన జుక్కల్ ఎమ్మెల్యే



కామారెడ్డి, మార్చ్ 1, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి జిల్లా జుక్కల్ నియోజకవర్గంమద్నూర్ మండలం ఎంబురా రాచన్న దేవాలయం నుండి కొలనుపాక శ్రీ సోమేశ్వర ఆలయానికి జుక్కల్ నియోజక వర్గం పరిసర ప్రాంతాల నుండి నగేష్ పటేల్ గారి అధ్యక్షతన భక్తులు మహా పాదయాత్రగా వెళ్లడం జరిగింది. జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు ఆదివారం శ్రీశ్రీశ్రీ జగద్గురు రేణుకాచార్య జయంతి సందర్భంగా కొలనుపాక శ్రీ సోమేశ్వర ఆలయాన్ని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా పాదయాత్ర కమిటీ సభ్యులు ఎమ్మెల్యే నో సన్మానించారు.

## నేడు హోలీ పండగ జరుపుకోవాలి

కామారెడ్డి, మార్చి 1,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి జిల్లా లోని దోమకొండ బిక్కనూర్ కామారెడ్డి వంటి పట్టణాలు మండలాలలో హోలీ పండుగను సోమవారం జరుపుకోవాలని ఆయా గ్రామాల పెద్దలు నిర్ణయించారు. మంగళవారం చంద్రగ్రహణం కారణంగా వేద బ్రాహ్మణుల సూచనల మేరకు నిర్ణయం తీసుకోవడం జరిగిందని పెద్దలు వివరించారు. ఆదివారం రాత్రి కామ దహనాలు నిర్వహించి సోమవారం హోలీ పండుగను నిర్వహించుకోవాలని నిర్ణయించామని తెలిపారు ప్రజల ందరూ ఈ మేరకు సహకరించి సోమవారం మాత్రమే రంగులు చల్లుకోవాలని ఆయా గ్రామాల సర్పంచులు సూచించారు.

## ఎస్సీ వర్గీకరణకు ప్రాణ త్యాగాలు చేసిన వారికి నివాళులర్పించిన ఎమ్మార్పీఎస్

కామారెడ్డి, మార్చి 1, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)



ఏబిసిడి వర్గీకరణ కొరకు అమరులైన వారి త్యాగాలను గుర్తించి వారికి ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ఆదివారం కామారెడ్డి జిల్లా కేంద్రంలో అంబేద్కర్ విగ్రహం వద్ద నివాళులు అర్పించారు.కామారెడ్డి మున్సిపల్ కార్యాలయం ముందు గల డాక్టర్. బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం ముందు ఏబిసిడి వర్గీకరణ కొరకు ప్రాణాలను త్యాగం చేసి అమరులైన వారి ఆత్మకు శాంతి చేకూర్చాలని ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో వారికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ పార్టీ సీనియర్ నాయకులు కొత్తూరు సాయిలు, కోతోల్ల యాదగిరి, బట్టు వెంకట రాములు, ఎమ్మార్పీఎస్ జిల్లా మహిళా అధ్యక్షురాలు సత్తి గారి లక్ష్మి, అంబేద్కర్ సేవా సమితి ఇంటర్నేషనల్ కామారెడ్డి జిల్లా అధ్యక్షులు భూపతి మాట్లాడుతూ ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మన్య పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు మార్చి 1వ తేదీన ఏబిసిడి వర్గీకరణ సాధన కొరకు అమరులైన 12 మంది త్యాగాలను స్మరించుకొని వారి యొక్క ఆత్మకు శాంతి చేకూరాలని కామారెడ్డి మున్సిపల్ కార్యాలయం ముందు గల డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద గత ఆరు, ఏడు సంవత్సరాలుగా వారికి నివాళులు అర్పించడం జరుగుతుందని తెలిపారు. ఏబిసిడి వర్గీకరణ మనం సాధించుకున్నామంటే వారి యొక్క త్యాగాల ఫలితమే అన్నారు, ఎమ్మార్పీఎస్ నాయకులు వర్గీకరణతో అన్ని పార్టీలలో ఉన్న వ్యక్తులు తప్పకుండా మార్చి 1 వ తేదీన కచ్చితంగా అమరులైన వారి యొక్క త్యాగాలను గుర్తించుకొని వారికి వారి ఆత్మకు శాంతి చేరే విధంగా జిల్లా ,మండల్, గ్రామాలలో కూడా ప్రతి ఒక్కరు నిర్వహించుకోవాల్సిందిగా కోరుచున్నాం అన్నారు.ఈ కార్యక్రమంలో కస్తరి శైలేష్, రేణుక, వాసు, ఎమ్మార్పీఎస్ పార్టీ కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

# మాందాపూర్ గ్రామ పూర్వ విద్యార్థుల సిల్వర్ జూబ్లీ సంబరాలు

- ఘనంగా ఆత్మీయ సమ్మేళనం
- స్నేహబంధాలు బలోపేతం

కామారెడ్డి ,మార్చ్ 1,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)



కామారెడ్డి జిల్లాబిక్కనూరు మండలం జంగంపల్లి గ్రామంలోని ఇంద్రప్రస్థ వెంచర్‌లో బిబిపేట మండలం మాందాపూర్ 20002001 బ్యాచ్‌కు చెందిన పూర్వ విద్యార్థులు 25 సంవత్సరాల స్నేహ బంధాన్ని సిల్వర్ జూబ్లీగా ఘనంగా జరుపుకున్నారు. ఆత్మీయ వాతావరణంలో నిర్వహించిన ఈ పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఉత్సాహభరితంగా సాగింది. పావు శతాబ్దం తర్వాత కలుసుకున్న సహాధ్యాయులు పాఠశాల రోజుల జ్ఞాపకాలను గుర్తుచేసుకుంటూ భావోద్వేగానికి లోనయ్యారు. చిన్ననాటి స్నేహాలు, గురువుల బోధనలు, ఆడిపాడిన క్షణాలను తలుచుకుంటూ నవ్వులు పూయించారు. కొందరు తమ అనుభవాలను పంచుకుంటూ జీవిత ప్రయాణంలో స్నేహం ఎంత విలువైనదో వివరించారు. కార్యక్రమం సందర్భంగా పరస్పరం సన్మానాలు, స్మృతిచిహ్నాల అందజేత, కేక్ కటింగ్ వంటి కార్యక్రమాలు నిర్వహించారు. భవిష్యత్తులో ప్రతి ఐదేళ్లకోసారి ఇలాంటి సమావేశాలు ఏర్పాటు చేసి స్నేహబంధాలను మరింత బలపరచాలని నిర్ణయించారు.స్నేహం అనే బంధం కాలాన్ని దాటిపోతుందని ఈ సిల్వర్ జూబ్లీ సమ్మేళనం మరోసారి చాటి చెప్పింది.ఈ కార్యక్రమంలో అంకన్న గారి గంగాధర్ గౌడ్, చింతకుంట సుధాకర్ రెడ్డి, గజ్వేల్ విజయ్ కుమార్, యాచం సంతోష్ కుమార్, గజ్వేల్ ఉదయ భాస్కర్, గురజాల సంతోష్ కుమార్, అయిత భాస్కర్, గంగమని, స్రవంతి, రజిత, సరిత, పెద్ద ధనలక్ష్మి, చిన్న ధనలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో 91 కోట్ల బియ్యం పక్కదారి

- పిల్లలపై చర్యలకు రంగం సిద్ధం

కామారెడ్డి, మార్చ్1 , ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి జిల్లాలో గడువు పెంచిన బియ్యం అప్పగించకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించిన 20 రైసుమిల్లర్లను జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారులు డిఫాల్టర్లుగా నిర్ధారించారు. వారి నుంచి 24 వేల మెట్రిక్ టన్నుల బియ్యం మాయమైనట్లు గుర్తించారు వాటి విలువ సుమారు 91 కోట్ల ఉంటుందని అంచనా వేశారు సదరు మిల్లర్లు ఇప్పటికే పలుమార్లు నోటీసులు ఇచ్చిన స్పందించలేదు . ప్రభుత్వం ఇచ్చిన గడువు ముగియడంతో మిల్లర్లపై చర్యలకు అధికారులు సిద్ధమవుతున్నారు. బియ్యం ఎగ్గొట్టిన మిల్లర్లపై అధికారులు క్రిమినల్ కేసులు నమోదు చేయడానికి సన్నద్ధమయ్యారు ఇప్పటికే ఆయా మిల్లులపై పంచనామా ఇతర నివేదికలు సిద్ధం చేశారు . జిల్లాలో మొత్తం 162 రైస్ మిల్లులు ఉన్నాయి వాటిలో 35 బాయిల్డ్, 127 రా రైస్ మిల్లులు ఉన్నాయి వడ్లను మరాడించి దెయ్యంగా మార్చే ప్రక్రియ కోసం ప్రభుత్వం నేరుగా ధాన్యం కొనుగోలు కేంద్రాల నుంచి రైస్ మిల్లులకు దాన్యం కేటాయింపులు చేస్తుంది ఇలా ప్రతి సంవత్సరం కేటాయించిన ధాన్యం నుంచి కొంత మొత్తాన్ని మిల్లర్లు పక్కదారి పట్టిస్తూ ఉంటారు ఇలాంటి ఆరోపణల నేపథ్యంలో ప్రభుత్వం డిఫాల్ట్ మిల్లర్లకు ధాన్యం కేటాయింపుల విషయంలో కొంతకాలంగా కఠిన నిబంధనలను అమలు చేస్తుంది నెల రోజుల క్రితం కామారెడ్డి కలెక్టరేట్లోని సివిల్ సప్లై కార్యాలయంలో ఏసీబీ అధికారులు ఆకస్మిక తనిఖీలు చేపట్టారు దీంతో పెద్ద మొత్తంలో బియ్యం పక్కదారి పట్టినట్లు గుర్తించారు వివరాలను ప్రభుత్వానికి నివేదించారు దీంతో ఇటీవల టాస్క్ ఫోర్స్ బృందం డిఫాల్ట్ గా ఉన్న రైస్ మిల్లులలో ప్రత్యేక తనిఖీలు చేపట్టింది 20 రైస్ మిల్లులకు కేటాయించిన దాదాపు రూపాయలు 91 కోట్ల విలువైన 24 వేల మెట్రిక్ టన్నుల బియ్యం ప్రభుత్వానికి ఇవ్వలేదని గుర్తించారు వారిపై కేసులు నమోదు చేసేందుకు అధికారులు రంగం సిద్ధం చేస్తున్నారు. గతంలో (2022. 2024) ప్రతి సీజన్లోనూ ధాన్యం తీసుకుని ప్రభుత్వానికి తిరిగి ఇవ్వని మరో 23 రైస్ మిల్లులపై కూడా కేసులు నమోదు చేసేందుకు సివిల్ సప్లై కార్పొరేషన్ అధికారులు ఇటీవల జిల్లా పోలీస్ కార్యాలయంలో ఎస్పీకి ఫిర్యాదు చేశారు ఈ బియ్యం విలువ సుమారు 80 కోట్ల వరకు ఉంటుందని అధికారులు తెలిపారు. వాటితో పాటు 20 మిల్లుల విషయంలో సంబంధిత డిప్యూటీ తాసిల్దారులు పంచ నామాలు చేపడుతున్నారు పంచనామాలు పూర్తికాగానే చర్యలకు పోలీసులకు ఫిర్యాదు చేయనున్నట్లు తెలుస్తోంది అంత లోగా సదరు మిల్లర్లు వచ్చి బియ్యాన్ని సమానమైన నగదు చెల్లింపులు చేసుకుంటే కేసుల నుంచి తప్పుకునే అవకాశం ఉంటుంది లేదంటే మెల్లలపై కేసులు తప్పవని అధికారులు చెబుతున్నారు. బియ్యం ఎగ్గొట్టిన డిఫాల్టర్ ల పై క్రిమినల్ కేసులు నమోదు చేయమని కలెక్టర్ ఆదేశించారని జిల్లా పౌరసరఫరాల అధికారి వెంకటేశ్వర్లు తెలిపారు.

# జగ్గారం గ్రామ పంచాయితీలో పర్యటించిన ఎమ్మెల్యే జారె

తెలంగాణ పత్రిక దమ్మపేట మార్చి 1



దమ్మపేట మండలం: జగ్గారం గ్రామ పంచాయతీలో ఎమ్మెల్యే జారె ఆది నారాయణ ఈరోజు ఉదయం పర్యటించారు ఈసందర్భంగా బూరుగుగుంపు ప్రభుత్వ పాఠశాలను సందర్శించి అక్కడి విద్యార్థులు ఉపాధ్యాయులు ఎదుర్కొం టున్న సమస్యలను స్థానిక నాయకుల ద్వారా తెలుసుకున్నారు పాఠశాలలో అవసరమైన మౌలిక వసతులు కల్పించి కాంపౌండ్ వాల్ నిర్మాణం త్వరలోనే చేపడుతామని హామీ ఇచ్చారు అదేవిధంగా స్థానికంగా ఉన్న చెరువులకు పూడిక తొలగింపు చేపట్టి రైతులకు సాగునీటి ఇబ్బందులు లేకుండా చూడాలని స్థానిక నాయకులు కోరగా సంబంధిత శాఖాధికారులకు తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేశారు బూరుగుగుంపు గ్రామంలో అనారోగ్యంతో మృతిచెందిన ఉప్పు చిన్నవెంకటేశ్వరరావు పార్థివదేహాన్ని సందర్శించి పూలమాల వేసి నివాళు లర్పించారు అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు ఈ కార్యక్రమాలలో స్థానిక సర్పంచ్ వంకా జానకీరాముడు , ఉపసర్పంచ్ వాడే రామ్మూర్తి , కారం శ్రీరాములు , సోయం వెంకటేశ్వరరావు , సోయం వసంతరావు , దమ్మపేట ఎస్సై సాయి కిషోర్ రెడ్డి , ప్రజాప్రతినిధులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# టీచర్ల జీతాలు ఎక్కువ అనే వాక్యాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం

- టిపిటిఎఫ్ సూర్యాపేట జిల్లా ఉపాధ్యక్షులు బడుగుల సైదులు

కోదాడ, మార్చి 01(తెలంగాణ పత్రిక):



ప్రస్తుత మార్కెట్ తో పోలిస్తే టీచర్ల అధ్యాపకుల జీతాలు అధికంగా ఉన్నాయని విద్యా కమిషన్ వ్యాఖ్యానించడం సరికాదన్నారు. టిపిటిఎఫ్ తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ సూర్యాపేట జిల్లా ఉపాధ్యక్షులు బడుగుల మాట్లాడుతూ. విద్యా కమిషన్ సిఫార్సులపై అభ్యంతరం వ్యక్తం చేస్తూ ఇలాంటి వ్యాఖ్యానాలు సిఫార్సులు ద్వారా టీచర్ల మనోభావాలను గౌరవ ప్రతిష్టలను దెబ్బతీసేలా ఉన్నాయని. వీటిపై కమిషన్ పునరాలోచన చేయాలనీ,ఇదే సమయంలో ప్రభుత్వ పాఠశాలలను, సమాజంలో అందరికీ సమానమైన, సాంకేతిక నైపుణ్యమైన విద్యను అందించటానికి ఉపాధ్యాయుల సామర్థ్యాలను పెంచడంలో ప్రభుత్వం చర్యలు తీసుకోవాల్సిన సందర్భాలను ఆహ్వానిస్తున్నామనీ తెలియజేశారు. వాస్తవానికి సమాజంలో ఉపాధ్యాయుల స్థానం, ప్రభావం, గౌరవానికి తగ్గ వేతనాలు చెల్లించాలని, విద్యా రంగం, ఉపాధ్యాయుల సమస్యలు వెంటనే పరిష్కరించాలని రిపోర్టు నివేదిక ఉంటే బాగుండేదన్నారు. ఉపాధ్యాయుల జీతాలు ఎక్కువ అనే అంశాన్ని ఏ ప్రాతిపదికన పరిశీలించారు. ఎవరితో పోల్చారు. సమాజంలో వివిధ ఉద్యోగాల జీతభత్యాలు ఎక్కువ, తక్కువ అని పోల్చటానికి కొలమానాలు ఏమిటి ఈ విషయాల గురించి విద్యా కమిషన్ సమాజానికి వివరించాల్సిన అవసరం ఉన్నది. విద్యారంగంలో వస్తున్న మార్పులను పరిశీలిస్తే ప్రపంచవ్యాప్తంగా జరుగుతున్న సాంకేతిక మార్పుల ప్రభావం ఫలితాలు ఉపాధ్యాయుడు ప్రత్యక్ష బోధనతో సమానం కావు. సాంకేతిక పరికరాలు, డిజిటల్, ఏఐ బోధనలు విద్యార్థికి అదనపు విషయపరిజ్ఞానికి తోడ్పడతాయే కానీ, విద్యార్థి వికాసం సర్వతోముఖాభివృద్ధి అనేది తరగతి గదిలో ఉపాధ్యాయుడు ప్రత్యక్ష బోధన ద్వారానే సాధ్యము. సమాజంలో ఇంజనీర్లు డాక్టర్లు లాయర్లు రియల్ ఎస్టేట్ వ్యాపారస్తులు రాజకీయ నాయకులు అన్ని రంగాల అవసరాలకు అనుగుణంగా ఉద్యోగార్థులను తీర్చిదిద్దే, నేర్పించే ఉపాధ్యాయుల జీతాలు ఎలా ఎక్కువ అవుతాయి? వాస్తవంగా అన్ని రంగాల ఉద్యోగాల కంటే ఉపాధ్యాయుల జీతాలు గౌరవప్రదంగా ఉన్నత స్థానంలో ఉండాలి. సమాజాన్ని తీర్చిదిద్దటంలో, సంక్షేమ సమాజాన్ని నిర్మించడంలో విద్య చాలా కీలకమైనది ,విద్యా బోధన చేసే ఉపాధ్యాయుల వృత్తి గౌరవప్రదమైనది, ప్రపంచంలో అభివృద్ధి చెందిన దేశాలు స్విట్జర్లాండ్ ,కెనడా, జర్మనీ ఉపాధ్యాయ వృత్తిని గౌరవించి మిగతా ఉద్యోగుల కంటే అత్యధిక స్థాయిలో జీతాలు చెల్లిస్తున్నాయి. విద్యార్థి దశ నుండే వికాసం ,అభివృద్ధి, సత్ప్రవర్తన, సమసమాజ సంక్షేమ సమాజ నిర్మాణం, అవగాహన కల్పించే, వివిధ వృత్తులలో చేరటానికి కావలసిన శిక్షణను , జీవన నైపుణ్యాలను నేర్పించే ఉపాధ్యాయుల జీత గీతాలు అధికమని భవిష్యత్తులో పునరాలోచించాలని సిఫార్సులు చేయటం అభ్యంతరకరం, ఉపాధ్యాయుల జీవితాలు సంక్షేమంగా ఉండటానికి వారికి ఆర్థిక పుష్టి, సమస్యల పరిష్కారం పైన విద్యా కమిషన్ దృష్టి పెట్టి ప్రభుత్వానికి తగిన సూచనలతో సిఫార్సులు చేసి ఉంటే బాగుండేదని అభిప్రాయపడుతూ తెలిపారు.

# ఉపాధ్యాయుల సంక్షేమమే పి ఆర్ టి యు తెలంగాణ లక్ష్యం

- ఉపాధ్యాయులే నా ఆశ, నా శ్వాస
- పి ఆర్ టి యు తెలంగాణ వ్యవస్థాపక అధ్యక్షులు గాల్ రెడ్డి హర్షవర్ధన్ రెడ్డి


కామారెడ్డి, మార్చ్1, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)



కామారెడ్డి లో పి ఆర్ టి యు తెలంగాణ రాష్ట్ర, జిల్లా బాద్యులతో సమావేశం అనంతరం విలేకరుల సమావేశం లో ప్రసంగించిన వ్యవస్థాపక అధ్యక్షులు శ్రీ గాల్ రెడ్డి హర్షవర్ధన్ రెడ్డి ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భాషా పండితుల కు, పిఈటిలకు, ఎస్జీటీలకు, స్కూల్ అసిస్టెంట్స్ కి పదోన్నతులు కల్పించడంలో పి ఆర్ టి యు తెలంగాణ కీలక పాత్ర పోషించిందని, రాబోయే రోజుల్లో కూడా ప్రస్తుతం ఉన్న ఉపాధ్యాయ సమస్యలు అన్ని పరిష్కరించడానికి ముందుంటామని హామీ ఇవ్వడం జరిగింది. సిపిఎస్ విధానం రద్దు పరిచి ఓ పి ఎస్ పునరుద్ధరించడం, 2003 డీఎస్సీ వారికి జీవో 57/4,57/5 అమలు పరచడం. ఉమ్మడి సర్వీసు రూల్స్ సాధించడం ప్రతి సంవత్సరం వేసవి సెలవుల్లో పదోన్నతులు, బదిలీలు నిర్వహించడానికి కృషి చేయడం. కేజీబీవీ లో పనిచేస్తున్న పిజిసిఆర్టి లకు, సిఆర్టి లకు మరియు ఎస్ఎస్ఎ లో పని అందరికీ "మినిమం టైం స్కేలు" ఇప్పించడం మరియు హెల్త్ కార్డులు ఇప్పించడానికి కృషి చేయడం. మోడల్ స్కూల్ లో పనిచేస్తున్న మరియు గురుకులాల్లో పనిచేస్తున్న సిబ్బంది సమస్యలు పరిష్కరించడం. ఎయిడెడ్ స్కూల్స్ని ప్రభుత్వ పాఠశాలలో విలీనం చేయడం. కామారెడ్డి జిల్లాలోని ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించడం వారి హక్కుల సాధనలో కామారెడ్డి జిల్లా శాఖ క్రియాశీల పాత్ర పోషిస్తుందని, పదో తరగతి మూల్యాంకన కేంద్రం కామారెడ్డి జిల్లాకు కేటాయించడానికి పట్టు పట్టి సాధించారని జిల్లా అధ్యక్షులు అంబీర్ మనోహర్ రావు,ప్రధాన కార్యదర్శి జనపాల లక్ష్మీరాజం ను అభినందించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆకునూరి మురళి సారథ్యంలోని విద్యా కమిషన్ ఉపాధ్యాయులకు వేతనాలు తగ్గించాలని చెప్పడం అవివేకమని, విద్యకు కేటాయించే నిధులు ఖర్చుగా చూడకూడదని పెట్టుబడిగా చూడాలి అని, ఉపాధ్యాయుల ద్వారా శిక్షణ పొందే విద్యార్థులు దేశానికి ఉత్తమ పౌరులుగా, అధికారులుగా నాయకులుగా ఎదుగుతారు అది పెట్టుబడికి ఫలితంగా మారుతుంది అని చెప్పారు. ఈ సమావేశంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీ రత్నాకర్ రావు, కార్యనిర్వాహక అధ్యక్షులు శ్రీ ఎన్. చంద్రశేఖర్ రావు, జిల్లా అధ్యక్షులు అంబీర్ మనోహర్ రావు, ప్రధాన కార్యదర్శి జనపాల లక్ష్మీరాజం, గౌరవ అధ్యక్షులు శ్రీ ఓంప్రకాష్, రాష్ట్ర, జిల్లా బాధ్యులు ఆనంద్, వెంకట్, మారుతి తదితరులు పాల్గొన్నారు.

# కామదహనం వెనుక మతుల బు ఏమిటి లెక్చరర్ ఉమాశేషారావు వైద్య

కామారెడ్డి, మార్చి 1, (తెలంగా ణ పత్రిక జిల్లా ప్రతినిధి)





కామదహనం, మంగళవారం గ్రహణం కార ణంగా ఆదివారం రాత్రి చాలా గ్రామాల్లో కమదహనం చేస్తూ సోమవారం హోలీ జరుపుతు న్నారు. భౌతిక కామ వాంఛల న్నీ తగల బెట్టి ధర్మబద్ధంగా జీవితం గడ పాలనిఉద్దేశంతో కామదహనం యొక్క పరమా ర్థం మన దేశంలో హిందూధర్మ శాస్త్రాల ప్రకారంప్ర తిపండుగ ధర్మసింధు, నిర్ణయ సింధు ప్ర కారంపండితులునిర్ణయిస్తారుఈ సంవత్సరం2023 పాల్గొన మాసంలో మంగళవారం పగ లు గ్రహణంఉంది.సోమవారం సాయంత్రం 6 గంటలకు పౌర్ణ మి వస్తుంది. నిమిషాలకు పౌర్ణమి ప్రవేశిస్తుంది అందుచే త ఆదివారం నాడుకామదహ నం నిర్వహించి సోమవారం హోలీ పండు గ నిర్వహించా లని పండితుల అభిప్రాయం ఈ పండుగను భారతదేశ ప్రజలందరూకులమ తాలకు అతీతంగా జరుపుకుంటారు. పురాణ గ్రంథాల ఆధారం గా చూడగా కామదహనంఅనేది పార్వతిదేవి పరమశివుడిని వివాహం చేసుకోవడానికి స హాయంగా శివుని తపస్సు ను భంగపరచమనికామదేవుడినిఅడుగుతుంది అప్పుడు కామ దేవు డు ఆ తపస్సులో ఉన్న శివుడిఏకాగ్రతనుపంగపరచడానికి అతని పై పూల బానం వదులుతాడు తన తపస్సుకు భంగంకలిగించింది ఎవరుఅని తన త్రినేత్రం తో దివ్య దృష్టి తో చూడగా అది కామదేవు డు అని గ్రహించి,తన ముక్కం టినితెరిచికామదేవునిశరీరాన్ని భస్మంచేస్తాడు.కామ దేవు నిభార్య రతీదేవి పరమశివుడి వద్దకు వెళ్లి వేడుకోగా తిరిగి కామదేవుడిని బతికిస్తాడు. శివుడు కామాన్ని దహించిన సంఘ టనకు ప్రాతికగా కామ దహనం చేయడమనేఆచారం నేటికి కూడా కొనసాగుతుంది. సహేతుకం గా గమనిస్తేమనిషి లోని కోరిక లను దహింపజే సుకొని మాన సిక ఆరోగ్యం పెంపొందించు కో వాలనేదే ఈ పండుగ ఉద్దేశ్యం రంగును చల్లుకోవడంలో ఆంత ర్యం హిరణ్యకషపుడిచెల్లెలైనహోలి కా రాక్షసి చనిపోవడం వల్ల ఆమె బాధలనుంచి వి ముక్తి అయినందుకు సంతోషం గా రంగులుచల్లుకొనితమఆనం దాన్నివ్యక్తపరుస్తూ హోలిక మ హోత్సవాన్ని నాటి నుంచి నేటి వరకు కొనసాగిస్తూ ప్రజ లుఒకరి పై మరొకరు రంగు లు చల్లుకొని ఆనందోత్సవాల మధ్య హోలిని జరుపుకుంటు న్నారు. కాముడిని భస్మీ పట లం చేయడంతోఅంతర్లీనంగా మనకు ఒకసందేశం కనబడు తుందికాముడుప్రతిమనిషిలో నూఅదృశ్యరూపం లో అంత టా వ్యాపించిఉంటాడు ప్రతి మనిషిలోఅంతర్లీనంగా దాగి వున్న ఆరిషడ్వర్గాలైన రాగ ద్వేష ,కామ ,క్రోధ ,మోహా మా యమొదల గుణాలను ప్రజ్వరీల్ల కుండా మనసును ఆధీనంలోపెట్టు. కోవాలని దీని ఉద్దేశం మని షిలోకోరికలు గుర్రంలా సారీ చే స్తే.మనిషి భ్రష్టు పట్టి పోతాడు మనిషిలోని రజో తామసగుణా లను పారదోలి సాత్విక గుణం తో జీవిస్తే మనిషి జన్మకు సార్థ కత లభిస్తుంది మనిషిని మహా నీయుడుగా మార్చే మహ త్తర.శక్తి మనసుకుంటుంది. ఆమనస్సుని ఆధీనంలో పెట్టుకునే శక్తి కేవలం మను షులకఉంటుందిమనసును శరీరాన్ని ఆధీనంలో పెట్టుకోగలి గినవారుమహనీయులవుతారు ఒకరిపైఒకరురంగులుచల్లు కోవడం ద్వారా మనుషుల మధ్య ఆప్యాయతలు పెరుగుతాయనిఅంటారు. కొన్ని ప్రాంతాల్లో డోలోత్సవంగా జరుపుకుంటారు శ్రీకృష్ణుడు గోపికలతో కలిసిబృందావనం. లోపువ్వులతోరంగులతోఉత్స వాన్ని నిర్వహించుకున్నట్లుపుర ణాలు చెబుతున్నాయి హో లీజరుపుకునేవ్యక్తులుసహజ. మైనరం గులన వాడాలి రసాయనరం గులువాడినట్లయితే చర్మ వ్యాధులు వచ్చే అవకాశం ఉంటుంది కనుక సహజసిద్ధ మైన శరీరానికి హాని కలగని రంగులనే వాడుదాం గ్రామా ల్లో కొంత మం ది ప్రజలు డప్పుచప్పట్లతో ఇంటింటికి వెళ్లి పాటలు పాడుతూహోలీఎంఎంసందర్భంగాడబ్బులు.అడుగుతా రు బావమరదలు బావా బామ్మర్దులు వదినే మరదలు వరుస వరుస లో పోటీపడి రంగులు చల్లుకొ ని ఆనందం వ్యక్తం చేసుకుంటారు హోలీ ఆడిన తర్వాత దావత్ చేసుకోవడంఅనవాయితి. ప్రతి పండుగ ఉద్దేశం ఒక పర మార్థం దాగి ఉందని ఈ పం డుగ బట్టి తెలుస్తుంది.

# మున్సిపల్ ఉద్యోగిని కంటతడి పెట్టించిన చైర్పర్సన్ భర్త శ్రీనివాస్

కామారెడ్డి, మార్చి 1, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)




కామారెడ్డి మున్సిపల్ ఉద్యోగిని కంటతడి పెట్టించి అందరి ముందు ఉద్యోగుల ముందు అవమానపరిచిన కామారెడ్డి మున్సిపల్ చైర్మన్ భర్త ఇప్ప శ్రీనివాస్ బహిరంగంగా ఉద్యోగికి క్షమాపణ చెప్పాలి లేని యెడల. ఏఐటీయూసీ. భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ. ఆధ్వర్యంలో సీఎం కి మరియు రాష్ట్ర మున్సిపల్ కమిషనర్ కి అదేవిధంగా భారత కమ్యూనిస్టు పార్టీ. ఏఐటీయూసీ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు అసెంబ్లీ ప్రతిపక్ష నేత సిపిఐ ఎమ్మెల్యే గారు సాంబశివరావు గారికి ఉత్తరం ధర తెలియజేయడం జరిగింది ఇప్పటికైనా కామారెడ్డి మున్సిపల్ లో భార్య మున్సిపల్ చైర్మన్ ఉంటే భర్తల ఆధిపత్యం తరతరాల నుండి కొనసాగుతా ఉన్నది అదే విధంగా రాత్రి 7:30 నుండి 8 గంటల వరకు మహిళను చూడకుండా పనిచేయాలని చెప్పడం అందరు ముందు అవమానించిన ఆయన పైన కామారెడ్డి జిల్లా కలెక్టర్ చర్య తీసుకోవాలని సిపిఐ గా ఏఐటీయూసీగా డిమాండ్ చేస్తాశీ కామారెడ్డి మున్సిపల్ కార్యాలయంలో రాత్రిపూట ఆయనకు ఎలాంటి అర్హత లేకుండా ఉద్యోగులను బెదిరించడం కమీషనర్ చూసి చూడనట్లు గా వివరిస్తున్నారని అదేవిధంగా కార్మికులకు బకాయిగా ఉన్నటువంటి జనవరి ఫిబ్రవరి వేతనాలు ఇవ్వాలని కార్మికుల వార్డులలో పెంచాలని పని భారం తగ్గించాలని భారత కమ్యూనిస్టు పార్టీగా ఏఐటీయూసీ కామారెడ్డి జిల్లా తరఫున డిమాండ్ చేస్తా ఉన్నాం ఇప్పటికీ రాష్ట్ర ముఖ్యమంత్రికి రాష్ట్ర మున్సిపల్ కార్యాలయానికి పోస్ట్ ద్వారా ఫిర్యాదు పంపినట్లు తెలిపారు. ఇప్పటికైనా కామారెడ్డి మున్సిపల్ లో కౌన్సిలర్లు మహిళలు అయితే భర్తల అధిపత్యం తరతరాల నుండి కొనసాగుతుందని కౌన్సిలర్ల భర్తలకు ఎలాంటి రాజ్యాంగ ప్రకారం హక్కు లేదని ఇప్పటికైనా కామారెడ్డి చైర్మన్ భర్త శ్రీనివాస్ తెలుసు కోవాలని ఆయనకు డిమాండ్ చేస్తా ఉన్నాం లేనియెడల భవిష్యత్తులో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలియజేస్తాను భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ జిల్లా కార్యదర్శి.ఎల్. దశరథ్ ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి పి బాలరాజ్. జిల్లా అధ్యక్షులు గౌరె బాలరాజ్ శ్రీనివాస్ ఆనంద్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ఉప్పల్ మినీ శిల్పారామంలో సాంస్కృతిక కార్యక్రమాలు

మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ మార్చ్ 1 తెలంగాణ పత్రిక

ఉప్పల్ మినీ శిల్పారామం లో వారాంతపు సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా ఆదివారం వరంగల్ నుండి విచ్చేసిన కూచిపూడి మయూరి నాట్య కళాక్షేత్రం నాట్య గురువులు అరుణ రాజ్ కుమార్ శిష్య బృందం కూచిపూడి నృత్య ప్రదర్శనలో స్వాగత నృత్యం, బ్రహ్మాంజలి, మహాగణపతిమ్, తిల్లాన, తరంగం, మరకత మణిమయ, ముద్దుగారే యశోద, అదివో అల్లదిగో, పలుకే బంగారమయేహ్న, శబ్దం మొదలైన అంశాలను హ్యాంధావి, తన్వి, తన్మయీా, లాస్య, నిహారిక, నిత్య, ఋషిత శ్రీ జాహ్నవి మొదలైన వారు ప్రదర్శించి మెప్పించారు.




# ప్రమాదవషత్తు బైక్ పై నుండి పడి వ్యక్తి మృతి

కథలాపూర్ తెలంగాణ పత్రిక మార్చి 1



కథలాపూర్ మండలము చింతకుంట గ్రామానికి చెందిన పోకతోట భూమయ్య తండ్రి గంగారాం, 65 సం, మున్నూరు కాపు తేదీ 28 ఫిబ్రవరి 2026 రోజున సాయంత్రం 06.30 గం, తన తోటలో పని ముగించుకుని తన హెచ్ఎఫ్ డీలక్స్ బండి పై తన ఇంటి వైపు నిర్లక్ష్యంగా బండి నడుపుతూ వస్తుండగా చింతకుంట శివారులో తనకు తానుగా బండిని అదుపు చేయలేక కింద పడిపోయాడు వెంటనే మెరుగైన చికిత్స నిమిత్తం కరీంనగర్ లోని ప్రైవేట్ ఆసుపత్రికి తరలించగా ఈరోజు చికిత్స పొందుతూ చనిపోయినాడు. ఇట్టి విషయం పై అతని భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన దర్యాప్తు చేస్తున్నట్లు కథలాపూర్ ఎస్సై రవికిరణ్ తెలిపారు.

# సమస్యల పై స్పందన. ప్రజల మధ్యే నాయకత్వం

- ఒకటో వార్డులో వేగంగా పరిష్కారాలు



అశ్వరావుపేట ఆర్ సి,మార్చ్ 1, తెలంగాణ పత్రిక.

అశ్వారావుపేట మున్సిపాలిటీ పరిధిలోని ఒకటో వార్డులో ప్రజల సమస్యల పరిష్కారానికి ప్రజాప్రతినిధులు ముందుండి చర్యలు చేపడుతూ ఆదర్శంగా నిలుస్తున్నారు. ప్రజల ఇబ్బందులను ప్రత్యక్షంగా తెలుసుకుని వెంటనే స్పందిస్తూ సమస్యల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నారు. మున్సిపాలిటీ చైర్పర్సన్ జూపల్లి శశికళమ్మ నాయకత్వంలో వార్డులోని పలు సమస్యలను పరిశీలిస్తూ ప్రజలకు తక్షణ ఉపశమనం కల్పించే చర్యలు చేపట్టారు. ప్రజల సమస్యలను దగ్గరుండి పర్యవేక్షిస్తూ పరిష్కారం అయ్యే వరకు క్షేత్రస్థాయిలో పనిచేస్తున్నారు. ప్రజల సంక్షేమమే లక్ష్యంగా ప్రతి అంశాన్ని సమగ్రంగా పరిశీలిస్తున్నట్లు స్థానికులు తెలిపారు. వైస్ చైర్పర్సన్ జూపల్లి రమేష్ బాబు కూడా ప్రజలతో కలిసి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నారు. సెలవు దినాన కూడా సేవలందిస్తూ అధికారులతో సమన్వయం చేస్తూ పనిచేశారు. ముఖ్యంగా విద్యుత్ సమస్యలపై వెంటనే స్పందించి విద్యుత్ శాఖ అధికారుల తో స్వయంగా చరవాణి ద్వారా మాట్లాడి సమస్యను పరిష్కరించడం ప్రజల్లో విశ్వాసాన్ని పెంచింది. ఇక ఒకటో వార్డు కౌన్సిలర్ అభ్యర్థి దేరంగుల ప్రసాదు ప్రజల మధ్య ఉండి సమస్యలను గుర్తిస్తూ పరిష్కార దిశగా కృషి చేస్తున్నారు. "ప్రజలతో కలిసి ప్రజల కోసం" అనే భావనతో సేవ చేయాలనే సంకల్పంతో ముందుకు సాగుతున్నారు. ప్రజల అవసరాలకు వెంటనే స్పందిస్తూ మాటలకే పరిమితం కాకుండా పనుల ద్వారా సేవలు అందిస్తున్న నాయకత్వంపై వార్డు ప్రజలు అభినందనలు వ్యక్తం చేస్తున్నారు.

# అయ్యప్ప ఆలయ అభివృద్ధికి 3 లక్షల విరాళం



ఇల్లంతకుంట మార్చి 1 తెలంగాణ పత్రిక

ఇల్లంతకుంట మండల కేంద్రంలోని శ్రీ హరి హర పుత్ర అయ్యప్ప స్వామి దేవాలయం అభివృద్ధికి గాను జి ఎస్ ఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో చింతలకుంట వాస్తవ్యులు శ్రీ గడ్డం సచ్చిందర్ రెడ్డి, శ్రీమతి రమాదేవి దంపతులు దేవాలయంలో ధ్వజస్తంభానికి ఇత్తడి లోహంతో తయారు చేయనున్న తొడుగు నిర్మాణానికి 3 లక్షల రూపాయలు చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆలయ అభివృద్ధికి తమ వంతు సహకారం అందించడం ఆనందంగా ఉందన్నారు. భక్తుల సహకారంతో దేవాలయం మరింత అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో ట్రస్ట్ కార్యదర్శి గడ్డం జీవన్ రెడ్డి అయ్యప్ప స్వామి గుడి కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# నిమ్స్‌లో చికిత్స పొందుతున్న రోగికి ఎల్ఓసీ అందజేసిన ఎమ్మెల్యే

ఇల్లంతకుంట, మార్చి 1 తెలంగాణ పత్రిక



ఇల్లంతకుంట మండలంలోని జంగారెడ్డి పల్లి గ్రామానికి చెందిన విలాసాగరం కృష్ణ కుమారుడు అనారోగ్యంతో బాధపడుతూ ప్రస్తుతం నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. వైద్య ఖర్చులు అధికంగా ఉండటంతో కుటుంబ సభ్యులు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ నేపథ్యంలో స్థానిక గ్రామ నాయకుల సూచన మేరకు కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షుడు ఇప్ప సుధాకర్ రెడ్డి ఆధ్వర్యంలో మానకొండూర్ నియోజకవర్గ శాసన సభ్యులు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణను కలిసి సమస్య వివరించారు. విషయాన్ని తెలుసుకున్న ఎమ్మెల్యే వెంటనే స్పందించి బాధితుడికి రూ.2,50,000ల ఎల్ఓసీ (లెటర్ ఆఫ్ క్రెడిట్) మంజూరు చేసి అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పేద ప్రజల ఆరోగ్య సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం అండగా ఉంటుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షుడు ఇప్ప సుధాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రైతు భరోసా నిధులు విడుదల చేయాలి

ఇల్లంతకుంట, మార్చి 1 తెలంగాణ పత్రిక



రాష్ట్ర ప్రభుత్వం రైతు భరోసా నిధుల విడుదలలో ఆలస్యం చేయడం దురదృష్టకరమని మేకల మల్లేశం విమర్శించారు. ఈ సీజన్‌తో కలిపి వరుసగా నాలుగు విడతలు నిధులు విడుదల కాకపోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా సుమారు 70 లక్షల మంది రైతులు పెట్టుబడి సహాయం కోసం ఎదురుచూస్తున్నారని పేర్కొన్నారు. మూడు ఎకరాల రైతులకు సుమారు రూ.72 వేల వరకు బకాయిలు పేరుకుపోయాయని తెలిపారు. మొత్తం రాష్ట్రంలో రూ.15 వేల కోట్లకు పైగా రైతుల సొమ్ము ప్రభుత్వం వద్ద నిల్వలో ఉందని ఆరోపించారు. ఎన్నికల సమయంలో రైతులకు అండగా ఉంటామని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పుడు ఆ హామీలను అమలు చేయడంలో విఫలమైందని మండిపడ్డారు. వెంటనే రైతు భరోసా నిధులు విడుదల చేసి రైతులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు.

## సీఎస్ఐ చర్చి ఘన సన్మానం

- ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యం: వైస్ చైర్మన్ రేణుక చిరు



సదాశివపేట,మార్చి 1 (తెలంగాణ పత్రిక)

సదాశివపేట పట్టణంలోని సీఎస్ఐ చర్చి సంఘం ఆధ్వర్యంలో నూతనంగా ఎన్నికైన మున్సిపల్ వైస్ చైర్మన్ రేణుక చిరు, కౌన్సిలర్లు అరుణ్ కుమార్, నర్సింలుకు ఘనంగా సన్మానం నిర్వహించారు. ఈ సందర్భంగా వైస్ చైర్మన్ రేణుక చిరు మాట్లాడుతూ, పట్టణ ప్రజలు ఎదుర్కొంటున్న ఏ సమస్య అయినా తమ దృష్టికి తీసుకువస్తే వెంటనే పరిష్కరించేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ప్రజల సేవే తమ ప్రధాన లక్ష్యమని, అన్ని వర్గాలను కలుపుకొని అభివృద్ధి కార్యక్రమాలు ముందుకు తీసుకెళ్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాస్టర్ గిరి ప్రసాద్, సుధాకర్, ప్రభు, నాగయ్య, శేఖర్, రాజు, సుందర్, ఏసు, సామిల్, శంకరయ్య, సత్యం, కుమార్, కృష్ణ, శీను, సురేష్, తదితరులతో పాటు స్త్రీల మైత్రి సభ్యులు, సీఎస్ఐ చర్చి సంఘం సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొని అభినందనలు తెలిపారు. సన్మాన కార్యక్రమం ఆధ్యాత్మిక వాతావరణంలో, సౌహార్దభావాలతో ఘనంగా సాగింది.

## స్వయంభూ శ్రీ రామ లక్ష్మణ ఆలయంలో చోరీ



తెలంగాణ పత్రిక మార్చ్ 1.బోధన్ మండలం.

నిజామాబాద్ జిల్లా బోధన్ పట్టణంలోని 14వ వార్డు రైల్వే స్టేషన్ ప్రాంతంలో ఉన్న స్వయంభూ శ్రీ రామ లక్ష్మణ మందిరంలో చోరీ ఘటన చోటు చేసుకుంది. గుర్తు తెలియని వ్యక్తులు ఆలయంలోని వెండి హుండీని పగుల గొట్టి అందులోని నగదును దోచుకెళ్లినట్లు తెలుస్తోంది. అలాగే ఆలయంలో ఉన్న బీరువాను కూడా పగలగొట్టినట్లు సమాచారం. ఈ ఘటనపైఆలయ నిర్వాహకులు బీజేపీ పట్టణ అధ్యక్షులు పసుపులేటి గోపి కిషన్ తక్షణమే పట్టణ సీఐ కి రాత పూర్వకంగా ఫిర్యాదు చేశారు. ఘటన స్థలాన్ని పరిశీలించిన పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. నిందితులను త్వరలోనే పట్టుకుంటామని సీఐ వెంకట్ నారాయణ హామీ ఇచ్చారు. ఈ ఘటనతో ప్రాంతీయ భక్తుల్లో ఆందోళన వ్యక్తమవుతోంది. ఆలయాల భద్రతపై పోలీసులు కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. ఈ కార్య క్రమంలో ఆలయ కమిటీ, బిజెపి పట్టణ అధ్యక్షులు పసుపులేటి గోపి కిషన్, కాలనీవాసులు కిరణ్, అంజి, కృష్ణ , కన్నుగౌడ్, విగ్నేష్, తిలక్, తేజ, హరి, శంకర్, శ్రీనివాస్, సాయి, శేకర్, రాజన్న రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా పరిధిలో పోలీస్ యాక్ట్ అమలు:జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే.

సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, మార్చి 01, తెలంగాణ పత్రిక



శాంతి భద్రతలను దృష్టిలో వుంచుకొని పోలీస్ యాక్ట్ 1861 ప్రకారం నెల రోజుల (మార్చ్ 1వ తేది నుండి 31 వరకు) పాటు జిల్లా వ్యాప్తంగా పోలీసు యాక్ట్ అమలులో ఉంటుందని జిల్లా ఎస్పీ తెలిపారు.దీని ప్రకారం పోలీసు అధికారుల అనుమతి లేకుండా ఎలాంటి ధర్నాలు,రాస్తా రోకోలు, నిరసనలు, ర్యాలిలు, పబ్లిక్ మీటింగ్‌లు, సభలు, సమావేశాలు నిర్వహించరదాని, నిబంధనలకు విరుద్ధిదంగా డి.జే వినియోగించారాదని తెలిపారు. శాతి భద్రతలకు భంగం కలిగించే విధంగా, ప్రభుత్వ ఆస్తులకు నష్టం కల్గించే చట్ట వ్యతిరేక కార్యక్రమాలు చేపట్టరాదని సూచిం చారు.కాబట్టి జిల్లా ప్రజలు పోలీసు వారికి ఇట్టి విషయంలో సహకరించాలని శాంతిభద్రతల పరిరక్షణకు నిరంతరం శ్రమిస్తున్న పోలీసులకు అన్ని వర్గాల ప్రజలు సహకారం అందించాలని సూచించారు.

# అనంతారంలో ఉచిత వైద్య శిబిరం





- 300 మందికి పరీక్షలు ఉచితంగా మందుల పంపిణీ

ఇల్లంతకుంట, మార్చి 1 తెలంగాణ పత్రిక

ఇల్లంతకుంట మండలంలోని అనంతారం గ్రామంలో ఆదివారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. గ్రామ సర్పంచ్ వొల్లాల రజిత వెంకటేశం ఆధ్వర్యంలో, గ్రామపంచాయతీ పాలకవర్గం సహకారంతో గ్రామపంచాయతీ కార్యాలయంలో ఈ శిబిరాన్ని ఏర్పాటు చేశారు.కరీంనగర్‌కు చెందిన అపెక్స్ మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రి , ఆద్య చిల్డ్రన్స్ ఆసుపత్రి వైద్య బృందం శిబిరంలో పాల్గొని సేవలు అందించారు. డాక్టర్లు ఎండి అల్మాస్ తాలిబ్, ఎండి భరత్ గ్రామస్థులకు వైద్య పరీక్షలు నిర్వహించారు.ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు కొనసాగిన ఈ శిబిరంలో సుమారు 300 మందికి ఈసీజీ, రక్తంలో చక్కెర పరీక్ష, రక్తపోటు పరీక్ష తదితర ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. అవసరమైన వారికి ఉచితంగా మందులను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామ ప్రజల ఆరోగ్యం తమకు అత్యంత ప్రాధాన్యమని తెలిపారు. ప్రతి ఒక్కరూ తరచుగా ఆరోగ్య పరీక్షలు చేయించుకోవడం ద్వారా వ్యాధులను ముందుగానే గుర్తించి నివారించుకోవచ్చన్నారు. అవసరమైనప్పుడు వెంటనే వైద్యులను సంప్రదించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ కదం జయంత్, వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

## ఆరె సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడుగా ఒలిగె నర్సింగారావు ఏకగ్రీవం



నర్సంపేట మార్చి తెలంగాణ పత్రిక



ఆరె కులస్తుల సంక్షేమ సంఘం వరంగల్ జిల్లా అధ్యక్షులుగా దుగ్గొండి మండలం రేకంపల్లి గ్రామానికి చెందిన ఒలిగే నర్సింగా రావు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. శనివారం దుగ్గొండి మండలంలోని గిర్నిబావి లో గల వందన గార్డెన్లో ఆరె కులస్తుల వరంగల్ జిల్లా స్థాయి సమావేశం జరిగింది. ఈ నేపథ్యంలో వరంగల్ జిల్లా అధ్యక్షుడు ఇంగ్లీ శివాజీ అధ్యక్షతన నూతన జిల్లా కమిటీ ఎన్నిక నిర్వహించగా ముఖ్య అతిథులుగా రాష్ట్ర అధ్యక్షులు చెట్టుపెల్లి శివాజీ హాజరై నూతనంగా ఎన్నికైన జిల్లా కమిటీని ప్రకటించారు. ఆరె సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులుగా ఒలిగే నర్సింగారావు, గౌరవ అధ్యక్షుడు గుండెకారి రవీందర్ రావు ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ప్రకటించారు. ఈ సందర్భంగా నూతన జిల్లా అధ్యక్షుడు ఒలిగే నర్సింగారావు మాట్లాడుతూ ఆరె కులస్తుల ఐక్యత, అభివృద్ధి కోసం పాటుపడతానని తెలిపారు. రాజకీయాల కతీతంగా ఆరె కుల సంక్షేమమే ధ్యేయంగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. వరంగల్ జిల్లా పరిధిలోని అన్ని మండలాలలోని ఆరె కులస్తులకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా చూస్తానన్నారు. తన ఎన్నికకు కృషిచేసిన రాష్ట్ర అధిష్టానానికి, సహకరించిన వివిధ మండలాల కుల పెద్దలకు నర్సింగారావు ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కన్వీనర్ జండా రాజేశ్వరరావు, రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు మోర్తాల చందర్ రావు, ఉద్యమ కమిటీ చైర్మన్ సోమిడి అంజన్ రావు, కొడగాని నరసింహరావు, రాష్ట్ర ఉపాధ్యక్షులు గుండెకారి రంగారావు, హింగే భుజంగర్ రావు, జిల్లా గౌరవ అధ్యక్షుడు సుకినే రాజేశ్వర్ రావు, మండల అధ్యక్షుడు లాండే రమేష్, కుసుంబా బాబురావు, ధూమాల సుధాకర్ రావు, డోలే చిన్ని,పకిడే బాబురావు, తదితరులు పాల్గొన్నారు.

# "వేద" ఆస్పత్రి ఫ్రీ క్యాంప్ సక్సెస్





- పెద్ద సంఖ్యలో హాస్పిటల్ కు పేషంట్స్
- తగు వైద్యం చేసిన డాక్టర్లు సాయి నేత్ర నిఖిత దంపతులు

హుజురాబాద్ మార్చి 01 (తెలంగాణ పత్రిక)

జమ్మికుంట పట్టణంలోని వీణవంక రోడ్డు ఎస్బీఐ బ్యాంకు పక్కన 'వేద' కంటి, చెవి, ముక్కు, గొంతు ఆస్పత్రిలో ఆదివారం ఫ్రీ క్యాంప్ నిర్వహించారు. ఈ శిబిరానికి విశేష స్పందన ప్రజల నుంచి వచ్చింది. కంటి, చెవి, ముక్కు, గొంతు సమస్యలున్న వారికి ఉచితంగా ఓపీ చూసారు. సదరు ఆస్పత్రి డాక్టర్లు, నేత్ర వైద్య నిపుణులు డాక్టర్ టి.వెంకట్ సాయి నేత్ర ఎంబీబీఎస్ ఎంఎస్(ఆప్తమాలజీ), చెవి, ముక్కు, గొంతు వైద్య నిపుణులు డాక్టర్ ఎస్.నిఖిత దంపతులు క్యాంపులో పాల్గొన్నారు. కండ్లు ఎర్ర గా కావడం, కంటిలో నుంచి నీరు కారడం, గ్లకోమా, క్యాటరాక్ట్ వంటి తదితర సమస్యలున్న వారిని చూసి.. తగు ట్రీట్ మెంట్ ఇచ్చామని సాయి నేత్ర తెలిపారు. చెవి నొప్పి, చెవి అనారోగ్య సమస్యలు, ఎలర్జీ, వంటి అనారోగ్య సమస్యలున్న వారికి తగు ట్రీట్ మెంట్ ఇచ్చామని చెవి, ముక్కు, గొంతు వైద్య నిపుణులు డాక్టర్ ఎస్.నిఖిత పేర్కొన్నారు. ఈ క్యాంపు లో సుమారు 200 మంది వరకు ప్రజలు పాల్గొన్నారు.

# కోతుల బెడద నివారణకు వినూత్న ప్రయత్నం

- భీమారం గ్రామంలో 'కొండెంగ' ఫ్లెక్సీల ఏర్పాటు

భీమారం తెలంగాణ పత్రిక మర్చి 1




భీమారం మండల కేంద్రంలో గత కొంతకాలంగా కోతుల బెడద విపరీతంగా పెరిగిపోయింది. గుంపులు గుంపులుగా వస్తున్న కోతులు ఇళ్లపైకి చేరుతూ సామాన్లను పాడుచేయడమే కాకుండా, గ్రామస్థులపై దాడులకు తెగబడుతుం డటంతో ప్రజలు తీవ్ర భయాందోళనకు గురవుతున్నారు. ఈ సమస్యను పరిష్కరించేందుకు గ్రామ సర్పంచ్ చెక్కపల్లి స్వాతి సంజీవ్ ఒక వినూత్న ఆలోచనతో ముందుకు వచ్చారు. కోతులు సాధారణంగా కొండెంగలను చూసి భయపడతాయనే ఉద్దేశంతో, గ్రామంలోని వీధులు మరియు కోతుల సంచారం ఎక్కువగా ఉన్న ప్రాంతాల్లో కొండెంగల చిత్రాలతో కూడిన పెద్ద పెద్ద ఫ్లెక్సీలను ఏర్పాటు చేయించారు. సర్పంచ్ స్వాతి సంజీవ్ మాట్లాడుతూ: "గ్రామస్థులు కోతుల వల్ల పడుతున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని, ప్రాథమికంగా ఈ ఫ్లెక్సీలను ఏర్పాటు చేశాం అని తెలియజేసారు. ప్రజల రక్షణే మాకు ముఖ్యం. సర్పంచ్ తీసుకున్న ఈ వినూత్న నిర్ణయం పట్ల గ్రామస్థులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# ఇందిరమ్మ ఇంటి నూతన గృహ ప్రవేశానికి హాజరైన ప్రణవ్

- ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం చరిత్రలో ఒక మైలురాయి.
- త్వరలో మరిన్ని ఇందిరమ్మ ఇళ్లు మంజూరు.
- అప్పుడు ఇప్పుడు ఎప్పుడైనా కాంగ్రెస్ వల్లే పేద వారి సొంతంటి కల నెరవేరుతుంది.

హుజురాబాద్ మార్చి 01 (తెలంగాణ పత్రిక)



పేద వారి సొంతంటి కల కేవలం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యం అవుతుందని, ఇప్పటికే మొదటి దశలో నియోజకవర్గానికి 3,500 ఇళ్లులు మంజూరు అయ్యాయని రానున్న రోజుల్లో మరిన్ని ఇళ్లు కేటాయించి అర్హులైన అందరికి ఇల్లు కేటాయిస్తామని హుజూరాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ అన్నారు.ఆదివారం రోజున జమ్మికుంట మండల పరిధిలోని మడిపల్లి గ్రామంలో కొమ్ము స్వప్న-రమేష్ లబ్ధిదారుని ఇందిరమ్మ ఇంటి గృహ ప్రవేశ కార్యక్రమానికి ఆయన స్థానిక కాంగ్రెస్ నాయకులతో హాజరయ్యారు.ఈ సందర్భంగా లబ్ధిదారున్ని శాలువాతో ఘనంగా సన్మానించారు ప్రణవ్.అనంతరం ఆయన మాట్లాడుతూ పదేళ్లలో బిఆర్ఎస్ పార్టీ ఒక్క ఇంటిని కూడా నిరుపేదలైన వారికి అందజేయలేదని,కనీసం కట్టిన ఇళ్లను కూడా పంచలేదని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ అంటే పేదల పార్టీ అని రానున్న రోజుల్లో మరిన్ని ఇళ్ల కేటాయింపుకు ముఖ్యమంత్రి,మంత్రుల సహకారంతో మరిన్ని ఎక్కువ ఇల్లులు నియోజకవర్గానికి మంజూరు అయ్యేలా కృషి చేస్తాననీ అన్నారు.ఈ కార్యక్రమంలో మడిపల్లి గ్రామ సర్పంచ్ మ్యాకమల్ల తిరుమల-వెంకటేష్,మార్కెట్ డైరెక్టర్ సదానందం, మాజీ ఎంపీపీ నేరేళ్ల రాజమల్లు గౌడ్,వార్డు సభ్యులు,సీనియర్ కాంగ్రెస్ నాయకులు, గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# కామారెడ్డిలో మాదిగ అమరవీరుల దినోత్సవం

- పద్మశ్రీ మందకృష్ణ స్ఫూర్తితో నివాళులు

కామారెడ్డి, మార్చి 1 ( తెలంగాణ పత్రిక పట్టణ ప్రతినిధి )



కామారెడ్డి జిల్లా మున్సిపల్‌లోని అంబేద్కర్ విగ్రహం ముందు మాదిగ అమరవీరులకు నివాళులర్పించారు. పద్మశ్రీ మందకృష్ణ మాదిగ గారు 1994లో ప్రారంభించిన మాదిగ రిజర్వేషన్ పోరాట సమితిలో అమరులైన మాదిగ బిడ్డల స్మృతార్థం చేస్తూ, ప్రతి సంవత్సరం మార్చి 1న అమరవీరుల దినోత్సవాన్ని ఘనంగా జరుపుకుంటున్నారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సేవా సమితి ఇంటర్నేషనల్ కామారెడ్డి జిల్లా అధ్యక్షులు భూపతి గారు ప్రధాన అతిథిగా పాల్గొని నివాళులర్పించారు. ఎంఆర్పిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బట్ట వెంకట రాములు, కామారెడ్డి జిల్లా సీనియర్ నాయకులు కొత్తల్ల యాదగిరి, కామారెడ్డి మండలం ఉపాధ్యక్షులు శైలేష్, జిల్లా మహిళా అధ్యక్షురాలు సత్తి గారి లక్ష్మి, రాజంపేట మండలం రేణుక మరియు తదితరులు పాల్గొన్నారు.కార్యక్రమంలో మాట్లాడిన నాయకులు, మాదిగ సమాజ పోరాటాల స్ఫూర్తిని కొత్త తరాలకు చేరవేయాలని, రిజర్వేషన్ హక్కుల కోసం చేసిన త్యాగాలను గుర్తుంచుకోవాలని పిలుపునిచ్చారు. స్థానికులు భారీ సంఖ్యలో పాల్గొని, అమరవీరులకు పూలమాలలు వేసి నివాళు లర్పించారు.

# నోటీసులకే పరిమితమా.. చర్యలు శూన్యమేనా

- పరిశ్రమల వెనుక ఉన్న 'అదృశ్య' హస్తం ఎవరిది?

భిక్కనూరు మార్చి 01 ( తెలంగాణ పత్రిక మండల ప్రతినిధి )




నిబంధనలకు విరుద్ధంగా వెలిసిన కట్టడాలు, అనుమతులు లేని నిర్మాణాలు.. వెరసి ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్న పరిశ్రమలపై అధికారులు ఎందుకు మెతక వైఖరి అవలంబిస్తున్నారనేది ఇప్పుడు మిలియన్ డాలర్ల ప్రశ్నగా మారింది. ముఖ్యంగా జెన్ అబ్సార్షన్ పరిశ్రమ విషయంలో అధికారులు కేవలం నోటీసులతోనే సరిపెట్టడం వెనుక ఉన్న అంతర్యం ఏమిటని స్థానిక ప్రజలు నిలదీస్తున్నారు. పరిశ్రమ మీద చర్యల విషయంలో ప్రశ్నార్థకంగా మారిన అధికారుల తీరు అనుమతి లేని కట్టడాలను కూల్చివేసే అధికారం స్పష్టంగా ఉన్నప్పటికీ, యంత్రాంగం ఎందుకు వెనకడుగు వేస్తోంది అనేది తెలియాలి భయపడుతున్నారా లేక ఎవరిదైనా ఒత్తిడి ఉందా నిబంధనలు అతిక్రమించినా ఆ పరిశ్రమ మీద చర్యలు తీసుకోకుండా అడ్డుపడుతున్న ఆ 'రాజకీయ' లేదా 'ఆర్థిక' శక్తి ఏది? ముందస్తు ఒప్పందాలా ఏమైనా ఉన్నాయా. ప్రస్తుతం నోటీసులు ఇచ్చి కాలయాపన చేసి, లోపాయికారిగా తర్వాత అనుమతులు ఇప్పించే ప్రయత్నాలు జరుగుతున్నాయా? అనేది ప్రజల అతిపెద్ద సందేహం.

### కంటితుడుపు చర్యలు...

కేవలం ప్రజల ఆగ్రహాన్ని చల్లార్చడానికి నామమాత్రపు నోటీసులు ఇచ్చి, క్షేత్రస్థాయిలో ఎటువంటి చర్యలు చేపట్టకపోవడం ప్రజలను మభ్యపెట్టడమేనని మేధావులు విమర్శిస్తున్నారు. అలాగే మరొక పరిశ్రమ ఎంఎస్ఎన్ 47 బ్లాక్‌లపై రీ-సర్వే డిమాండ్ మరోవైపు బలంగా వినిపిస్తుంది. ఎంఎస్ఎన్ పరిశ్రమకు సంబంధించిన 47 బ్లాక్‌లపై కూడా తీవ్ర దుమారం రేగుతోంది. ఈ కట్టడాలకు సంబంధించి కూడా సమగ్రమైన రీ-సర్వే నిర్వహించాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. మరి రీ సర్వే చేస్తారా లేక మమః అనిపిస్తారా వేచి చూడాలి.

### ప్రజల ప్రధాన ఆరోపణలు:

"కాగితం పై చూపించిన అనుమతులు ఒకలా ఉన్నాయి, క్షేత్రస్థాయిలో జరిగిన నిర్మాణాలు మరోలా ఉన్నాయి. అనుమతులు పొందిన దానికంటే అదనంగా, నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణాలు చేపట్టారు." అని ప్రజల అతి పెద్ద సందేహం.

### సమాధానం లేని ప్రశ్నలు.. సందిగ్ధంలో ప్రజలు

పరిశ్రమల నుండి వెలువడే కాలుష్యం ఒకవైపు, నిబంధనలు లేని నిర్మాణాలు మరోవైపు వెరసి ప్రజల మదిలో ఎన్నో ప్రశ్నలు మెదులుతున్నాయి. అధికారులు ఇప్పటికైనా స్పందించి కేవలం కాగితాలకే పరిమితం కాకుండా, అక్రమ నిర్మాణాలపై ఉక్కుపాదం మోపుతారో లేదో వేచి చూడాలి. ప్రజల ప్రాణాల కంటే పరిశ్రమల లాభాలే అధికారులకు ప్రాధాన్యమా? ఉన్నతాధికారులు దీనిపై స్పష్టత ఇవ్వాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

# 12 వ వార్డు కౌన్సిలర్ పులిమామిడిమమత రాజులను సన్మానించిన పోల శ్రీనివాస్ మిత్ర బృందం

సదాశివపేట మార్చి 1 (తెలంగాణ పత్రిక )



సదాశివపేట పట్టణంలోని గురునగర్ కాలనీలో తెలంగాణ రాష్ట్ర కంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్ (సీపీఎస్ )అంతము - మన పంతము )ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పోల శ్రీనివాస్ గారు, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పులిమామిడి రాజు మరియు ఇటీవల మున్సిపల్ ఎన్నికల్లో 12వ వార్డు నుండి గెలిచినటువంటి వారి సతీమణి శ్రీమతి.పులిమామిడి మమతను కలిసి వారిని శాలువాతో సన్మానించి, హార్థిక శుభాకాంక్షలు తెలియజేశారు. ఇట్టి సందర్భంగా పోల శ్రీనివాస్ మాట్లాడుతూ రానున్న రోజులలో మీరు ఉన్నత స్థాయికి వెళ్లాలని మనస్ఫూర్తిగా ఆశిస్తున్నానని రాజు గారికి తెలియపరిచారు. మీరు చేసిన సేవలను సంగారెడ్డి నియోజకవర్గ ప్రజలందరూ మర్చిపోలేరని అన్నారు. అదేవిధంగా సదాశివపేట పట్టణంలో ఉండేటువంటి టీచర్స్‌కి మీటింగ్స్ ఏర్పాటు చేసుకొనుటకుగాను ఎటువంటి భవనం లేదని వారికి తెలియపరిచారు. అందుకోసం సదాశివపేట పట్టణంలో ఉండేటటువంటి ఉపాధ్యాయుల కొరకు టీచర్స్ భవనం కట్టుకునేందుకుగాను గవర్నమెంట్ పక్షాన ఒక స్థలాన్ని ఏర్పాటు చేయుటకు కృషి చేయాలని పోల శ్రీనివాస్ పులిమామిడి రాజుకు విజ్ఞప్తి చేశారు. ఇట్టి విషయానికి పులిమామిడిరాజు స్పందించి అవకాశం ఉంటే ఖచ్చితంగా ప్రభుత్వంతో మాట్లాడి స్థలాన్ని ఇప్పించడానికి కృషి చేస్తానని వారికి తెలియజేశారు. ఇట్టి కార్యక్రమంలో వారి మిత్రులు విజయ్ కుమార్, సోమ శంకర్ మరియు పి. ఎం. ఆర్ యువసేన నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం.



కోదాడ , మార్చి01(తెలంగాణ పత్రిక):

నాలుగు దశాబ్దాల క్రితం విడిపోయిన పూర్వ విద్యార్థులు మళ్ళీ కలిశారు. చిన్ననాటి జ్ఞాపకాలను నెమరువేసుకుంటూ ఆత్మీయ ఆలింగనాలతో మురిసిపోయారు. 1981- 82 కోదాడ జడ్పీ గర్ల్స్ హైస్కూల్లో పదవ తరగతి చదువుకున్న పూర్వ విద్యార్థులు ఆదివారం కోదాడ పట్టణంలోని ఒక ఫంక్షన్ హాల్లో పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఘనంగా నిర్వహించారు. సూర్యాపేట జిల్లా గ్రంథాలయ చైర్మన్ వంగవీటి రామారావు, జిల్లా గ్రంథాలయ కార్యదర్శి బాలమ్మ ల అధ్యక్షతన జరిగిన ఈ వేడుకలో పాత రోజులను గుర్తు చేసుకుంటూ విద్యార్థులు సందడిగా గడిపారు. చదువుకున్న నాటి అల్లరి, స్నేహం ఇప్పటికీ తమ మనసుల్లో పదిలంగా ఉన్నాయని వారు పేర్కొన్నారు. నేటి యాంత్రిక జీవనంలో పాత స్నేహితులను కలుసుకోవడం మనసుకి ఎంతో ఉల్లాసాన్ని ఇస్తుందన్నారు. స్నేహితుల మధ్య ఉన్న ఈ అనుబంధం నేటి తరానికి స్ఫూర్తిదాయకమని కొనియాడారు.

## రాష్ట్ర కన్వీనర్‌గా నియామకం పై కృతజ్ఞతలు తెలిపిన మరపాక రమేష్ కుమార్



కొత్తగూడెం ఆర్ సి మార్చి 01( తెలంగాణ పత్రిక)

తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ లీగల్ సెల్, మానవ హక్కులు & ఆర్‌టీఐ విభాగ రాష్ట్ర కన్వీనర్‌గా నియమితులైన మరపాక రమేష్ కుమార్ కృతజ్ఞతలు తెలిపారు. తన నియామక సందర్భంగా నిరంతరం ప్రోత్సాహం అందించిన వరంగల్ రాము అన్న, రాజు నాయక్ అన్న, టీపీసీసీ రాజ్యాంగ పరిరక్షణ కమిటీ రాష్ట్ర సభ్యుడు జె.బి. శౌరి అన్న, రఘు, ఎన్ఎస్‌యూఐ నాయకుడు ఉస్మాన్, వాగబోయిన రామన్న, కాశీ తదితరులకు ఆయన హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. తమ సానుభూతి, విశ్వాసం తన పై మరింత బాధ్యత ను పెంచిందని పేర్కొన్న ఆయన, న్యాయం మరియు నిబద్ధతతో సమాజ సేవలో ముందుండాలని సంకల్పం వ్యక్తం చేశారు. ఈ బాధ్యతను మరింత కట్టుబాటుతో, సంకల్పంతో నిర్వర్తిస్తానని తెలిపారు. సమాజానికి న్యాయం అందించడంలో ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని, అందరం ఐక్యంగా నిలబడి శక్తివంతమైన భవిష్యత్తు కోసం కలిసి పనిచేద్దామని మరపాక రమేష్ కుమార్ పిలుపునిచ్చారు.

## ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశం లో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు



కామారెడ్డి, మార్చి 1, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

ఇల్లు లేని నీరుపేదలకు అండగా ఉండేందుకే కాంగ్రెస్ ప్రభుత్వం 5 లక్షల రూపాయలను అందిస్తుందని కామారెడ్డి జిల్లా దోమకొండ మాజీ జెడ్పిటిసి సభ్యుడు తీగల తిరుమల గౌడ్. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు అనంతరెడ్డి లు అన్నారు. మండలంలోని చింతమాను పల్లి గ్రామంలో నీల లక్ష్మీ -నవీన్ కు చెందిన ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎప్పటికీ పేదల పక్షాన ఉంటుందన్నారు. ఇల్లు లేని నిరుపేదలు ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకుంటున్నారని వివరించారు. రాష్ట్ర ప్రభుత్వ సలహా దారుడు షబ్బీర్ అలీ ఆదేశానుసారం తాము ఈ గృహ ప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్నట్లు వారు చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి అబ్రబోయిన స్వామి. ముత్యంపేట సర్పంచ్ అక్షర శ్రీనివాస్. డైరెక్టర్ గోపాల్ రెడ్డి, సీతారాశీ మధు. శంకర్ రెడ్డి, సంజీవరెడ్డి,శేఖర్, లావణ్య, బాలమణి, షమ్మీ బాల్ నర్సు సాత్రా రాజు.తో పాటు పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా లబ్ధిదారుడైన నీల లక్ష్మీ నవీన్ కుటుంబానికి కాంగ్రెస్ నాయకులు బట్టలు పెట్టి గౌరవించారు.

## ఏడుపాయల వన దుర్గ భవాని దర్శనం చేసుకున్న

**– రిజిస్ట్రార్ ఆఫ్ కోఆపరేటివ్ సొసైటీస్ కమీషనర్ రాహుల్ రాజ్**



మెదక్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) 01 మార్చి

రిజిస్ట్రార్ ఆఫ్ కోఆపరేటివ్ సొసైటీస్ కమీషనర్ రాహుల్ రాజ్ ఏడుపాయల వన దుర్గ భవాని మాత అమ్మవారి నీ కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు ఆలయ కార్యనిర్వహణ అధికారి అర్చకులు ఆలయ మర్యాదలతో ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం అమ్మవారి దర్శన భాగ్యం కల్పించి తీర్థ ప్రసాదాలు అందించారు. ఈ సందర్భంగా రిజిస్టర్ కోఆపరేటివ్ సొసైటీ కమిషనర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ మెదక్ జిల్లా ఏడుపాయల వనదుర్గ భవాని అమ్మవారి ఆలయం ఎంతో చారిత్రాత్మక ఆలయంగా ప్రసిద్ధికెక్కిందని, భక్తులు అధిక సంఖ్యలో అమ్మవారి దర్శనానికి విచ్చేస్తారని భక్తుల కోరిన కోరికలు తీర్చే కొంగు బంగారంగా విరాజిల్లుతుందని మహిమాన్విత వన దుర్గ భవాని అమ్మవారి ఆశీస్సులతో జిల్లాలో ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని ఈ సందర్భంగా కమిషనర్ ఆకాంక్షించారు.

## ఇసుక అక్రమ రవాణాను అడ్డుకున్న సర్పంచ్ కుమారుని పై దాడి..

తెలంగాణ పత్రిక. ప్రెస్ రిపోర్టర్ మోహన్ బోధన్ మండలం. ఫిబ్రవరి 1..



నిజాంబాద్ జిల్లా బోధన మండలంలోని కండగావ్ గ్రామంలో అక్రమ ఇసుక రవాణా అడ్డుకున్నందుకు కండగావ్ గ్రామ సర్పంచ్ కుమారుడు శుభం పటేల్ గత వారం రోజుల నుండి అక్రమ రవాణా ఇసుక విషయంలో రాత్రి కిరణ్ పటేల్ శుభం పాటిల్ ఇద్దరి మధ్య ఘర్షణ జరిగింది ఇసుకను రాత్రి సమయంలో మహారాష్ట్రకు తరలిస్తున్నారు సర్పంచ్ కుమారునికి మరియు కిరణ్ కి ఇద్దరి మధ్య టిఎండిసి ఇద్దరు వ్యక్తులు మరియు ఇద్దరు కానిస్టేబుళ్లు గొడవపడ్డ సమయంలో ఉన్నారు ఇట్టి విషయమై ఈరోజు బోధన్ రూరల్ పోలీస్ స్టేషన్కు వచ్చి కంప్లైంట్ ఇవ్వడం జరిగింది ఇసుక అక్రమ రవాణా ఆపడానికి సబ్ కలెక్టర్ గారికి కలెక్టర్ గారికి పోలీస్ శాఖ వారికి కోరుచున్నాను. రాత్రి రెండు గంటల సమయంలో ఇసుకను అక్రమంగా తరలిస్తున్నందుకు నేను అడ్డుకున్నందుకు నాపై బూతు మాటలు తిడుతూ సర్పంచ్ మీ అమ్మ నువ్వు కాదురా మీ ఇంట్లో నుంచి జొన్నలు అమ్ముకుంటున్నానా అంటూ నాపై దాడి చేశారు దయచేసి జిల్లా ఎస్పీ గారు ఈ విషయంపై కఠినమైన చర్య తీసుకోవాలని ఇసుక దందా ఆపివేయాలని

## మోర్మూర్ మల్లికార్జునస్వామిని దర్శించుకున్న మాజీ ఎంఎల్ఏ కోరుకంటి.

**– మల్లికార్జునస్వామి ఆశీస్సులు రామగుండం ప్రజలపై ఉండాలి.**





గోదావరిఖని, మార్చి 1( తెలంగాణ పత్రిక ప్రతినిధి)

గోదావరిఖని రామగుండం మండలం మోర్మూర్ గ్రామంలో మల్లికార్జున స్వామి ని దర్శించుకున్న అనంతరం మల్లికార్జున స్వామి దేవుడి ఆశీస్సులు రామగుండం ప్రజలపై ఉండాలని రామగుండం మాజీ ఎమ్మెల్యే పెద్దపల్లి జిల్లా బీ.ఆర్.ఎస్ పార్టీ అధ్యక్షుడు కోరుకంటి చందర్ అన్నారు. అదివారం అంతర్గాం మండలం మెర్మూర్ కోమురన్న జాతర శ్రీ మల్లికార్జున స్వామి వారి విగ్రహాల ప్రతిష్టాపన లో మాజీ ఎమ్మెల్యే పాల్గొన్నారు. స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రతి ఎటా ఎంతో ఘనంగా నిర్వహించే మెర్మూర్ కోమురన్న జాతరకు ఒక ప్రత్యేకత ఉందన్నారు. మల్లికార్జున స్వామి వారి దేవాలయం నిర్మాణం చేయడం సంతోషకరమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో టిఆర్ఎస్ పార్టీ శ్రేణులు కార్యకర్తలు గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# జోష్ నింపిన అల్ఫోర్స్ టైనీ టాట్స్ "వందన్"

కరీంనగర్ టౌన్, మార్చ్ 1(తెలంగాణ పత్రిక )

విద్యార్థులకు సాంస్కృతిక కార్యక్రమాల పట్ల అవగాహన ఉండాలని వాటిలో పాల్గొనడం ద్వారా ఒత్తిడి నుండి ఉపశమనం పొందుతారని ప్రొఫెసర్ కే.శ్రీనివాస్ , వైస్ ప్రిన్సిపాల్, జేఎన్టీయూహెచ్, కొండగట్టు, వడ్లూరి సరిత శ్రీనివాస్ , చైర్ పర్సన్, చొప్పదండి పరిపాలక సంఘం, అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి తో కలిసి స్థానిక వావిలాలపల్లిలోని అల్ఫోర్స్ స్కూల్ ఆఫ్ జెన్ నెక్స్ట్ మైదానంలో "వందన్" పేరుతో వేడుకగా నిర్వహించినటువంటి అల్ఫోర్స్ టైనిటాట్స్ వార్షికోత్సవ వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరై వారు మాట్లాడారు. ప్రారంభానికి ముందు వారు సరస్వతి మాత విగ్రహానికి పూజ కార్యక్రమాన్ని నిర్వహించి శాస్త్రోత్తంగా జ్యోతి ప్రజ్వలన చేసి వేడుకలను అట్టహాసంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు తరగతి గదిలో నేర్చుకున్న విషయాలను సమగ్రంగా విశ్లేషణాత్మకంగా సాధన చేయాలని తద్వారా విజయాలను సొంతం చేసుకోవచ్చని వారు అభిప్రాయపడ్డారు. నేటి పోటీ ప్రపంచంలో విద్యార్థులు చాలా కృషి చేయాలని మరియు తల్లిదండ్రుల ఆశయాలకు అనుగుణంగా విషయాల పట్ల విస్తృతంగా అవగాహనను పెంపొందించుకొని అగ్రగామిగా నిలవాలని వారు సూచించారు. యువత చెడు అలవాట్లకు బానిస కాకుండా చదువు పట్ల శ్రద్ధ వహించి ఉన్నతమైన స్థానాలలో స్థిరపడి సమాజానికి ఆదర్శంగా ఉండాలని వారు చెప్పారు. భారతదేశ సాంకేతిక రంగంలో అనేక విప్లవాత్మక అభివృద్ధి నమోదు చేస్తున్నదని మరియు వివిధ ఆవిష్కరణల ద్వారా భారతదేశానికి ప్రపంచ పటంలో ప్రత్యేకమైన స్థానం ఏర్పడుతున్నదని హర్షం వ్యక్తం చేస్తూ ప్రతి ఒక్క విద్యార్థి నూతన ఆవిష్కరణలకు ఆసక్తిని పెంపొందించుకోవాలని మరియు పుస్తక పఠనాన్ని అలవర్చుకొని విషయాల పట్ల పట్టు సాధించాలి. అల్ఫోర్స్ విద్యాసంస్థల్లో అవలంబిస్తున్నటువంటి విద్యా విధానాలు చాలా ప్రశంసనీయ మైనవని ప్రత్యేకంగా నరేందర్ రెడ్డి విద్యార్థుల భవిష్యత్తుకై ప్రత్యేక ప్రణాళికను రూపొందించడమే కాకుండా వాటిని తప్పకుండా అమలు పరచడం ద్వారా నేడు అల్ఫోర్స్ విద్యా సంస్థలు తెలంగాణ విద్యారంగానికి తలమానికం అయినావని చెప్పడంలో ఎటువంటి సందేహం లేదని స్పష్టం చేశారు.విద్యాసంస్థల అధినేత డాక్టర్



వి.నరేందర్ రెడ్డి గారు మాట్లాడుతూ విద్యార్థులకు సాంస్కృతిక కార్యక్రమాల పట్ల విస్తృతంగా అవగాహన కలిగి ఉండాలని వాటిలో పాల్గొనడం ద్వారా ఆసక్తి పెంపొందించుకోవచ్చని అభిప్రాయపడ్డారు. అల్ఫోర్స్ విద్యాసంస్థలు ఆరంభం నాటి నుండి నాణ్యతమైన విద్యానందిస్తూ కార్పొరేట్ విద్యా సంస్థలకు దీటుగా నిలుస్తున్నదని హర్షం వ్యక్తం చేస్తూ విద్యాసంస్థల చారిత్రాత్మక విజయాలకు తోడ్పాటునందిస్తున్నటువంటి తల్లిదండ్రులకు, శ్రేయోభిలాషులకు ప్రధానంగా అహర్నిశలు కృషి చేస్తున్నటువంటి ఉపాధ్యాయ బృందానికి ధన్యవాదాలు తెలియజేశారు. వార్షిక ప్రణాళికలో భాగంగా అత్యుత్తమ ప్రదర్శన కనబరిచిన విద్యార్థులకు బహుమతులను ప్రధానం చేస్తూ శుభాకాంక్షలు తెలియజేసి రానున్న రోజుల్లో మరిన్ని అద్భుతమైన విజయాలు నమోదు చేయాలని ఆకాంక్షించారు. వేడుకలలో భాగంగా విద్యార్థుల ప్రదర్శించినటువంటి సాంస్కృతిక కార్యక్రమాలు అలరింపచేశాయి. ప్రత్యేకంగా రాను ముంబాయికి కి రాను, మన తెలంగాణ రాష్ట్రం మన బోనాలు మన పండుగ, సువ్వి సువ్వి సువ్వాలమ్మ, అవురా అమ్మకచెల్ల, చెక్ దే ఇండియా తదితర నృత్యాలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమం లో పాఠశాల ప్రిన్సిపాల్, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# చర్లలో 30 పడకల ఆధునిక ఆసుపత్రికి శంకుస్థాపన

**– ఏజెన్సీ ప్రాంత ప్రజలకు మెరుగైన వైద్య సేవలందించడమే లక్ష్యం: మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి**

భద్రాద్రి కొత్తగూడెం, మార్చి 1: (తెలంగాణ పత్రిక)

జిల్లా చర్ల మండల కేంద్రంలో రూ. 10.70 కోట్ల వ్యయంతో నిర్మించనున్న 30 పడకల ప్రభుత్వ ఆసుపత్రి భవనానికి రాష్ట్ర రెవిన్యూ, గృహనిర్మాణ, సమాచార మరియు పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆదివారం ఘనంగా శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు పోరిక బలరాం నాయక్, భద్రాచలం శాసనసభ్యులు తెల్లం వెంకట్రావు, జిల్లా కలెక్టర్ అంకిత్, ఐటీడీఏ పీవో రాహుల్ తదితరులు పాల్గొన్నారు. రాష్ట్ర ప్రభుత్వ నిధులతో ఈ అత్యాధునిక ఆసుపత్రి భవనాన్ని నిర్మిస్తున్నట్లు మంత్రి వెల్లడించారు.

**మారుమూల ప్రాంతాలకు నాణ్యమైన వైద్యం**

శంకుస్థాపన అనంతరం ఆసుపత్రిలో అంకితభావంతో సేవలందిస్తున్న వైద్యులు, సిబ్బందిని మంత్రి ప్రత్యేకంగా అభినందించారు. ఏజెన్సీ ప్రాంత ప్రజలకు వారు అందిస్తున్న నిస్వార్థ సేవలను కొనియాడుతూ ప్రశంసా పత్రాలను అందజేశారు. అనంతరం జరిగిన సభలో మంత్రి మాట్లాడుతూ, చర్ల మండలంలోని మారుమూల గ్రామాల ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని తెలిపారు. ఆసుపత్రి అభివృద్ధికి ప్రభుత్వం అన్ని విధాల సహకారం అందిస్తుందని హామీ ఇచ్చారు. నిరుపేద రోగులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా, ప్రైవేటు ఆసుపత్రులకు దీటుగా చికిత్స అందించాలని వైద్యులకు సూచించారు.

**నిర్ణీత గడువులో పనులు పూర్తి చేయాలి**

జిల్లా కలెక్టర్ అంకిత్ మాట్లాడుతూ, ఏజెన్సీ ప్రాంత ప్రజల ఆరోగ్య అవసరాలను



దృష్టిలో ఉంచుకుని ఈ 30 పడకల ఆసుపత్రిని ప్రభుత్వం మంజూరు చేసిందని తెలిపారు. నిర్మాణ పనులను నాణ్యతతో, నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఆసుపత్రి అందుబాటులోకి వస్తే అత్యవసర వైద్య సేవలు స్థానికంగానే లభించి ప్రజలకు పెద్ద ఊరట కలుగుతుందని పేర్కొన్నారు. ఎంపీ బలరాం నాయక్, ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు మాట్లాడుతూ, ఏజెన్సీ ప్రాంతాల్లో ఆరోగ్య మౌలిక సదుపాయాల అభివృద్ధికి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. నూతన భవనం అందుబాటులోకి రావడం ద్వారా గిరిజనులు మరియు స్థానిక ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో డీసీహెచ్ఓ రవి బాబు, స్థానిక సర్పంచ్ పూజారి సామ్రాజ్యం, వివిధ శాఖల జిల్లా అధికారులు, వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది, ప్రజా ప్రతినిధులు, అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

# రికార్డు స్థాయిలో జీడీకే వన్ ఇంక్లైన్లో 806 టన్నుల బొగ్గు ఉత్పత్తి

**– ఈ విజయం కార్మికులది,అధికారులది జిఎం లలిత్ కుమార్.**

గోదావరిఖని మార్చ్ 1( తెలంగాణ పత్రిక ప్రతినిధి)

గోదావరిఖని 28.02.2026 తేదీన జిడికె -1 ఇన్క్లైన్లో నిర్వహించిన ప్రొడక్షన్ డే విజయవంతంగా ముగిసింది. ఈ సందర్భంగా లిఉద్యోగులందరూ అత్యుత్తమ ప్రదర్శన కనబరుస్తూ 806 టన్నుల ఉత్పత్తి, 736 టన్నుల డిస్పాచ్ సాధించి, 1.2 ఓఎంఎస్ సాధించడం జరిగింది. ఇటీవల సంవత్సరాల్లో ఇదే అత్యధిక రికార్డుగా నిలిచింది. ఒకరోజు నిర్దేశించిన లక్ష్యం 656 టన్నులు కాగా, లక్ష్యాన్ని మించి ఈ విజయాన్ని సాధించడం గని సిబ్బంది సమిష్టి కృషికి నిదర్శనంగా నిలిచింది. ఈ గొప్ప విజయానికి జనరల్ మేనేజర్ ఆర్జీవన్, శ్రీ లలిత్ కుమార్ ప్రత్యేకంగా ఎల్.రమేష్ ఏజెంట్, సుధీర్ జక్కుల్వార్ మేనేజర్ మరియు గని అధికారులు, సూపర్వైజర్లు, ఉద్యోగులు యూనియన్ ప్రతినిధులు అందరిని అభినందిస్తూ, భవిష్యత్తులో కూడా ఇదే ఉత్సాహంతో మరింత ఉన్నత లక్ష్యాలు సాధించాలని ఆకాంక్షించారు

# శ్రీ చైతన్య స్కూల్లో ఘనంగా నేషనల్ సైన్స్ డే

**– విద్యార్థుల అద్భుత ఆవిష్కరణలు అభినందించిన తుంగతుర్తి రవి**

మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ మార్చ్ 1 తెలంగాణ పత్రిక

పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని శ్రీ చైతన్య గ్రూప్ ఆఫ్ స్కూల్స్‌లో "జాతీయ విజ్ఞాన దినోత్సవం" (నేషనల్ సైన్స్ డే ) వేడుకలు ఆదివారం అత్యంత వైభవంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, ఆర్ వి ఫౌండేషన్ చైర్మన్ తుంగతుర్తి రవి ,5వ డివిజన్ మాజీ కార్పొరేటర్ బోడిగె స్వాతి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా విద్యార్థులు రూపొందించిన పర్యావరణ పరిరక్షణ, సౌరశక్తి అంతరిక్ష పరిశోధన లకు సంబంధించిన వివిధ వైజ్ఞానిక నమూనాలను తుంగతుర్తి రవి ఆసక్తిగా పరిశీలించారు. విద్యార్థులు తమ ప్రాజెక్టుల గురించి వివరిస్తున్న తీరును చూసి ఆయన ముగ్ధులయ్యారు.కార్యక్రమంలో తుంగతుర్తి రవి మాట్లాడుతూ నేటి పోటీ ప్రపంచంలో శ్రీ చైతన్య విద్యాసంస్థలు విద్యార్థులను కేవలం పుస్తక జ్ఞానానికే పరిమితం చేయకుండా, వారిలో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికితీయడంలో ముందంజలో ఉన్నాయి. విద్యార్థులకు అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలతో కూడిన నాణ్యమైన విద్యను అందిస్తూ, వారిని భావి భారత పౌరులుగా తీర్చిదిద్దుతున్న తీరు అభినందనీయం.ముఖ్యంగా సైన్స్ అండ్ టెక్నాలజీ రంగంలో విద్యార్థులకు



ప్రాక్టికల్ నాలెడ్జ్ అందించడంలో శ్రీ చైతన్య స్కూల్ యాజమాన్యం ఉపాధ్యాయ బృందం తీసుకుంటున్న ప్రత్యేక శ్రద్ధ స్పష్టంగా కనిపిస్తోంది. ఇలాంటి ప్రోత్సాహం వల్లనే మన విద్యార్థులు గ్లోబల్ స్థాయిలో రాణించగలరు. సర్ సి.వి. రామన్ స్ఫూర్తితో ప్రతి విద్యార్థి ఒక గొప్ప శాస్త్రవేత్తగా ఎదగాలని, దేశాభివృద్ధిలో భాగస్వాములు కావాలని నేను కోరుకుంటున్నాను అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో శ్రీ చైతన్య గ్రూప్ ఆఫ్ స్కూల్స్ మేనేజింగ్ డైరెక్టర్ శంభోజు రమేష్ బాబు , ఛైర్పర్సన్ శంభోజు శ్రీలత , అకాడమిక్ ఇంచార్జి విశాల్ , డాక్టర్. రిషి అసిస్టెంట్ ప్రొఫెసర్, కె ఉదయ రాణి చైల్డ్ వెల్ఫేర్ కమిటీ తెలంగాణ, ప్రొఫెసర్ డాక్టర్. టీ విజయభాస్కర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# గంభీరావుపేటలో మాదిగ అమరవీరుల సంస్కరణ దినోత్సవం

**– ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు బర్కుటం తిరుపతి ఆధ్వర్యంలో**

గంభీరావుపేట తెలంగాణ పత్రిక మార్చి 1

రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు బరుకుటం తిరుపతి ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం ముందు మాదిగ అమరవీరులకు నివాళులర్పించారు అనంతరం వారు మాట్లాడుతూ పద్మశ్రీ మందకృష్ణ మాదిగ 1994లో ప్రారంభించిన మాదిగ రిజర్వేషన్ పోరాట సమితిలో అమరులైన మాదిగ బిడ్డల స్మరిస్తూ ప్రతి సంవత్సరం మార్చి 1వ తేదీన ఏబిసిడి వర్గీకరణ సాధన కొరకు అమరులైన 12 మంది త్యాగాలను స్మరించుకుని వారి యొక్క ఆత్మకు శాంతి చేకూరాలని గత కొన్ని సంవత్సరాలుగా నివాళులు అర్పించడం జరుగుతుందని తెలిపారు ఏబిసిడి వర్గీకరణ మనం సాధించుకున్నామంటే వారి యొక్క త్యాగాల ఫలితమే మీ మార్చి 1వ తేదీన కచ్చితంగా అమరులైన వారి ఆత్మకు శాంతి చేరే విధంగా ప్రతి గ్రామంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించుకోవాలని తెలిపారు మాదిగ సమాజ పోరాటాల స్ఫూర్తిని కొత్త తరాలకు చేరవేయాలని, రిజర్వేషన్ హక్కుల కోసం చేసిన త్యాగాలను గుర్తుంచుకోవాలని పిలుపునిస్తూ అంబేద్కర్ విగ్రహానికి



పూలమాలలు వేసి నివాళులర్పించారు ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు బర్కుటం తిరుపతి ఉపాధ్యక్షులు తుడుం ప్రశాంత్ సెక్రటరీ మహేష్ బాల్రాజు సీనియర్ అంబేద్కర్ మండల యువజన అధ్యక్షులు విరిగి పరశురాంతో పాటు దేవయ్య వెంకటేష్ బాలరాజు శ్రీకాంత్ సుధాకర్ రాము లక్ష్మణ్ శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

# మాదిగ అమరవీరుల త్యాగాలు మరువలేనివి

**– ఎమ్మార్పీఎస్ ఎం ఎస్ పి రాష్ట్ర నాయకులు వడ్డేపల్లి కోటేష్ మాదిగ.**

చిలుకూరు మార్చి 01: ( తెలంగాణ పత్రిక )

మండల కేంద్రంలోని ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో, ఆదివారం మాదిగ అమరవీరులకు ఘనమైన నివాళులు అర్పించారు, ఈ కార్యక్రమంలో, ఎం ఎస్ పి ఎం ఆర్ పి ఎస్ రాష్ట్ర నాయకులు వడ్డేపల్లి కోటేష్ మాదిగ,ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు మల్లెపంగు సూరిబాబు మాదిగ, ఎమ్మెస్ పి జిల్లా ఉపాధ్యక్షులు సిద్దెల శ్రీను మాదిగ, ఎంఎస్పి మండల సీనియర్ నాయకులు ముదిగొండ బాలు, పాల్గొని వారు మాట్లాడుతూ, సుధీర్ఘమైన 30 సంవత్సరాల పోరాటంలో మాదిగలు ఎన్నో ఆటుపోటులు ఎదుర్కొని ఎస్సీ వర్గీకరణ సాధించడం జరిగింది వర్గీకరణ భాగంలోని అమరులైన మాదిగ సోదరులు సోదరీమణులకు ఈరోజు ఘనమైన నివాళి తెలుపుతూ గౌరవ శ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల వరకు ప్రజాస్వామ్యంలో ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీల కోసం సుదీర్ఘ పోరాడే నాయకుడు పద్మశ్రీ మందకృష్ణ మాదిగని కొనియాడారు, దానికి ఉదాహరణగా కోదాడలో దళిత బిడ్డ కర్ల రాజేష్ ఇన్ కస్టడీ లాకప్ డెత్ పోలీసుల చిత్రహింసల వల్ల చనిపోయినాడు, ఎమ్మార్పీఎస్ నిజాలు పోలీసుల అబద్ధాలు ఎమ్మార్పీఎస్ సిద్ధం, పోలీసులు లాయర్లు వ్యవస్థలో 100 మంది దోషులు తప్పించుకున్న ఒక్క నిర్దోషిని



శిక్షించరాదని సంకల్పం ఉన్న వ్యవస్థ, కానీ ఈరోజు అది కనుమరుగైపోయింది తెలిపారు, ఈ కార్యక్రమంలో,మల్లేపంగు వీరబాబు, ముదిగొండ గోపయ్య, సిద్దెల రాములు, సిద్దెల పిచ్చయ్య, నెలమర్రి రాములు, గజ్జి సైదులు, మల్లేపంగు వెంకటేశ్వర్లు,కందుకూరి రామారావు, కందుకూరి యల్లయ్య,వడ్డేపల్లి వీరబాబు, మల్లేపంగు అశోక్,సిద్దెల పిచ్చయ్య,కందుకూరి బాబు, వడ్డేపల్లి సిద్దు మరియు తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక ఎన్నికలలో గెలిచిన యాదవులను సన్మానించిన కృష్ణ కాంత్ యాదవ్

గంభీరావుపేట తెలంగాణ పత్రిక మార్చ్ 1

రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం కొతపల్లి, రాజుపేట, కొలమాద్ది గ్రామలలో ఇటీవల స్థానిక ఎన్నికలలో గెలుపు పొందిన యాదవ కుల బాంధవుల ను మండల యాదవ సంఘం అధ్యక్షులు దోమకొండ కృష్ణకాంత్ యాదవ్ శాలువాలతో ఘనంగా సన్మానించారు మండలంలో కొత్తపల్లి గ్రామంలో గెలిచిన యాదవ ఉప సర్పంచ్ ప్రియంక శ్రవణ్ యాదవ్ లకు రాజుపేట ఉప సర్పంచ్ రాజశేఖర్ యాదవ్ వార్డు సభ్యులు గంధం ఎల్లయ్య చిలుక సంతోష శ్రీనివాస్ బొల్లారపు బాలమని బొల్లారపు మధు యాదవ్ రాజుపేట వార్డు సభ్యులకు ముడికే సురేష్ యాదవ్ ముడికే ప్రసాద్ యాదవ్ ముడికే దేవవ్వ కొలమాద్ది వార్డు సభ్యులకు అగ్గతి లక్ష్మి దేవేందర్ యాదవ్ సన్మానించారు ఇట్టి కార్యక్రమంలో మండల నాయకులు గ్రామ యాదవ సంఘం అధ్యక్షులు వివిధ గ్రామ సర్పంచ్ లు ఉప సర్పంచ్ లు వార్డు సభ్యులు పాల్గొన్నారు కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు చెవుల మల్లేశం యాదవ్ మండల యాదవ సంఘం ఉపాధ్యక్షులు మల్లారెడ్డిపేట సర్పంచ్ చేకూటి మహేష్ యాదవ్ మల్లెపల్లి సర్పంచ్ బొల్లు సత్తయ్య యాదవ్



గొడుగు దేవయ్య యాదవ్ బీనబైని శ్రావణ్ యాదవ్ మండల ఉపాధ్యక్షులు చంద్రం యాదవ్ అగ్గతి పోశయ్య మామిండ్ల రాజు యాదవ్ మండల కమిటీ సభ్యులు వెంకట యాదవ్ ఎలుక మల్లేష్ యాదవ్ ముడికే రాజయ్య బండి రాజయ్య బండి సత్యం అగ్గతి రమేష్ యాదవ్ పొన్నవేణి మల్లయ్య కొండ్లలా ఎల్లయ్యా ముడికే నారాయణ తదితరులు పాల్గొన్నారు.

# ఐద్వా సభ్యత్వం లో చేరుదాం, చేర్పిద్దాం, ఉప్పల్ సర్కిల్ కమిటీ

**– అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా)**

**– ఉప్పల్ సర్కిల్ కమిటీ ఆధ్వర్యంలో ఒక్కరోజుసభ్యత్వం కార్యక్రమం చేయడం జరిగింది**

మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ మార్చ్ 1 తెలంగాణ పత్రిక

మేడ్చల్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం వినోద, ఉప్పల్ సర్కిల్ కమిటీ అధ్యక్షురాలు, ఆర్ ఊర్మిళ, మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా లో ఒక్కరోజు సభ్యత్వం కార్యక్రమం చేయడం జరిగింది దేశంలో సగభాగంలో ఉన్న మహిళలకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అండదండలుగా భద్రత రక్షణ ప్రభుత్వాలు నిలబడాలని అన్నారు మద్యం మాదక ద్రవ్యాలు వేరులైపారుతున్నాయి స్కూళ్లలో కాలేజీలలో కూడా గంజాయిలు మూటలు తయారవుతున్నాయి వాటిని అరికట్టడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమయ్యాయి వాటినరికట్టాలని ఐద్వా కమిటీ డిమాండ్ చేశారు సభ్యత్వం చేస్తున్న క్రమంలో అనేక సమస్యలు చెప్పడం జరిగింది స్థానిక సమస్యలు ,వివేక్ నగర్ డ్రైనేజీ సమస్యలు పలుమార్లు అధికారులకు విన్నపం చేసిన సమస్య సాల్వ్ కాలేదని వాపోయారు వెంటనే ఈ సమస్యను సాల్వ్ చేయాలని ఐద్వా ఆధ్వర్యంలో డిమాండ్ చేస్తున్నామని అన్నారు. ఒంటరి మహిళలకు వితంతు మహిళలకు, వికలాంగులకు , వృద్ధాప్యం పెన్షన్లు ,



రాలేదని అన్నారు అధికారుల చుట్టూ ఆఫీసుల చుట్టూ తిరిగిన ఫలితం దక్కలేదని బాధపడ్డారు వారికి వెంటనే కొత్త పెన్షన్లు ఇవ్వాలని, రాష్ట్ర ప్రభుత్వము సీఎం హామీ ఇచ్చారు పెంచిన పెన్షన్లు వెంటనే ఇవ్వాలని కోరారు అర్హులైన వారందరికీ డబల్ బెడ్ రూమ్ లు ఇవ్వాలని మిగిలిన డబల్ బెడ్ రూమ్ ఇల్లు వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో లక్ష్మీ బాయి ,షాకీరా బేగం,పి లక్ష్మి, ఐషా ఫాతిమా ,సుజాత, కీర్తన, ఇందిర, లక్ష్మమ్మ, రమ తదితరులు పాల్గొన్నారు.

# బోధన్ పట్టణంలో నిరుపేదలకు నిత్యావసర సరుకులు పంపిణీ

తెలంగాణ పత్రిక ప్రెస్ రిపోర్టర్ మోహన్ బోధన్ మండలం. ఫిబ్రవరి 1..

నిజాంబాద్ జిల్లా బోధన్ పట్టణంలోని నిరుపేదలకు జమాతే ఇస్లామి హింద్బోధన్ శాఖ ఆధ్వర్యంలోపవిత్ర రంజాన్ మాసాన్ని పురస్కరించుకొని రంజాన్ కిట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం సామాజిక సేవా భావంతో, మతభేదాలకు అతీతంగా నిర్వహించడం విశేషం. ఈ రంజాన్ కిట్లలో బియ్యం, గోధుమలు, పప్పులు, నూనె, చక్కెర, ఖర్జూరాలు వంటి నిత్యావసర సరుకులను చేర్చి, ఉపవాస కాలంలో కుటుంబాలకు ఉపయోగపడే విధంగా సిద్ధం చేశారు. ఈ సందర్భంగా జమాతే ఇస్లామి హింద్ నాయకులు మాట్లాడుతూ రంజాన్ మాసం దానధర్మాలు, సహకారం, సోదరభావాన్ని పెంపొందించే పవిత్ర కాలమన్నారు. సమాజంలోని బలహీన వర్గాలకు అండగా నిలవడం మా బాధ్యత అని పేర్కొన్నారు. ఇలాంటి సేవా కార్యక్రమాలను భవిష్యత్తులో కూడా కొనసాగిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో నిజామాబాద్ జిల్లా అధ్యక్షులు ఎం.డి. మంజూరుద్దీన్, నిజామాబాద్ రూరల్ అధ్యక్షులు అబ్దుల్ జబ్బార్, బోధన్ అధ్యక్షులు అబీద్ హుస్సేన్ ఫారూఖీ, నాయకులు ఆరిఫ్, అమీర్ జమాల్, మిర్జా సలీం బేగ్, షేక్ యూసుఫ్, ఇర్ఫాన్, అబ్దుల్లా, ఎం.డి. ఇర్ఫాన్ అజీజ్ తదితరులు పాల్గొన్నారు.



# విద్యుదాఘాతానికి గురై పేయింటర్ మృతి

కామారెడ్డి, మార్చ్ 1, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)



విద్యుదాఘాతానికి గురై పేయింటర్ మృతి చెందిన ఘటన కామారెడ్డి జిల్లా భి క్కనూరు మండలం జంగంపల్లి గ్రామంలో ఆదివారం చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. కామారెడ్డి జిల్లా కేంద్రానికి చెందిన మహమ్మద్ అజీజ్ (35), కాంట్రాక్టర్ ద్వారా గ్రామంలోని కొత్తగా నిర్మిస్తున్న ఇంటికి పెయింట్ వేసేందుకు వచ్చాడు. నూతనంగా నిర్మించిన ఇంటి పై ప్రహారికి పెయింట్ వేస్తుండగా ప్రమాదవశాత్తు పైనున్న 33/11 కేవీ విద్యుత్ వైర్లు తగిలి అక్కడికక్కడే మృతి చెందినట్లు గ్రామస్తులు తెలిపారు. విద్యు దాఘాతానికి గురై పెయింటర్ మృతి చెందడం తీవ్ర విషాదాన్ని నింపింది. మృతునికి భార్య, ఇద్దరు పిల్లలు ఆరుగురు అక్కచెల్లెళ్ళు ఉన్నారు. ఈ మేరకు ఎస్ఐ ఆంజనేయులు ఆధ్వర్యంలోని పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని డెడ్ బాడీని ముందుగా జిల్లా కేంద్ర ఆసుపత్రిలోని మార్చురీకి తరలించారు.

# మెడియోన్ పాలీ క్లినిక్ ప్రారంభం ముఖ్యఅతిథిగా ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ మార్చ్ 1 తెలంగాణ పత్రిక

యాప్రాల్ ప్రాంతంలో నూతనంగా ఏర్పాటు చేసిన మెడియోన్ పాలీ క్లినిక్ ను ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ఘనంగా ప్రారంభించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ, స్థానిక ప్రజలకు నాణ్యమైన నమ్మకమైన వైద్య సేవలు అందుబాటులోకి రావడం ఆనందకర మని తెలిపారు. మెడియోన్ పాలీ క్లినిక్ ద్వారా స్త్రీ రోగాలు పిల్లల వైద్యం చర్మ వ్యాధులు శ్వాసకోశ సంబంధిత వ్యాధులకు నిపుణులైన వైద్యులు సేవలు అందించనున్నారని తెలిపారు. క్లినిక్ నిర్వాహకులు మాట్లాడుతూ ఆధునిక సదుపాయాలతో అనుభవజ్ఞులైన వైద్యులతో సమగ్ర వైద్య సేవలు అందించడం తమ లక్ష్యమని పేర్కొన్నారు. సమాజ ఆరోగ్య పరిరక్షణలో భాగంగా తక్కువ ఖర్చుతో ఉత్తమ సేవలు అందిస్తామని తెలిపారు, ఈ కార్యక్రమంలో కాప్రా డివిజన్ బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షుడు బైరీ నవీన్ గౌడ్, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# 34 ఏళ్ల తర్వాత పూర్వ విద్యార్థుల కలయిక.



కోదాడ,మార్చి01(తెలంగాణ పత్రిక ):

మున్సిపల్ పరిధిలోని స్థానిక కొండపల్లి రాఘవమ్మ రంగారావు కళాశాలలో 1992 డిగ్రీ బ్యాచ్ విద్యార్థులు 34 సంవత్సరాల తర్వాత స్నేహితుల క్లాస్ మెంట్ ఏ వి మధుసూదన్ రావు శ్రీదేవి స్థానిక ఉత్తమ పద్మావతి నగర్ నివాస గృహంలో కలిశారు. ఈ సందర్భంగా జ్ఞాపకాలను నెమరువేసుకుంటూ ఆత్మీయ ఆలింగనాలతో మురిసిపోయారు. ఒకరిని నొకరు కుటుంబ నేపథ్యం పిల్లల చదువులు విషయాలను తెలుపుకున్నారు అనంతరం మధుసూదన్ రావు శ్రీదేవి దంపతులను పూలమాల సాలువలతో ఘనంగా సత్కరించారు. ఈ కలయికను ఏర్పాటు చేసిన శ్రీదేవి మధుసూదన్ రావు దంపతులకు ధన్యవాదాలు తెలిపారు ఈ కార్యక్రమంలో ఓరుగంటి శ్రీనివాసరెడ్డి , దామోదరా చార్యులు మట్టపల్లి రావు ,మౌలాలి, నరసయ్య ,కే వెంకటేశ్వర్లు మాధవరావు డి శ్రీనివాస్ రెడ్డి నరసింహ ,శేఖర్, బుద్ధాశేఖర్, ప్రసాదు, సత్య నారాయణ, బుచ్చయ్య, జూలకంటి రామిరెడ్డి ,నరసింహ నాయక్ ,నాగేశ్వర రావు, సత్యనారాయణ, ఆంజనేయులు, బంక వెంకటరత్నం పద్మావతి, శ్రీదేవి , అరుణ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ ఇసుక అడ్డుకున్నందున గ్రామ సర్పంచ్ కుమారు పై దాడి

తెలంగాణ పత్రిక మార్చ్ 1.బోధన్ మండలం.



నిజామాబాద్ జిల్లా బోధన్ మండలంలోని కండ్గావ్ గ్రామ శివారులో జరిగిన ఈ సంఘటన స్థానికంగా కలకలం రేపింది. గ్రామ సర్పంచ్ కుమారుడైన శుభం పాటిల్ తెలిపిన వివరాల ప్రకారం. కండ్గావ్ శివారులో జరుగుతున్న ఇసుక అక్రమ రవాణాను అడ్డుకోవడానికి ప్రయత్నించినప్పుడు కిరణ్ పాటిల్ అసభ్య పదజాలంతో దూషిస్తూ, “నీ అమ్మ వచ్చి అడ్డుకోవాలి, నువ్వు ఎలా అడ్డుకుంటావు“ అంటూ కిరణ్ పాటిల్ అనే వ్యక్తి శుభం పాటిల్పై భౌతిక దాడికి పాల్పడ్డాడు. ఈ దాడిపై శుభం పాటిల్ బోధన్ రూరల్ పోలీస్ స్టేషన్ లో కిరణ్ పాటిల్ పై లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేశారు. అక్రమ ఇసుక రవాణాదారుల పై మరియు తనపై దాడి చేసిన వారి పై కఠిన చర్యలు తీసు కోవాలని బాధితుడు పోలీస్ అధికారులను పేర్కొన్నారు.

## మద్యం మత్తులో పురుగుల మందు తాగిన వ్యక్తి

చేగుంట మార్చి 1 (తెలంగాణ పత్రిక)



చేగుంట మండల్ ఉల్లి తిమ్మాయపల్లి గ్రామానికి చెందిన ఆత్కూరి బాబు తండ్రి ఎల్లయ్య వయసు 26 సంవత్సరములు, కులము ఎస్సీ మాల, వృత్తి కూలి పని మద్యం తాగుటకు బానిసై తేదీ 21 0 2. 20 26 నాడు మద్యం తాగిన మైకములో ఏదో గుర్తుతెలియని పురుగుల మందు తాగి గాంధీ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఈరోజు ఉదయము 9:35 గంటల సమయ మున మరణించినాడు ఇటి విషయములో మృతుని తండ్రి ఆత్కూరు ఎల్లయ్య తండ్రి నరసయ్య ఫిర్యాదు మేరకు బిక్య నాయక్ ఎస్ఐ కేసు నమోదు చేసుకు ని దర్యాప్తు ప్రారంభించడమైనది.

## బోధన్‌లో స్వయంభూ శ్రీ రామ లక్ష్మణ మందిరంలో రాత్రి దొంగలు పడ్డారు..



తెలంగాణ పత్రిక ప్రెస్ రిపోర్టర్ మోహన్ బోధన్ మండలం. ఫిబ్రవరి 1..

నిజాంబాద్ జిల్లా బోధన్ పట్టణంలోని 14వ వార్డు గంజ్ లో గల రైల్వే స్టేషన్ ప్రాంతంలో ఉన్న స్వయంభూ శ్రీ రామ లక్ష్మణ మందిరంలో చోరీ జరిగిన ఘటన శనివారం రాత్రి చోటుచేసుకుంది. గుర్తు తెలియని వ్యక్తులు ఆలయంలోని హుండీని పగులగొట్టి అందులోని నగదును దోచుకెళ్లినట్లు తెలుస్తోంది. అలాగే ఆలయంలో ఉన్న వెండిని, బీరువాను పగలగొట్టి నగదు దొంగిలించారు. ఈ ఘటనపై ఆలయ నిర్వాహకులు వెంటనే బోధన్ పట్టణ సీఐ వెంకటనారాయణ కు ఆదివారం ఫిర్యాదు చేశారు. ఘటన స్థలాన్ని పరిశీలించిన పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. నిందితులను త్వరలోనే పట్టుకుంటామని సీఐ హామీ ఇచ్చారు. ఈ ఘటనతో ప్రాంతీయ భక్తుల్లో ఆందోళన వ్యక్తమవుతోంది. ఆలయాల భద్రతపై పోలీసులు కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

## బిఆర్ఎస్ కాంగ్రెస్ పార్టీల నుండి బిజెపి లో చెరికలు



మెదక్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) మార్చి 01

బిజెపి హత్నూర మండల అధ్యక్షుడు నాగ ప్రభు ఆధ్వర్యంలో మెదక్ జిల్లా అధ్యక్షుడు వాళ్దాస్ రాధా మల్లేష్ గౌడ్ అధ్యక్షతన ఎంపీ మాధవనేని రఘు నందన్ రావు సమక్షములో హత్నూర మండల సాధుల్ నగర్ గ్రామం నుండి టిఆర్ఎస్ మరియు కాంగ్రెస్ పార్టీల నుండి యువకులు బిజెపి లో చేరినారు. వారు మాట్లాడుతూ దేశములో మోడీ గారు చేస్తున్న అభివృద్ధి పనులకు ఎంపీ రఘునందన్ రావు కార్యదీక్షత పార్లమెంట్ అభివృద్ధికి పోరాడే పద్దతి మెచ్చి ఈరోజు 30 మంది బిజెపి కండువ వేసుకొని బిజెపి పార్టీలోచేరడం జరిగింది. వీరందరికి ఎంపీ రఘునందన్‌రావు పార్టీ కండువా కప్పి బిజెపిలో చేర్చు కున్నారు.

## మేర (దర్జీ) సంఘం అధ్యక్ష కార్యదర్శులుగా అజయ్, నాగరాజు



తెలంగాణ పత్రిక దమ్మపేట మార్చి 1

దమ్మపేట మండల మేర (దర్జీ) సంఘ అధ్యక్ష కార్యదర్శులుగా రావెల్లి అజయ్ కుమార్, గట్ల నాగరాజులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆ సంఘ సమావేశాన్ని ఆదివారం అంకంపాలెం గండి ముత్యాలమ్మ ఆలయం వద్ద నిర్వహించారు. ఈ సమావేశంలో పాత కమిటీ సమయం ముగియడంతో కొత్త కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా రావిల్లి అజయ్ కుమార్, కార్యదర్శిగా గట్ల నాగరాజు, కోశాధికారిగా మేడిది శ్రీను, ఉపాధ్యక్షులుగా గట్ల వెంకన్న, గౌరవ అధ్యక్షులుగా నిమ్మల వెంకటేశ్వరరావు, గట్ల సర్వేశ్వరరావు ఎన్నికయ్యారు, ప్రచార కార్యదర్శిగా వాన రాసి తాతా రావు, కార్యవర్గ సభ్యులుగా రాఘవులు, తాతారావు, వెంకన్న, గట్ల రాంబాబు నూతన కమిటీలోకి తీసుకున్నారు. ఈ సందర్భంగా అజయ్ కుమార్ మాట్లాడుతూ అధ్యక్షుడిగా అవకాశం కల్పించినందుకు సభ్యులకు అభినందనలు తెలిపారు. తమకు అప్పగించిన బాధ్యతలను సక్రమంగా నిర్వహిస్తామని తెలిపారు. కార్యక్రమంలో గట్ల వెంకటేశ్వరరావు, గౌరయ్య, కోటేశ్వరరావు, గట్ల సతీష్, సురేష్, రాఘవులు తదితరులు పాల్గొన్నారు.

## స్వార్థం వీడి ప్రజా సేవ చేయాలి పట్టణాల సమస్యల పరిష్కారం ప్రాధాన్యం





– మేయర్, చైర్ పర్సన్,కౌన్సిలర్ల కు ఘన సన్మానము

కామారెడ్డి, మార్చి 1,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

ప్రజాప్రతినిధులుగా ఎన్నికయ్యాక స్వార్థం వీడి ప్రజా సేవ చేయాలనీ ప్రజలకు సేవ చేయడంలోనే సంతోషం ఉందని నిజామాబాద్ నగర మేయర్ ఉమారాణి కరాటే రమేష్ ముదిరాజ్ అన్నారు. నిజామాబాద్ నగర మేయర్ ఉమారాణి రమేష్, కామారెడ్డి మున్సిపల్ చైర్ పర్సన్ ఇప్ప ఉమారాణి శ్రీనివాస్, నిజామాబాద్ కార్పొరేటర్, కామారెడ్డి ఏడుగురు కౌన్సిలర్లు, బాన్సువాడ, ఎల్లారెడ్డి కౌన్సిలర్లకు ఆదివారం నాడు ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో సన్మాన సభ ఏర్పాటు చేశారు. సన్మాన సభలో నిజామాబాద్ నగర మేయర్ ఉమారాణి మాట్లాడుతూ ప్రజలకు పట్టణవాసులకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి సేవ చేయడంలో సంతోషం ఉందన్నారు. నిజామాబాద్ కామారెడ్డి పట్టణాల సమస్యల పరిష్కారానికి ప్రాధాన్య మిస్తామన్నారు. సమాజ సేవ చేసే వారికి ఓటమి ఉండదన్నారు. రూపాయి ఖర్చు లేకుండా సేవ చేయడంతో మేయర్ పీఠం ముదిరాజ్ బిడ్డగా అవకాశం వచ్చిందని నిజామాబాద్ మేయర్ ఉమారాణి కరాటే రమేష్ అన్నారు. సేవ చేయడం ఆపదలో ఉన్న వారిని ఆదుకునే అవకాశం ప్రజాప్రతినిధులుగా తమకు వస్తుందని, కాంగ్రెస్ పార్టీ అండతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మహేష్ గౌడ్ షబ్బీర్ అలీ సహకారంతో మేయర్ మున్సిపల్ చైర్మన్ పదవులు వచ్చయన్నారు. పట్టణ ప్రజల సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యమిస్తామన్నారు. ముదిరాజులను బీసీ డీ నుండి ఏ గ్రూపు ఏ గ్రూపులోకి మార్చాల్సిన అవసరం ఉందన్నారు. సామాన్య గృహిణి అయిన తనకు కీలకమైన ముఖ్యమైన నిజామాబాద్ మేయర్ పదవి దొరకడం సంతోషంగా ఉందన్నారు. ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యమి స్తామన్నారు. స్వార్థం లేకుండా సేవలు చేయాల్సిన అవసరం ఉందన్నారు. సామాన్యులకు గృహిణులకు కీలక పదవులు దొరకడం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమనీ నిజామాబాద్ మేయర్ ఉమారాణి రమేష్ అన్నారు. మున్సిపల్ చైర్ పర్సన్ ఇప్ప ఉమారాణి శ్రీనివాస్ మాట్లాడుతూ పట్టణ సమస్యల పరిష్కారానికి శ్రద్ధ వహిస్తానన్నారు. నిజామాబాద్ మేయర్ పేరు తన పేరు ఉమారాణి కావడం, ఇద్దరం నిజామాబాద్ కు కామారెడ్డికి ప్రథమ పౌరురాలు కావడం యాదృచ్ఛిక మన్నారు. కాంగ్రెస్ పార్టీ తరపున మేయర్ చైర్ పర్సన్ పదవులు పొందడం సంతోషమని కామారెడ్డి మున్సిపల్ చైర్ పర్సన్ ఉమారాణి అన్నారు. కామారెడ్డి పట్టణాన్ని కులమతాల కతీతంగా అభివృద్ధి చేస్తామన్నారు. విద్యతో జాతి అభివృద్ధి జరుగుతుందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షులు మహేష్ గౌడ్ అడ్వైజర్ షబ్బీర్ ల సహకారంతో తమకు పదవులు కామారెడ్డి మున్సిపల్ చైర్ పర్సన్ అన్నారు. ముదిరాజులలో సంఘటితం, ఐక్యత కావాల్సిన అవసరం ఉందన్నారు. అత్యధిక ముదిరాజులు పేదలన్నారు. ఎల్లవేళలా ప్రజలకు అందుబాటులో ఉండి సేవ చేస్తామన్నారు. నిజామాబాద్ మేయర్ ఉమారాణి రమేష్, నిజామాబాద్ కార్పొరేటర్ మటము పవన్, కామారెడ్డి ఏడుగురు కౌన్సిలర్లు పిట్ల వేణుగోపాల్, గేరిగంటి స్వప్న లక్ష్మీనారాయణ, కాళ్ల రాజమణి గణేష్, దాకి అరవింద్, సునుగురి భాను ప్రకాశ్, బాన్సువాడ కౌన్సిలర్ లింగమేశ్వర్, ఎల్లారెడ్డి కౌన్సిలర్ దుంపల మంజుల శంకర్ లకు కామారెడ్డి పట్టణ ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానం చేశారు. మూడు ముదిరాజ్ సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో ముదిరాజ్ ప్రజాప్రతినిధులకు ఘన సన్మానం చేశారు. కార్యక్రమంలో ముదిరాజ్ మహాసభ రాష్ట్ర నాయకులు, మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ పున్న రాజేశ్వర్, నీలకంఠం జిల్లా అధ్యక్షులు భూపాల్ విజయానంద్, బట్టు విట్టల్, పట్టణ అధ్యక్షులు కాళ్ల గంగారాజు, ప్రధాన కార్యదర్శి దుబ్బాక ప్రసాద్, ముదిరాజ్ సంఘ నాయకులు పిల్లి మల్లేష్, చింతల రమేష్, గోలివాడ శంకర్, గోలివాడ నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

## 6 ఎకరాలు 9 కోట్లు ఒప్పందం

భిక్కనూరు మార్చి 01 ( తెలంగాణ పత్రిక మండల ప్రతినిధి )

భిక్కనూరు పట్టణంలో నూతన పరిశ్రమలకు సమీపంలో భూముల ధరలు అమాంతం పెరగడం స్థానికంగా పెద్దచర్చకు దారితీసింది. విశ్వాసనీయ సమాచారం మేరకు తాజాగా ఒక నూతన పరిశ్రమ కోసం 6 ఎకరాల భూమిని 9 కోట్ల రూపాయలకు కొనుగోలు చేసే ఒప్పందం జరుగుతున్నట్టు సమాచారం. ఈ ఒప్పందంలోని కొన్ని కీలక అంశాలు గోప్యంగా ఉంచినట్లు గ్రామస్తులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. గ్రామ పెద్దల మాటల్లో చెప్పాలంటే, “ఇంత పెద్ద మొత్తంలో స్థల సేకరణ, అంత అధిక ధరలు ఈ ప్రాంతంలో ఎప్పుడూ చూడలేదు.” గ్రామ పెద్ద మనిషి వాపోయారు. పరిశ్రమల రాకతో భూములకు ‘రెక్కలు వచ్చాయి’ అనే అభిప్రాయం ఒకవైపు వినిపిస్తుండగా, మరోవైపు భూముల కొనుగోలు ప్రక్రియ చాపకింద నీరులా జరగడశీ పలు అనుమానాలకి తెర లేపాయి. అంత ప్రత్యేకంగా అంత ధరలో కొనాల్సిన అవసరం ఉంది అంటే పరిస్థితి అర్థం చేసుకోవచ్చు.

**మధ్యవర్తిత్వం భారీ కమిషన్?**

ఈ వ్యవహారంలో ఒక వ్యక్తి మధ్యవర్తిత్వం చేస్తున్నాడని, అతనికి పెద్ద మొత్తంలో కమిషన్ వచ్చే అవకాశం ఉందని గ్రామంలో చర్చ నడుస్తోంది. “చాప కింద నీరులా” వ్యవహారం సాగుతుందని కొందరు చెవులు కొరుక్కుంటూ మాట్లాడు కుంటున్నారు. ఎవరికీ తెలియకుండా చాలా గొప్యంగా ఒప్పందాలు కుదురుతు న్నాయన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. రోజుకో చర్చ గ్రామంలో నడిచే సరికి ప్రజలు ఎం చేయాలో అర్థం కానీ పరిస్థితిలోకి వెళ్లిపోయారు.

**ఉద్యమం ఒక వైపు భూ సేకరణ మరో వైపు**

ఇప్పటికే గ్రామంలో పరిశ్రమల వల్ల పర్యావరణ ప్రభావాలపై కొంతమంది ఆందోళనలు వ్యక్తం చేస్తుండగా, అదే సమయంలో భారీ స్థాయిలో భూ సేకరణ జరగడం ఆశ్చర్యం కలిగిస్తోంది. ఒక పక్క ఉద్యమం జరుగుతుండగా, మరో పక్క




భూముల కొనుగోలు వేగవంతం కావడం అనేక ప్రశ్నలను లేవనెత్తుతోంది. ఈ అంశం రైతులపై చాలా ప్రభావం చూపే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి అని అసలు “భూములు అమ్మకుంటే పరిశ్రమలే రావు” అన్న వాదన వినిపిస్తున్న ప్పటికీ, దళారులు రైతులకు అధిక ధరలు చూపిస్తూ ఒప్పందాల వైపు మళ్లిస్తున్నారనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. కొందరు రైతులు అధిక ధరల ఆకర్షణకు లోనవుతుండగా, మరికొందరు భవిష్యత్‌పై ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ మొత్తం వ్యవహారం గోప్యంగా నడుస్తోందనే భావన గ్రామంలో బలపడుతోంది. ఒప్పంద నిబంధనలు, మధ్యవర్తుల పాత్ర, ప్రభుత్వ అనుమతుల స్థితి వంటి అంశాలపై స్పష్టత ఇవ్వాలని గ్రామస్తులు కోరుతున్నారు. భిక్కనూరులో జరుగుతున్న ఈ భూ సేకరణ వ్యవహారం స్థానిక రాజకీయాలు, పరిశ్రమల అభివృద్ధి, రైతుల భవిష్యత్ అంశాలను తాకుతున్న సున్నితమైన అంశంగా మారింది. అధికారుల నుంచి అధికారిక వివరాలు వెలువడితేనే ఈ వ్యవహారంపై పూర్తి స్పష్టత వచ్చే అవకాశం ఉంది.

## డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి





మాడుగులపల్లి/నల్గొండ/మార్చి 01:(తెలంగాణ పత్రిక):-

మాడ్గులపల్లి మండలంలోని చర్లగూడెం గ్రామంలో అంబేద్కర్ యూత్ కమిటీ సభ్యులు గడ్డం మారయ్య, సిఆర్పిఎఫ్ కానిస్టేబుల్ మీసాల రమేష్ మరియు దాతల సహకారంతో మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి చేతుల మీదుగా భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించారు. గ్రామంలో ఉత్సాహభరిత వాతావరణంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి గ్రామ ప్రజలు, యువకులు పెద్ద ఎత్తున హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించే అవకాశం కలగడం తనకు గొప్ప గౌరవమని అన్నారు. అంబేద్కర్ ఆలోచనలు సమాజానికి దిశానిర్దేశం చేస్తాయని సమానత్వం, న్యాయం, సామాజిక న్యాయం కోసం ఆయన చేసిన కృషి చిరస్మరణీయమని పేర్కొన్నారు. యువత ఆయన ఆశయాలను ఆచరణలో పెట్టి సమాజాభివృద్ధికి కృషిచేయాలని పిలుపునిచ్చారు.కార్యక్రమంలో మాల మహానాడు జాతీయ అధ్యక్షులు తాళ్లపల్లి రవి, సామాజికవేత్త అంబేద్కర్ వాది డాక్టర్ జాడీ రాజు, షెడ్యూల్ కులాల సంక్షేమ సంఘం ఉమ్మడి నల్గొండ జిల్లా అధ్యక్షులు మాడుగుల శ్రీనివాస్, మాల మహానాడు నల్గొండ జిల్లా అధ్యక్షులు బొప్పని నగేష్, సర్పంచ్ కొండేటి జలంధర్, ఆదిమళ్ళ జానకిరాములు, కొండ్ర మహేష్, సాలయ్య, కట్ట సాలయ్య, బొప్పాని మధు, అశోక్, రవి, మీసాల రాంబాబు, 4వ వార్డ్ మెంబర్ బొంత రాము, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ జూనియర్ కళాశాల పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

- సిల్వర్ జూబ్లీ వేడుకలు

కామారెడ్డి ,మార్చ్ 1, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి జిల్లా కేంద్రంలోని లక్ష్మీదేవి గార్డెన్స్ లో ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 2000 -2002లో ఇంటర్మీడియట్ పూర్తి చేసుకున్న పూర్వ విద్యార్థుల సిల్వర్ జూబ్లీ వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన కామారెడ్డి మున్సిపల్ చైర్ పర్సన్ ఇప్ప ఉమారాణి శ్రీనివాస్ మాట్లాడుతూ అన్ని బంధాల కంటే స్నేహబంధం ఉన్నతమైనదని, స్నేహితులు ఒకరికొకరు సహకరించుకొని ముందుకు వెళ్లడం ఎంతో అభినందనీయమని అన్నారు. ఆర్థికంగా ఇబ్బందుల్లో ఉన్న స్నేహితులకు సహకరించడానికి ముందుకు వచ్చిన వసీం, నాగరాజు లను ప్రత్యేకంగా అభినందించడం జరిగింది. ఇన్ని రోజుల తర్వాత స్నేహితులు అందరూ ఒకే దగ్గర కలవడం మర్చిపోని అనుభూతులను కలిగించమని జీవితంలో ఉన్నత స్థాయికి చేరుకోవడానికి సహకరించిన ఉపాధ్యాయులకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో



బండి ప్రభాకర్,డాక్టర్ బాలు,రేవేల్లి శ్రీనివాస్,మాడూరి శ్రీనివాస్, ఆనంద్, నవీన్, శ్రీకాంత్ సాయిలు,పులి సుధాకర్,జానకి రామ్,సుధ,భవాని,సుమలత లతో పాటు మిత్ర బృందం పాల్గొన్నారు.

# భార్య హత్య నిందితుడి అరెస్ట్ డబ్బుల కోసం భార్యను పారతో కొట్టి హత్య

- చాకచక్యంగా ఛేదించిన రామాయంపేట్ పోలీసులు
- రామాయంపేట్ సీఐ వెంకట రాజా గౌడ్

మెదక్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) 01 మార్చి

డబ్బుల కోసం భార్యను పారతో కొట్టి హత్య చేసిన కేసును రామాయంపేట్ పోలీసులు దాకచక్యంగా ఛేదించారు. ఈ మేరకు నిర్వహించిన మీడియా సమావేశంలో రామాయంపేట్ సీఐ వెంకట రాజా గౌడ్ కేసు వివరాలను వెల్లడించారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం 2015 సంవత్సరంలో మృతురాలు వరలక్ష్మి, నిందితుడు ముతా త్రిమూర్తులకు రెండో వివాహం జరిగింది. వివాహానంతరం నిందితుడు ఇల్లరికం వచ్చి చేగుంటలో నివాసం ఉంటూ వచ్చాడు. వీరికి దుర్గాప్రసాద్ (10) అనే కుమారుడు ఉన్నాడు. రెండు సంవత్సరాల క్రితం కుటుంబ పోషణ కోసం వరలక్ష్మి కాళ్ళకల్ ఐటిసి కంపెనీలో ఉద్యోగానికి వెళ్లడం ప్రారంభించింది. ఈ నేపథ్యంలో నిందితుడు ఎలాంటి పని చేయకుండా ఇంట్లోనే ఉంటూ భార్యను డబ్బుల కోసం వేధించేవాడు. తరచూ జరిగే గొడవలతో భార్యపై ద్వేషం పెంచుకున్న నిందితుడు ఆమెను హత్య చేయాలని నిర్ణయించుకున్నాడు. తేదీ 21.02.2026 అర్ధరాత్రి భార్య, కుమారుడు నిద్రిస్తున్న సమయంలో ఇంట్లో ఉన్న పరతో వరలక్ష్మి తలపై దాడి చేయగా ఆమె అక్కడికక్కడే మృతి చెందింది. అనంతరం మృతురాలి వద్ద ఉన్న 39.55 గ్రాముల బంగారు పుస్తెలతాడు, రూ.5,000 నగదు, సెల్ ఫోన్ తీసుకుని అన్నవరం పారిపోయాడు. నమ్మదగిన సమాచారం మేరకు రామాయంపేట్ సీఐ వెంకట రాజా గౌడ్ నేతృత్వంలో ప్రత్యేక బృందం నిఘా ఏర్పాటు చేసి, 01.03.2026



ఉదయం చేగుంట బస్టాండ్ వద్ద నిందితుడిని అరెస్ట్ చేసింది. అతని వద్ద నుంచి బంగారు పుస్తెలతాడు, రెండు సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకుని జ్యుడిషియల్ రిమాండ్‌కు తరలించారు. ఈ కేసును ఛేదించిన రామాయంపేట్ సీఐ వెంకట రాజా గౌడ్, తూప్రాన్ సీఐ రంగకృష్ణ, చేగుంట ఎస్ఐ చైతన్యకుమార్ రెడ్డి, ఎస్ఐ భిక్యా నాయక్, కానిస్టేబుళ్లు భాస్కర్, రాజశేఖర్, సాజిద్ అలీ, హోంగార్డ్ రవీందర్‌లను మెదక్ జిల్లా ఎస్పీ గారు అభినందించారు.

# ఘనంగా అమ్మవారికి లక్ష కుంకుమార్చన

- భక్తిశ్రద్ధలతో సాగిన శ్రీ రామలింగేశ్వర స్వామి జాతర తొలి రోజు ప్రారంభమైన కార్యక్రమాలు

మిర్యాలగూడ ప్రతినిధి//మార్చి 1:(తెలంగాణ పత్రిక):-

నల్గొండ జిల్లా వేములపల్లి మండల పరిధిలోని ఆమనగల్లు గ్రామంలో ఉన్న ప్రాచీన క్షేత్రం శ్రీ పార్వతి రామలింగేశ్వర స్వామి ఆలయంలో నిర్వహిస్తున్న శ్రీ శ్రీ రామలింగేశ్వర స్వామి దేవస్థానం జాతర తొలి రోజు కార్యక్రమాలు భక్తిశ్రద్ధలతో ఘనంగా ప్రారంభమయ్యాయి. జాతరలో భాగంగా మొదటి రోజు ఉదయం 10 గంటలకు శాస్త్రోక్తంగా గణపతి ప్రార్థనతో పూజా కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. అనంతరం పంచామృత రుద్రాభిషేకం, అమ్మవారికి లక్ష కుంకుమార్చన, అష్టోత్తర శతనామ పూజలు, మంగళ నీరాజన కార్యక్రమాలు వైభవంగా నిర్వహించబడ్డాయి. వేద మంత్రోచ్చారణల మధ్య పూజలు సాగుతుండగా ఆలయ ప్రాంగణం భక్తి వాతావరణంతో మార్మోగింది. ఈ పూజా కార్యక్రమాలను వేద పండితులు సతీష్ శర్మ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. జాతర తొలి రోజున నలుమూలల గ్రామాల నుంచి వచ్చిన మహిళా భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొనడం విశేషం. సుమారు 300 మందికి పైగా భక్తులు ఈ పవిత్ర పూజల్లో పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులయ్యారు. లక్ష కుంకుమార్చన పూజలో పాల్గొనడం వల్ల సౌభాగ్యం, శాంతి, సకల శుభాలు కలుగుతాయనే విశ్వాసంతో మహిళలు ప్రత్యేక భక్తితో పూజలు నిర్వహించారు. పూజా కార్యక్రమాల అనంతరం దేవాలయ కమిటీ చైర్మన్ బ్రహ్మదేవ విద్యాసాగర్, గ్రామ సర్పంచ్ పిల్లల సందీప్ ఆధ్వర్యంలో అన్నదాతల సహకారంతో ఘనంగా అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ అన్నదానంలో పాల్గొన్న భక్తులు ప్రసాద స్వీకరణతో ఆనందం వ్యక్తం చేశారు. ఐదు



రోజుల పాటు కొనసాగనున్న ఈ జాతరలో భాగంగా ప్రతిరోజూ వివిధ పూజా కార్యక్రమాలు, ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ తెలిపింది. గ్రామ ప్రజలు,భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని జాతరను విజయవంతం చేయాలని నిర్వాహకులు కోరారు. భక్తి, ఐక్యత, సంప్రదాయాల ప్రతీకగా నిలిచే ఈ జాతర ఆమనగల్లు గ్రామానికి ప్రత్యేక శోభను తీసుకువచ్చిందని గ్రామ పెద్దలు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో లక్ష్మీదేవిగూడెం సర్పంచ్ ఎలికట్టి భరత్, ఉప సర్పంచ్ శాలెం రాజు, వార్డ్ మెంబర్లు కాంగ్రెస్ పార్టీ నాయకులు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# పేకాట బెట్టింగ్ వంటి చట్టవ్యతిరేక కార్యకలాపాల పై కఠిన చర్యలు

- టాస్క్ ఫోర్స్ దాడుల్లో 9 మంది అరెస్ట్
- రూ.28,296 నగదు, 6 మొబైల్ ఫోన్లు, ఒక కారు, 5 బైక్లు స్వాధీనం
- మెదక్ జిల్లా ఎస్పీ. డి. వి. శ్రీనివాస రావు ఐపీఎస్

మెదక్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) 01 మార్చి

మెదక్ జిల్లా కౌడిపల్లి మండలం బుజరాంగ్‌పల్లి గ్రామ శివారులో పేకాట ఆడుతున్న వారిపై టాస్క్ ఫోర్స్ పోలీసులు ఆకస్మిక దాడులు నిర్వహించి 9 మందిని అరెస్ట్ చేశారు. జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాస రావు ఐపీఎస్ ఆదేశాల మేరకు ఈ ఆపరేషన్ చేపట్టినట్లు పోలీసులు తెలిపారు. విశ్వసనీయ సమాచారం ఆధారంగా టాస్క్ ఫోర్స్ ఇన్స్పెక్టర్ రాజశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో పోలీసులు దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో 9 మంది జూదగాళ్లను అదుపులోకి తీసుకొని వారి వద్ద నుంచి రూ.28,296 నగదు మరియు 6 మొబైల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. అరెస్టయిన వారిని వడ్ల ఎల్లం, వంజరి మల్లేశం, ఉసికె దుర్గేష్, బక్క వీరేశం, మహంకాళి ప్రకాష్, గుడాల హరి, పనిముక్కలా రామ్ శశిధర్ గౌడ్, గంగారాం మల్లేశం, జాతీగరి కృష్ణగా పోలీసులు గుర్తించారు. వారిని కౌడిపల్లి పోలీస్ స్టేషన్‌కు తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ జిల్లాలో పేకాట, బెట్టింగ్ వంటి చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు




తప్పవని హెచ్చరించారు. ఇలాంటి అక్రమాల వల్ల అనేక కుటుంబాలు నష్టపోతున్నాయని, ముఖ్యంగా యువత తప్పుదారుల్లోకి వెళ్లకుండా జాగ్రత్త వహించాలని సూచించారు. అక్రమ కార్యకలాపాలపై సమాచారం అందించి ప్రజలు పోలీసులకు సహకరించాలని కోరారు.

# క్రీడా పోటీలు విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం క్రమశిక్షణ నాయకత్వ లక్షణాలను పెంపొందిస్తాయి

- BVRIT కళాశాలలో భగ్గిలా పోటీ కార్యక్రమం
- జిల్లా అదనపు ఎస్పీ శ్రీ ఎస్. మహేందర్

మెదక్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక)01 మార్చి




BVRIT కళాశాలలో నిర్వహించిన భగ్గిలా పోటీ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి మెదక్ జిల్లా అదనపు ఎస్పీ ఎస్. మహేందర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు విద్యతో పాటు క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాల్లో కూడా చురుకు గా పాల్గొనాలని సూచించారు. ఇలాంటి పోటీలు విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం, క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలను పెంపొందిస్తాయని తెలిపారు. సమాజంలో బాధ్యతాయుతమైన పౌరులుగా ఎదగాలంటే కష్టపడే తత్వం అవసరమని అన్నారు.ఈ కార్యక్రమంలో కళాశాల యాజమాన్యం, అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మాజీ సర్పంచ్ కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే చింత ప్రభాకర్



సంగారెడ్డి మార్చ్ 01 (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి...

సంగారెడ్డి జిల్లా కొండాపూర్ మండలంలో అనంతసాగర్ గ్రామంలో మాజీ సర్పంచ్ లక్ష్మారెడ్డి మృతిచెందడం పట్ల సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు.ఆదివారం గ్రామానికి వెళ్లి ఎమ్మెల్యే ఇంద్రారెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ లక్ష్మారెడ్డి మరణం తనను తీవ్రంగా కలిసి వేసిందని తెలిపారు ఇంద్ర రెడ్డి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. బలమైన నాయకుడు గా ఉన్నటువంటి ఆయనకు ఇలాంటి మరణం సంభవించడం తోచనీయమని స్పష్టమైన లీడర్‌కు ఇలాంటి రావడం అంటే సమాజంలో అందరికీ ఉన్నటువంటి మరణాలే గాని మంచి లీడర్ కు రావడం సంతోషకరం కాదని ఆయన తెలిపారు. కొండాపూర్ మండలంలో ఇలాంటి లీడర్ ఉండడం గొప్ప విషయం అని చింతా ప్రభాకర్ ఎమ్మెల్యే తెలియజేశారు.

# పట్కర్ సమాజ్ ఆధ్వర్యంలో సంగారెడ్డి మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ కౌన్సిలర్ లకు సన్మానం

- ముఖ్య అతిథిగా హాజరైన టీజిఐఐసి చైర్ పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి





సంగారెడ్డి మార్చ్ 01 (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి...

నూతనంగా ఎన్నికైన సంగారెడ్డి మున్సిపల్ చైర్మన్ , వైస్ చైర్మన్ లతో పాటు పలువురు కౌన్సిలర్ లను పట్కర్ సమాజ్ ఆధ్వర్యంలో పాత బస్టాండ్ సమీపం లోని ఎస్ఎస్ కే భవన్ లో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమానికి టీజిఐఐసి చైర్ పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. చైర్ పర్సన్ కూన వనితా సంతోష్, వైస్ చైర్మన్ షఫీ హాఫీజ్ లతో పాటు నూతనంగా ఎన్నికైన కౌన్సిలర్ లు తోపాజీ వీణా హరీష్, శ్రీకాంత్ గౌడ్, సంగీతా మహేష్ ల ను పట్కర్ సమాజ్ సభ్యులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో టీపిసిసి ప్రధాన కార్యదర్శి తోపాజి అనంత్ కిషన్, కాంగ్రెస్ నాయకుడు కూన సంతోష్, పట్కర్ సమాజ్ అధ్యక్షుడు కోనేరీ చందర్, మాజీ ప్రధాన కార్యదర్శి చవాన్ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణికి అధికారులు సకాలంలో హాజరు కావాలి

**- జిల్లా కలెక్టర్ అంకిత్.**



భద్రాద్రి కొత్తగూడెం తెలంగాణ పత్రిక మార్చి 1

మార్చి 02వ తేదీ, సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించనున్న ప్రజావాణి కార్యక్రమానికి అన్ని శాఖల జిల్లా అధికారులు సకాలంలో హాజరుకావాలని జిల్లా కలెక్టర్ అంకిత్ తెలిపారు. ప్రజలు తమ తమ సమస్యలకు సంబంధించిన అంశాలపై లిఖితపూర్వక ఫిర్యాదులను సమర్పించాలని సూచించారు. ఉదయం 10.30 గంటలకు ప్రజావాణి కార్యక్రమం ప్రారంభమవుతుందని కలెక్టర్ పేర్కొన్నారు. సంబంధిత శాఖాధికారులు ప్రజల నుండి అందిన ఫిర్యాదులను వెంటనే స్వీకరించి, తగిన చర్యలు తీసుకునేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు.

## మధుర బస్తీలో ఇఫ్తార్ విందు

**- ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు పాల్గొన్నారు**



భద్రాద్రి కొత్తగూడెం తెలంగాణ పత్రిక మార్చి 1

కొత్తగూడెం పట్టణంలోని మధుర బస్తీలో పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా నిర్వహించిన ఇఫ్తార్ విందు కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు ముఖ్య అతిథిగా హాజరై ముస్లిం సోదరులతో కలిసి ఉపవాస విరమణ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, రంజాన్ పండుగ సోదరభావం, సహనం, దానం వంటి గొప్ప విలువలను మనకు తెలియజే స్తుందని పేర్కొన్నారు. సమాజంలో ఐక్యత, శాంతి నెలకొనాలని ఆకాంక్షించారు. ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్.కె. షాబీర్ పాష, ఎర్ర లింగేష్, సినీ ప్రముఖులు.. మద్దెల శివ కుమార్ తదితర నాయకులు, స్థానిక ప్రముఖులు, యువకులు, పెద్ద సంఖ్యలో ముస్లిం సోదరులు పాల్గొన్నారు. కార్యక్రమం భక్తి, ఐక్యతా భావంతో సాగింది.ు

## విజయవంతంగా ముగిసిన “దోమలతో యుద్ధం“

**- అకారపు అరుణ్ పటేల్**

మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ మార్చ్ 1 తెలంగాణ పత్రిక

వెంకట్ రెడ్డి నగర్ డివిజన్ ప్రజల ఆరోగ్య పరిరక్షణే ధ్యేయంగా ఉప్పల్ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు ఆకారపు అరుణ్ తన సొంత నిధులతో కొనుగోలు చేసిన కొత్త ఫాగింగ్ మెషిన్ ప్రారంభోత్సవం ఘనంగా జరిగింది. మన ప్రియతమ నాయకులు, ఉప్పల్ నియోజకవర్గ ఇంచార్జ్ మందమూళ్ళ పరమేశ్వర్ రెడ్డి చేతుల మీదుగా ఈ ఫాగింగ్ మెషిన్‌ను ప్రారంభించడం జరిగింది హైదరాబాద్ వ్యాప్తంగా దోమల బెడద తీవ్రంగా ఉన్న నేపథ్యంలో, ప్రభుత్వం చేస్తున్న కృషికి తోడుగా మన వంతు బాధ్యతగా ఈ మెషిన్‌ను అందుబాటులోకి తెచ్చాం ఇకపై డివిజన్ వ్యాప్తంగా నిరంతరం ఫాగింగ్ నిర్వహించి, సీజనల్ వ్యాధుల నుండి ప్రజలను కాపాడుకుంటాం అని అన్నారు ఈ కార్యక్రమానికి విచ్చేసి మాకు దిశానిర్దేశం చేసిన పరమేశ్వర్ రెడ్డికి, అలాగే పెద్ద ఎత్తున పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు జిలీల్ పాషా ఉపేందర్ రెడ్డి శ్రీనివాస్ చారి మల్లయ్య బాలయ్య సందీప్ కాసిం గౌడ్ గొలుసుల స్వామి కిషోర్ భాస్కర్ బొట్టు యాదగిరి శ్రీరాములు అరుణ్ సాయి సతీష్ జంగయ్య రంజిత్ రెడ్డి దేవయ్య కృష్ణ వీరేష్ లోకేష్ మట్ట అంజయ్య గంగపుత్ర ప్రదీప్ టిల్లు జాంగిర్ ముస్తఫా సిద్ధులు భాను అశోక్ భాస్కర్ అశోక్ చిచ్చా ప్రభాకర్ హరీష్ నాగ చారి దామోదర్ తోట శ్రీను శ్రీశైలం రాకేష్ శ్రీనివాస్ చారి కుండ నాగరాజు సురేష్ రఘు పటేల్ నాగమల్లయ్య రామచందర్ బాలాజీ నీరజ్ అజయ్ యాదగిరి నవీన్ దినేష్ లింగం భాష అలీ శివ రాజేష్ సాయి శ్రవణ్ ప్రవీణ్ సోమరాజు మహిళ కాంగ్రెస్ నాయకులు లక్ష్మి ధనలక్ష్మి సంధ్య యాదమ్మ అనిత స్థానిక ప్రజలకు హృదయపూర్వక ధన్యవాదాలు.

# ఏజెన్సీ ప్రాంత ప్రజలకు మెరుగైన వైద్యం అందించడమే ప్రభుత్వ లక్ష్యం





**- 10.70 కోట్లతో 30 పడకల ఆసుపత్రి భవన నిర్మాణానికి శంకుస్థాపన చేసిన**
**- మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి.**

భద్రాద్రి కొత్తగూడెం తెలంగాణ పత్రిక మార్చి 1

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండల కేంద్రంలో ఆదివారం నాడు రాష్ట్ర రెవిన్యూ, గృహనిర్మాణ, సమాచార, పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆదివారం నూతన 30 పడకల ప్రభుత్వ ఆసుపత్రి భవన నిర్మాణానికి ఘనంగా శంకుస్థాపన చేశారు. మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు పోరిక బలరాం నాయక్, భద్రాచలం శాసనసభ్యులు తెల్లం వెంకట్రావు, జిల్లా కలెక్టర్ అంకిత్, ఐటీడీఏ పీవో రాహుల్, తో కలిసి మంత్రి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. సుమారు 10 కోట్ల 70 లక్షల రూపాయల స్టేట్ గవర్నమెంట్ ఫండ్ (టీజీఎం ఎస్ఐటిసి) నిధులతో ఈ అత్యాధునిక ఆసుపత్రి భవనాన్ని నిర్మిస్తున్నట్లు ఈ సందర్భంగా వెల్లడించారు. శంకుస్థాపన అనంతరం ఆసుపత్రిలో అంకితభావంతో పనిచేస్తున్న వైద్యులను, సిబ్బందిని మంత్రి పొంగులేటి ప్రత్యేకంగా అభినందించారు. ఏజెన్సీ ప్రాంత ప్రజలకు వారు అందిస్తున్న నిస్వార్థ సేవలను కొనియాడుతూ, వారికి ప్రభుత్వం తరపున ప్రశంసా పత్రాలను అందజేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో మంత్రి మాట్లాడుతూ, చర్ల మండలంలోని మారుమూల ప్రాంత ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించడమే తమ ప్రభుత్వ ప్రధాన ఉద్దేశమని అన్నారు . వైద్యులు, సిబ్బంది చేస్తున్న కృషి గర్వించదగ్గదని, భవిష్యత్తులో ఆసుపత్రి అభివృద్ధికి ప్రభుత్వం అన్ని రకాల సహకారాన్ని అందిస్తుందని హామీ ఇచ్చారు. ఆసుపత్రికి వచ్చే నిరుపేద రోగులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా, ప్రైవేటు ఆసుపత్రులకు దీటుగా నాణ్యమైన చికిత్స అందించాలని మంత్రి ఈ సందర్భంగా వైద్యులకు సూచించారు. జిల్లా కలెక్టర్ అంకిత్ మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంత ప్రజల ఆరోగ్య అవసరాలను దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం ఈ 30 పడకల ఆసుపత్రిని మంజూరు చేసిందని తెలిపారు. భవన నిర్మాణ పనులను నాణ్యతతో, నిర్ణీత గడువులోగా పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఆసుపత్రి అందుబాటులోకి వస్తే మారుమూల గ్రామాల ప్రజలకు మెరుగైన అత్యవసర వైద్య సేవలు స్థానికంగానే లభిస్తాయని ఆయన అన్నారు .ఏజెన్సీ ప్రాంతాల్లో ఆరోగ్య మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యత ఇస్తున్నామని, ఈ నూతన భవనం అందుబాటులోకి వస్తే స్థానిక గిరిజనులకు ప్రజలకు పెద్ద ఊరట లభిస్తుందని ఎంపీ బలరాం నాయక్, ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు తెలిపారు . ఈ కార్యక్రమంలో డి.సి.హెచ్.ఓ రవి బాబు, స్థానిక సర్పంచ్ పూజారి సామ్రాజ్యంఈ అన్ని శాఖల జిల్లా అధికారులు, వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది, ప్రజా ప్రతినిధులు, అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

## తెలంగాణ నర్సింగ్ ఆఫీసర్స్ అసోసియేషన్ పోరాటం ద్వారానే సమస్యల పరిష్కారం

**- టిఎన్ఓఏ రాష్ట్ర అధ్యక్షులు రవి కిరణ్**

జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి మార్చి 1 తెలంగాణ పత్రిక:




తెలంగాణ నర్సింగ్ ఆఫీసర్స్ అసోసియేషన్ సమస్యల పరిష్కార సాధన కోసం ప్రతి ఒక్కరూ పోరాటం చేయాల్సిన బాధ్యత ఉందన్నారు. సమస్యల పరిష్కారం చేయాలంటే కలిసికట్టుగా ఉండి చేయడం కోసం ఒక యూనిట్ గా ఏర్పడి తమ సమస్యలను ముందుకు తీసుకు వెళ్లేందుకు ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలన్నారు. ఉద్యోగంలో ప్రతి ఒక్కరు భాగస్వాములై ఉన్నప్పుడే పరిష్కారానికి మార్గదర్శకులు అవతారన్నారు. యూనియన్లు గా ఏర్పడి వారి సమస్యల సాధన కోసం చేస్తున్న పోరాటం చేసి సమస్యలను సాధించుకోవచ్చు అన్నారు. తెలంగాణ నర్సింగ్ ఆఫీసర్స్ అసోసియేషన్ భూపాలపల్లి శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసి వారు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకొని పరిష్కార దిశ లో ముందుకు వెళ్దాం అన్నారు. పోరాటం చేయకుండానే సమస్యలు పరిష్కారం కావన్నారు. తెలంగాణ స్టాఫ్ నర్స్ ఆఫీసర్ ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి తమ సమస్యలను తీర్చేందుకు తమ వంతు కృషి చేస్తామన్నారు. స్టాఫ్ నర్స్ ఆఫీసర్స్ సమస్యలు ఆడపిల్లలకు రక్షణ, డ్యూటీలో పై అధికారుల ఒత్తిడి, ప్రమోషన్లు పారదర్శకత, డ్యూటీలో పనిచేస్తున్నప్పుడు రాజకీయ ఒత్తిడితో పాటు అనాధికారుల ఒత్తిడి, ఉద్యోగంలో ఉండవలసిన విలువలు అసభ్యకరంగా ప్రవర్తిస్తున్నారన్నారు. మరెన్నో తదితర సమస్యలు ఎదుర్కొంటున్న రని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శివ సాయి కృష్ణ అన్నారు. జిల్లా ప్రభుత్వ జనరల్ హాస్పిటల్ తో పాటు రెండు సామాజిక హాస్పిటల్స్, జిల్లాలో 17 పీహెచ్ సి కేంద్రాలు ఉన్నాయని అందులో దాదాపు 250 మంది నర్సింగ్ ఆఫీసర్‌గా పని చేస్తున్నారని రాష్ట్ర గౌరవ అధ్యక్షులు విద్యాసాగర్ అన్నారు. పోరాటం ద్వారానే సమస్యలు పరిష్కార దిశకు వస్తాయన్నారు. అనంతరం రాష్ట్ర జిల్లా కమిటీ నాయకులకు శాలువాలతో సత్కరించి పూల బోకలను అందజేశారు. భూపాలపల్లి జిల్లా గౌరవాధ్యక్షురాలు రాణి, జిల్లా అధ్యక్షులు జన్నుకుమార్, ఉపాధ్యక్షులు రణధీర్, నీరాజా రాణి, బాలమణి విజయలక్ష్మి, రాణి తదితరులు పాల్గొన్నారు.

# పెరిగిన కరువు బత్యాన్ని వెంటనే అమలు చేయాలి

**- తెలంగాణ ప్రగతిశీల బీడీ వర్కర్స్ యూనియన్ ( టి యు సి ఐ) జిల్లా ఉపాధ్యక్షులు బి మల్లేష్,**

తెలంగాణ పత్రిక మార్చ్ 1 బోధన్ మండలం.



నిజామాబాద్ జిల్లా, మోస్రా మండలం చింతకుంట గ్రామంలో ఆదివారం రోజు బీడీ కార్మికులతో జరిగిన సమావేశంలో తెలంగాణ ప్రగతిశీల బీడీ వర్కర్స్ యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు బి. మల్లేష్ మాట్లాడుతూ తెలంగాణలో బీడీ పరిశ్రమలో సుమారు 7 లక్షల మంది బీడీ కార్మికులు పనిచేస్తున్నారు. వీరికి కరువు భత్యం 55 పాయింట్లు పెరిగింది. పాయింటుకు పది పైసలు చొప్పున రూ 5- 50 పైసలు చొప్పున ప్రతి 1,000 బీడీలకు అదనంగా కూలి చెల్లించాలి అదేవిధంగా నెలసరి జీతాల ఉద్యోగులకు నెల ఒకటి 165 రూపాయలు పెరిగింది అదేవిధంగా బీడీ ప్యాకర్లకు రోజుకు రు 5- 50 పైసలు చొప్పున వివిధ నమూనా కలిగి నటువంటి బీడీ ప్యాకింగ్ కు లక్షకు ఎంత అనేటటువంటిది నిర్ణయించ బడుతుంది ఈ పెరిగినటువంటి కరువు భత్యం ఏప్రిల్ నుంచి అమల్లోకి వస్తుంది . ఈ కరువు భత్యం పెరుగుదల రాష్ట్రంలో గల 7 లక్షల మంది బీడీ కార్మికులకు ప్రయోజనం చేకూరుతుంది .కనుక బీడీ లుచుట్టే కార్మికులు నెలసరి వేతనాల ఉద్యోగులు బీడీ ప్యాకింగ్ కార్మికులు అందరూ ఐక్యంగా సంఘటితంగా యజమాన్యాలతో పోరాడి అమలు చేయించుకోవాల్సిందిగా తెలంగాణ ప్రగతిశీల బీడీ వర్కర్స్ యూనియన్ కార్మికులందరికీ విజ్ఞప్తి చేస్తుంది ఈ ప్రెస్ మీట్ లో యూనియన్ గ్రామ కమిటీ నాయకులు డి.పద్మ, రైమున్నీసా, ఎస్. సుజాత, ఎన్.సుశీల, డి. గౌరీ, బి. సావిత్రి,సుజాత,సి.లక్ష్మి, బి. పద్మ,జి. గంగామణి,ఎస్. కళావతి తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించాలి ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ మార్చ్ 1 తెలంగాణ పత్రిక



రామంతపూర్ పాలిటెక్నిక్ గ్రౌండ్‌లో సెయింట్ జాన్స్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్,హైదరాబాద్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఛాంపియన్ లీగ్ కార్యక్రమానికి ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి మల్కాజ్‌గిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యాభివృద్ధి సమాజ ప్రగతికి మూలాధారం అని పేర్కొన్నారు. విద్యార్థులు క్రమశిక్షణతో, పట్టుదలతో ముందుకు సాగాలని సూచించారు. ఇటువంటి కార్యక్రమాలు విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు. కార్యక్రమ నిర్వాహకులు ప్రజాప్రతినిధులకు కృతజ్ఞతలు తెలియజేస్తూ, భవిష్యత్తులో మరిన్ని విద్యా, సామాజిక కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు బీజేపీ నేతలు తదితరులు పాల్గొన్నారు.

Editor, Printer, publisher and owned by B. VENKATESHAM, printed at RAMANI WEB OFFSET PRINTERS, H. NO. 8-82/11/1,Auto Nagar, village Bommakal, Mdl and District :Karimnagar -500001. Telangana state, published at H. NO. 9-10/7A Krishna nagar, Bommakal village Mdl and district Karimnagar 505001,Telangana state, Editor :B. VENKATESHAM Cell :8341110143

# మల్కాజ్‌గిరి ట్రాఫిక్ పోలీసులచే వారాంతపు ప్రత్యేక డ్రంక్ & డ్రైవ్ తనిఖీలు

మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ మార్చ్ 1 తెలంగాణ పత్రిక

మల్కాజ్‌గిరి ట్రాఫిక్ పోలీసులు వారాంతంలో ప్రత్యేక డ్రంక్ డ్రైవింగ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ డ్రైవ్ నిర్వహించారు, ఫలితంగా 299 మంది నేరస్థులను అరెస్ట్ చేశారు.కేసుల వాహనాల వారీగా వివరాలు ఇలా ఉన్నాయి: ద్విచక్ర వాహనాలు: 256, త్రిచక్ర వాహనాలు:12, నాలుగు చక్రాల వాహనాలు: 30, భారీ వాహనాలు: 1, రక్తంలో ఆల్కహాల్ సాంద్రత స్థాయిల ఆధారంగా నేరస్థులను వర్గీకరించారు:, 299, (266) నేరస్థుల BAC స్థాయిలు 36mg/100 ml నుండి 200mg/100 ml వరకు ఉన్నాయిద, (24) నేరస్థుల BAC స్థాయిలు 201mg/100 ml నుండి 300mg/100 ml వరకు ఉన్నాయి, (9) నేరస్థుల BAC స్థాయిలు 301mg/100 ml నుండి 550 mg/100 ml వరకు ఉన్నాయి, అన్ని నేరస్థులను న్యాయస్థానం ముందు హాజరుపరుస్తారు. మద్యం సేవించి వాహనం నడపడం తీవ్రమైన నేరమని మల్కాజ్‌గిరి పోలీసులు పునరుద్ఘాటించారు. ఎవరైనా మద్యం మత్తులో వాహనం నడుపుతూ ప్రాణాంతక ప్రమాదానికి కారణమైతే, అటువంటి వ్యక్తులపై భారతీయ న్యాయ సంహిత, 2023 (హత్యకు సమానం కాని నేరపూరిత నరహత్య) సెక్షన్ 105 కింద కేసు నమోదు చేయబడుతుంది. ఈ సెక్షన్ కింద గరిష్ట శిక్ష 10 సంవత్సరాల జైలు శిక్షతో పాటు జరిమానా విధించబడుతుంది. గత వారంలో (23.02.2026 నుండి 28.02.2026 వరకు) న్యాయస్థానాలలో మొత్తం 265 DD కేసులు పరిష్కరించబడ్డాయి,ఇందులో (06) వ్యక్తికి జరిమానా + జైలు, (05) వ్యక్తికి జరిమానా + సామాజిక సేవ, (254) వ్యక్తికి మాత్రమే జరిమానా విధించబడింది. డిసిపి మల్కాజిగిరి కమిషనరేట్ ప్రకటన విడుదల చేశారు.

# గుండోజీ రంగాదాసు ఎడ్యుకేషనల్ ట్రస్ట్ నూతన కార్యవర్గ ఎన్నిక

అబ్దుల్లాపూర్‌మెట్ మార్చ్ 01( తెలంగాణ పత్రిక ):

రంగారెడ్డి జిల్లా, అబ్దుల్లాపూర్‌మెట్ మండల పరిధిలోని బండరావిరాల గ్రామంలో గుండోజీ రంగదాసు ఎడ్యుకేషనల్ ట్రస్ట్ నూతన కార్యవర్గ ఎన్నిక నిర్వహించ బడింది. ట్రస్ట్ వ్యవస్థాపకుల బండరావిరాల గ్రామ సర్పంచ్ కందికంటి విజయ్ కుమార్ ఆధ్వర్యంలో కమిటీని ఎన్నుకోవడం జరిగింది.గ్రామ అభివృద్ధి, విద్య, సామాజిక సేవా కార్యక్రమాలను సమర్థవంతంగా ముందుకు తీసుకెళ్లే ఉద్దేశంతో సభ్యులను వివిధ బాధ్యతలకు ఎంపిక చేశారు.సలహాదారులు కోదాసు శ్యామ్ సుందర్,నెమరగోముల ముత్యాలు,ఏర్పుల నవీన్ కుమార్. అధ్యక్షులు ఏర్పుల నరేష్, ప్రధాన కార్యదర్శి కొత్త ప్రశాంత్ గౌడ్,ఉపాధ్యక్షులు కందికంటి నిఖిల, నెమరగోముల కరుణ్,ఒంగూరి రమేష్,కోశాధికారి కందికంటి మధు,సహాయ కార్యదర్శులు,పిల్లి పూజిత,ఏమ్ముల శివ శంకర్ ని ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా సర్పంచ్ కందికంటి విజయ్ కుమార్ మాట్లాడుతూ యువత సామాజిక బాధ్యతతో ముందుకు రావడం అభినందనీయమని, నూతన కార్యవర్గం గ్రామ అభివృద్ధిలో తమ వంతు పాత్ర పోషించాలని సూచించారు. ట్రస్ట్ ద్వారా విద్యా పరమైన సేవా కార్యక్రమాలను నిరంతరం కొనసాగిస్తామని ఆయన పేర్కొన్నారు.నూతనంగా ఎన్నికైన అధ్యక్షులు ఏర్పుల నరేష్,ఇతర సభ్యులు తమపై ఉంచిన నమ్మకానికి



సర్పంచ్‌కి అడ్వైజర్లకు,గ్రామస్తులకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా స్వచ్ఛందంగా విద్యార్థులకు విద్యనందిస్తున్న ట్యూటర్లను ట్రస్టు సభ్యులు సన్మానించారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ దూస శంకర్ ముదిరాజ్,వార్డు సభ్యులు గుండ్ల భవాని - శివ ముదిరాజ్,ఏర్పుల హరికృష్ణ,గ్రామ యువకులు కందికంటి కృష్ణ, ట్యూషన్ పాయింట్ కమాండర్లు,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# మాజీ మున్సిపల్ చైర్మన్ ని పరామర్శించిన బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కంఠారెడ్డి

మెదక్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) 01 మార్చి

మెదక్ మున్సిపాలిటీ మాజీ చైర్మన్ మల్లికార్జున్ గౌడ్ గారి పైన రాజకీయ కక్ష సాధింపు చర్యలో భాగంగా అక్రమ కేసు లు బనాయించి శనివారం తెల్లవారుజామున పదుల సంఖ్యలో మెదక్ టౌన్ పోలీస్ లు మల్లికార్జున్ గౌడ్ గారి ఇంట్లో చొరబడి అన్యాయంగా,మెదక్ ఎమ్మెల్యే గారి అండదండలతో అక్రమంగా అరెస్ట్ చేసి, కుటుంబ సభ్యులని భయపెట్టి,అసభ్యంగా ప్రవర్తించి అరెస్ట్ చేసిన విషయం తెలిసి మాజీ మున్సిపాలిటీ చైర్మెన్ మల్లికార్జున్ గౌడ్ ని ఈరోజు పట్టణం లోని వారి నివాసం లో స్థానిక కార్యకర్తలతో కలిసి పరామర్శించిన బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు,మెదక్ నియోజకవర్గ ఇంచార్జ్ కంఠారెడ్డి తిరుపతి రెడ్డి గారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మున్సిపల్ ఎన్నికల సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ అత్యధిక స్థానాల్లో విజయం సాధించి మున్సిపాలిటీ కైవసం చేసుకుంటాది అని తెలిసి స్థానిక ఎమ్మెల్యే గారు మరియు వారి అనుచరులు, బీఆర్ఎస్ నాయకుల పైన పోలీసుల అండతో అక్రమంగా కేసులు బనాయించి భయ బ్రాంతులకు గురిచేసి ఎలాగైనా గెలవాలి అని అడ్డదారులు తొక్కుతున్నారు. మిరెన్ని అక్రమ కేసులు పెట్టిన చివరికి న్యాయస్థానం లో న్యాయమే గెలిచింది. బీఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలపైన ఎన్ని అక్రమ కేసులు పెట్టిన చివరకు ప్రజల మద్దతు బీఆర్ఎస్ కె ఉందని, రాజకీయంగా ఎదుర్కోలేక ఇలా చిల్లర కేసులతో కక్ష సాధింపు చర్యలతో అక్రమంగా కేసులకు పాల్పడుతున్నారు ఇకనైనా కక్ష సాధింపు చర్యలు మని పాలన పైన దృష్టి పెట్టి ప్రజలకు బాగు చేయాలని హెచ్చరించారు. మున్సిపల్ ఎన్నికల సమయంలో అధికారపార్టీ ఎమ్మెల్యే, స్థానిక కాంగ్రెస్ నాయకులు కోడ్ ఉల్లగించిన,డబ్బులు పంపిణీ చెందిన పోలీసులు వారి పైన ఎటువంటి చర్యలు తీసుకోలేదని ఆరోపించారు, పోలీసులు అధికారపార్టీ



కార్యకర్తలుగా పనిచేస్తున్నారు అని ఆగ్రహం వ్యక్తం చేశారు.బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తల పైన ఎన్ని కేసులు పెట్టిన చివరగా న్యాయ స్థానంలో న్యాయమే గెలుస్తాది అని తెలియజేసారు ,పార్టీ నాయకులు ,కార్యకర్తలు అధైర్యపడద్దు మీకు అన్ని రకాలుగా అండగా ఉంటాము అని తెలియజేసారు కార్యక్రమంలో వారి వెంట మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కసిరెడ్డి మాణిక్య రెడ్డి,మాజీ పిఏసిఎస్ ఛైర్మెన్ మరియు కల్వకుంట గ్రామ సర్పంచ్ అందే కొండల్ రెడ్డి,బీఆర్ఎస్వీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పడాల సతీష్,ఏడుపాయల దేవస్థాన మాజీ ఛైర్మెన్ సాతెల్లి బాలాగౌడ్, మాజీ కాన్సిలర్ మెంగాని నర్సింలు స్థానిక నాయకులు చంద్రమోహన్ గౌడ్, గంజి నవీన్, వడ్ల నాగరాజు, నాగరాజు, వినయ్, తలారి సంతోష్, మెకానిక్ రాజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అమాయకుల ఆత్మ బలిదానాలకు నిలయం బిఆర్ఎస్

- నీకు బెయిల్ వచ్చింది అమాయక ప్రజలకు ఎందుకు బెల్ రావడం లేదు
- ఎస్సీ బీసీ మైనార్టీల కుటుంబాలు వీధిన పడ్డాయి
- టిఆర్ఎస్ పార్టీకి వెన్నతో పెట్టిన విద్యనే కదా ప్రజలను మోసం చేయడం

మెదక్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) 01 మార్చి

మెదక్ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో మున్సిపల్ వైస్ చైర్మన్ దొంతి నరేష్ గౌడ్ మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాస్తవాలు ప్రజల్లోకి వెళ్లడం లేదని, వాస్తవమేదో అవాస్తవమేదో ప్రజలకు చేరాల్సిన అవసరం ఉందని అన్నారు. అక్రమ అరెస్టులు దాడులు అంటున్నారని ఈరోజు జరుగుతున్న పరిణామాలన్ని ఓడిపోయిన వ్యక్తులు సింపతి పొందడానికే చేస్తున్న కుట్రలన్నారు. మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో రాత్రి 15 వార్డు లో పదుల సంఖ్యలో మల్లికార్జున్ గౌడ్ తన అనుచరులను పెట్టుకొని మా మద్దతు దారులైన ఓ మహిళ ఇంటి ముందు చేరి భయబ్రాంతులకు గురి చేశారనే సమాచారాన్ని అందుకున్న ఎమ్మెల్యే ఆమెను పరామర్శించేందుకు రావడం జరిగిందని అన్నారు. ఎమ్మెల్యే అక్కడికి వచ్చింది డబ్బులు పంచేందుకు కాదని ఆయనకు డబ్బులు పంచాల్సిన అవసరం ఏముంటుందన్నారు. తనపై దాడి జరిగిన రాత్రి ఏం జరిగిందనే వాస్తవాన్ని ప్రజలకు ఎందుకు తీసుకెళ్లలేక పోతున్నారని ఆయన ప్రశ్నించారు. ఎమ్మెల్యే పై దాడి జరిగిన రాత్రి మల్లికార్జున్ గౌడ్ తన అనుచరులను గుంపులు గుంపులుగా ఏర్పాటు చేసి ఎవరు వస్తే వారిపై దాడులు చేసేందుకు సిద్ధమయ్యారని, సిద్దిపేటలో హరీష్ రావు వేసిన స్కెచ్ ను ఇక్కడ అమలు చేశారన్నారు. నాపై గొడ్డలి తీసుకుని భయబ్రాంతులకు గురి చేసి చంపే, కుట్ర చేశారని అన్నారు. దాడి చేసిన వారిపై ఎలాంటి పిర్యాదు చేయలేదని మీరే ఫోటో లు, వీడియోలు తీసి మీరే కదా ఫోన్ ద్వారా షేర్ చేసింది మీరు కదా అన్నారు. ఎమ్మెల్యే వాహనం పై, తన పై దాడులు జరిగిన విషయం వాస్తవం కాదా అవి మీకెందుకు కళ్లకు కనబడడం లేదు అన్నారు. ఆరోజు జరిగిన దాడిపై ఎక్కడ స్పందించకూడదని దీనికి ప్రజలే సరైన సమాధానం చెబుతున్నారని దానికి అనుగుణంగానే ప్రజలు మంచి మెజారిటీతో గెలిపించారన్నారు. మీరు సోషల్ మీడియాలో వైరల్ చేసిన వీడియోలో చాలా మంది ఉన్నారని మేము ఏ ఒక్కరిపై కూడా ఫిర్యాదు చేయలేదని అన్నారు. మీరు ప్రోత్సహిస్తే నాపై దాడులకు పాల్పడ్డ



వ్యక్తులు లోపల ఉంటారు ఎట్లా, మీరు బయట ఉంటారు ఎట్లా అని, వారికి బెయిల్ ఎందుకు రాలేదు మీకు బెయిల్ ఎలా వచ్చిందని ఆయన ప్రశ్నించారు. జైల్లో ఉన్న వారి కుటుంబ సభ్యుల సింపతి పొందేందుకే ఇలాంటి డ్రామాలు చేస్తున్నారని మండిపడ్డారు. ఎమ్మెల్యే అభివృద్ధి లక్ష్యంగా ముందుకు సాగుతున్నారని పట్టణానికి కావాల్సిన నిధులను సైతం తీసుకు వస్తున్నారని ఇవన్నీ చూసి ప్రజలు కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టారన్నారు. ఇప్పటి నుండి తమ పై ఎలాంటి అసత్య ఆరోపణలు చేసిన, దాడులకు తెగబడిన దాడులకు ప్రతి దాడులు ఉంటాయని హెచ్చరించారు. మాజీ మున్సిపల్ చైర్మన్ చంద్రపాల్ మాట్లాడుతూ అమాయక ప్రజలతో దాడులు చేయిస్తూ వారి అరెస్టులకు పాల్పడుతూ వారి కుటుంబాలను నడిరోడ్డుపై పడవేస్తున్నారని ఆరోపించారు. మాజీ చైర్మన్ మల్లికార్జున గౌడ్ కు బెయిల్ వస్తుంది కానీ అమాయక ప్రజలకు బేల్ ఎందుకు రావడం లేదు అని విమర్శించారు. ప్రజలను కార్యకర్తలను తప్పుదోవ పట్టిస్తున్నారని బి ఆర్ ఎస్ పార్టీకి వెన్నతో పెట్టిన విద్య అని విమర్శించారు ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ చంద్రపాల్, కౌన్సిలర్లు గంట సంపత్, హరిత, మన్సూర్, శశాంక్, పట్టణ అధ్యక్షుడు గంగాధర్, నాయకులు రాగి అశోక్, మ్యాడమ్ బాలకృష్ణ, మేడి మధుసూదన్ రావు, లక్ష్మీనారాయణ, గోదా సాయి, తదితరులు పాల్గొన్నారు.

# వాసవి మాత నిత్య పూజకు నిరంతరం కృషి చేస్తున్న శివనంది నారాయణ దంపతులకు సన్మానం

- వాసవి క్లబ్ అధ్వర్యంలో




మెదక్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) 01 మార్చి

పూజ్యులు శివనంది నారాయణ సార్ దంపతులకు వివాహ వార్షికోత్సవ సందర్భంగా సన్మానం చేయడం జరిగింది ఆర్యవైశ్య సమాజానికి విశిష్ట సేవలందిస్తూ వాసవి మాత నిత్య పూజకు నిరంతరం కృషి చేస్తున్న పెద్దలు మరియు జిల్లా ఆర్యవైశ్య మహాసభ మాజీ అధ్యక్షులు శివానంద్ నారాయణ సార్ దంపతులకు వివాహ వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తూ వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ రీజినల్ చైర్మన్ శిరణ శారద గారు వాసవి క్లబ్ అధ్యక్షులు బి పేట శ్రీనివాస్ గారు మరియు వాసవి వనిత క్లబ్ అధ్యక్షురాలు మొగుడం పల్లి పరమేశ్వరి గారు కార్యదర్శి బి పేట చంద్రకళ గారు ట్రెజరర్ ముందుగల రాజేశ్వరి గారు మరియు మాచర్ల బిక్షపతి గారు వాసవి క్లబ్ తరపున సన్మానించడం జరిగింది.

# మాంబోజిపల్లి సంతలో ఐదు తులాల బంగారు నగల చోరీ

- రూ.8లక్షల విలువ గల నగలు అపహరణ

మెదక్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) 01 మార్చి



మాంబోజీపల్లి సంతలో 5తులాల బంగారు ఆభరణాలు చోరి అయిన సంఘటన శనివారం సాయంత్రం జరిగింది. బాధితులు తెలిపిన వివరాల ప్రకారం మండల కేంద్రమైన కొల్చారంకు చెందిన చింతలగారి శ్రావణి ప్రవీణ్ భార్య భర్తలు మెదక్ వెళ్లి తిరిగి ప్రయాణం లో సంతలో కూరగాయలు తీసుకోవడానికి వెళ్ళారు. తమ వద్ద ఉన్న హాండ్ బ్యాగులో ఉన్న రూ. 8లక్షల విలువ గల 5తులాల బంగారు నగలు నెక్లెస్ 2.5, నల్లపూసలు 2తులలు, మాటిలు,చెవి కమ్మలు అర తులం చోరి జరిగాయి. బాధితులు కొద్దిసేపటి కి హ్యాండ్ బ్యాగ్ చూడగా కనిపించకుండా పోవడంతో కంగుతిన్న బాధితులు మెదక్‌లో రూరల్ పోలీస్ స్టేషన్‌లో పిర్యాదు చేశారు. ఈ మేరకు ఎస్సై లింగం కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# అట్టహాసంగా ప్రారంభమైన క్రీడలు

- జాతర క్రీడలను ప్రారంభించిన డిఎస్పి రాజశేఖర్ రాజు



వేములపల్లి మార్చి1 తెలంగాణ పత్రిక:

వేములపల్లి మండల కేంద్రంలోని ఆమనగల్లు గ్రామంలో కాకతీయల కాలం నుండి ప్రసిద్ధి శ్రీ రామలింగేశ్వర జాతర రాష్ట్రస్థాయి కబడ్డీ, కోలాటం క్రీడల ను ఆదివారం దేవాలయ చైర్మన్ బ్రహ్మదేవర విద్యాసాగర్‌తో కలిసి మిర్యాల గూడ డిఎస్పి రాజశేఖర్ రాజు ప్రారంభించారు.అనంతరం జాతరలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సీసీ కెమెరాలను ప్రారంభించారు. అంతకుముందు శ్రీరామలింగేశ్వర దేవాలయంలో అర్చకులు రెంటాల సతీష్ శర్మ,మణిశర్మ ఆధ్వర్యంలో అర్చనలు,అభిషేకాలు దేవాలయ చైర్మన్ తో కలిసి డీఎస్పీ ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం కబడ్డీ క్రీడలలో పాల్గొని క్రీడాకారులను పరిచయం చేసుకుంటూ ఆప్యాయంగా పలకరించారు.ఈ సందర్భంగా డిఎస్పి రాజశేఖర్ రాజు మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లా సానికి దోహదపడతాయన్నారు.క్రీడలలో పాల్గొనే క్రీడాకారులు ఫ్రెండ్లీ క్రీడలు నిర్వహించుకోవాలని కోరారు.జాతర భక్తుల సౌకర్యార్థం ఏర్పాట్లు బాగున్నా యన్నారు. దేవాలయం కోరుకుంటే వరాలిచ్చే దేవాలయంగా నిలిచిందన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు పిల్లల సందీప్,ఎలికంటి భరత్,ఎస్సై వెంకటేశ్వర్లు, పంచాయతీ కార్యదర్శి షేక్ జానీ, రాష్ట్ర ఐ ఎన్ టి యు సి కార్యదర్శి బంటు చుక్కయ్య గౌడ్, జిల్లా మహిళా ప్రధాన కార్యదర్శి పత్తిపాటి స్వరాజ్యలక్ష్మి, కాంగ్రెస్ మండల నాయకులు రావు ఎల్లారెడ్డి,రవీందర్ రెడ్డి,ధర్మకర్తలు,వార్డు సభ్యులు పాల్గొన్నారు.